20-2Pg1fBV.qxd:20-2Pg1fBV.qxd 1/1/02 7:04 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 20 పేజీలు: 16 వెల: 6.50


చండీఘర్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సీరియస్

ఆదివాసీ మహిళ కావడం ముర్ముకు అనర్హతా: రాహుల్

5లో








సోమవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లోకాయుక్త నివేదికను అందజేసిన అధికారులు

## అక్రమాలపై లోకాయుక్త కొరడా

**గవర్నర్‌కు వార్షిక నివేదిక సమర్పించిన అధికారులు**

**గత సంవత్సరం వచ్చిన 2,813 కేసులు**

**సమస్యల పరిష్కారంలో గట్టి కృషి**

**కర్నూలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** లోకాయుక్త రాష్ట్రంలో పారదర్శకత జవాబుదారీతనం, నైతిక పాలనను కొనసాగించేందుకు కట్టుబడి ఉందని... వివిధ సవాళ్లను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తోందని లోకాయుక్త రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త అధికారులు ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు సమర్పించిన 2023 సంవత్సరం వార్షిక నివేదికను సోమవారం లోకాయుక్త రిజిస్ట్రార్ విడుదల చేశారు. అందులో వివరాలిలాఉన్నాయి. సదరు నివేదిక లోకాయుక్తయొక్క కార్యకలాపాలు, విజయాలు మరియు ఏడాది పొడవునా ఎదుర్కొన్న సవాళ యొక్క లోతైన అవలోకనాన్ని తెలియజేస్తుంది. పౌరుల ఫిర్యాదులను పరిష్కరించడం మరియు ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి ఆరోపణలను విచారించడం వంటి

>>2

# సాగుకు మరింత చేయూత

- యాంత్రీకరణకు ప్రాధాన్యం
- 40 శాతం రాయితీపై యంత్రపరికరాలు
- పంటకోత, నూర్పిళ్లలో ఆధునిక విధానాలు అవలంభించాలి: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.వీటి వలన రైతులకు మంచి జరుగుతుందన్నారు. వ్యవసాయరంగంలో యాంత్రీకరణ వలనకలిగే ప్రయోజనాల గురించి రైతులకు సిఎం జగన్ లేఖా రూప సందేశాలనుపంపించారు. ఇప్పటికే మన ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లును అందించింది. వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన చేయూతను రైతులకు ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారురైతు భరోసా కేంద్రాలు,అనుసంధాన బహళ ప్రయోజనాల ద్వారా యాంత్రీకరణకు చేయూతగా నిలుస్తామన్నారు. సహకారరంగం ద్వారా యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. ఇవన్ని కూడా రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా,ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రాలు,బహుళార్ధక కేంద్రాలకు సంబంధించి, వ్యవసాయంలో సాగు అవసరాలు, పంటకోత, నూర్పిడి తదితర అంశాలకు సంబంధించి సిఎం జగన్ అధికారులకు కొన్ని మౌలికాదేశాలు జారీచేసారు.

తాజాగా అమలులోకి తీసుకుని వచ్చిన రైతుభరోసా ఛానల్, స్మార్ట్‌టీవి వ్యవస్ధ, రబీ, ఖరీఫ్‌లకు సంబంధించి ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు సిఎం జగన్ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసారు.మనం చేపడుతున్న ప్రతి కార్యక్రమం కార్యచరణలో ప్రయోజనకరమైన ఫలితాలు సాధించాలన్నారు. అందువలన క్షేత్రస్థాయి నుంచి ఆయా కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. వ్యవసాయ సహయకులు, విస్తరణాధికారులు. వ్యవసాయాధికారులు ఈ అంశంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయాధికారులు ఎప్పుటికప్పుడు ఇందుకు సంబంధించి అప్డేట్ సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.రాష్ట ఆర్ధిక వ్యవస్ధలో ముఖ్యమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రైతులకు దేశ చరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను, పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు స్పష్టం చేసారు. వ్యవసా యాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాల న్నదే రాష్ట ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవ సాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిదన్నారు. వ్యవసాయ పనిముట్లు విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే, బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు. మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్ధికసహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే

>>2

## డేటా నమోదుకాని లక్షపైగా వలంటీర్లు

రూ. 617 కోట్ల అవినీతి : నాదెండ్ల

2లో

## విచారణకు రాని వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలు

ఇక స్పీకర్‌దే తుది నిర్ణయం

2లో

## కౌలు రైతులకు వ్యవసాయ రుణాలిస్తాం

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

2లో


చదువులకు మరింత ఊతమిస్తూ..

వైఎస్సార్ కళ్యాణమస్తు



వైఎస్సార్ షాదీ తోఫా

అక్టోబర్ - డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడే సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

మన విద్యార్థులు పెద్ద చదువులు చదవాలన్న తపనతో..

- వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా లకు పదవ తరగతి ఉత్తీర్ణత, వధువుకు కనీస వయోపరిమితి 18 ఏళ్లుగా, వరునికి 21 ఏళ్లుగా నిర్దేశించిన జగనన్న ప్రభుత్వం.. చిన్నారులు పదో తరగతికి వచ్చేసరికి వారికి 15 ఏళ్ల వయసు వస్తుంది. మన ప్రభుత్వం 1వ తరగతి నుండి ఇంటర్ వరకు ఇప్పటికే ఏటా అందిస్తున్న రూ.15 వేల "జగనన్న అమ్మఒడి" ప్రోత్సాహకంగా మారి వారికి 17 ఏళ్ల వయస్సు వచ్చేసరికి ఇంటర్ పూర్తి చేసేలా దోహదపడుతుంది..
- కళ్యాణమస్తు, షాదీ తోఫాలలో వధువుకు 18 ఏళ్లు, వరునికి 21 ఏళ్ల వయో పరిమితి ఉండటం, మన ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ. 20,000 వరకు ఆర్థిక సాయం ఎలాగూ అందిస్తుండటంతో పాటు కళ్యాణమస్తు, షాదీతోఫా ప్రోత్సాహకాలు కూడా ఉండటంతో వారు గ్రాడ్యుయేషన్‌లో చేరి పూర్తి చేస్తారన్న సదుద్దేశ్యంతో పాటు బాల్య వివాహాలకు కూడా అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్న తపన, తాపత్రయంతో పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వం..

పూర్తి వివరాలు
నవశకం బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ పోర్టల్
https//gsws-nbm.ap.gov.in వెబ్ సైట్ లో పొందవచ్చు..

జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

| వివాహం జరిగిన త్రైమాసికం | జమ చేసిన తేదీ | లబ్ధిదారులు | అందించిన మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| అక్టోబర్ - డిసెంబర్, 2022 | 10-02-2023 | 4,536 | 38.18 |
| జనవరి - మార్చి, 2023 | 05-05-2023 | 12,132 | 87.32 |
| ఏప్రిల్ - జూన్, 2023 | 09-08-2023 | 18,883 | 141.60 |
| జూలై - సెప్టెంబర్, 2023 | 23-11-2023 | 10,511 | 81.64 |
| అక్టోబర్ - డిసెంబర్, 2023 | 20-02-2024 | 10,132 | 78.53 |
| మొత్తం | | 56,194 | 427.27 |

తేడా గమనించండి..!

| క్రమ సంఖ్య | కేటగిరీ | గత ప్రభుత్వంలో (రూ.లలో) | జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సాయం (రూ. లలో) |
|---|---|---|---|
| 1 | ఎస్సీ | 40,000 | 1,00,000 |
| 2 | ఎస్సీ (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 3 | ఎస్టీ | 50,000 | 1,00,000 |
| 4 | ఎస్టీ (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 5 | బీసీ | 35,000 | 50,000 |
| 6 | బీసీ(కులాంతర వివాహం) | 50,000 | 75,000 |
| 7 | మైనార్టీలు, దూదేకుల, నూర్ బాషా | 50,000 | 1,00,000 |
| 8 | విభిన్న ప్రతిభావంతులు | 1,00,000 | 1,50,000 |
| 9 | భవన, ఇతర నిర్మాణ కార్మికులు | 20,000 | 40,000 |

గత పాలనలో 17,709 మంది అర్హులకు రూ. 68.68 కోట్ల లబ్ధి ఇవ్వకుండా వదిలేసిన వైనం..

మరి జగనన్న ప్రభుత్వం వివిధ కేటగిరీలలో ఆర్థిక సాయాన్ని దాదాపు రెండింతలు పెంచి అందిస్తోంది..

వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా..

ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి ఏ త్రైమాసికంలో వివాహం జరిగిందో ఆ త్రైమాసికం పూర్తయిన వెంటనే చెల్లిస్తూ, ప్రస్తుతం అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటి వరకు 56,194 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 427.27 కోట్లు జమ చేసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" ఆర్థిక సాయాన్ని 20 ఫిబ్రవరి, 2024 నాడు ఉదయం 10 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



సోమవారం యుపిలోని సంభాల్‌లో కల్కిధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రధాని మోడీ

# కౌలు రైతులకు వ్యవసాయ రుణాలిస్తాం



**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలను ఇచ్చి ఆదుకోవాలనేది సిఎం జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వెల్లడించారు. ఈ విషయంలో బ్యాంకర్లు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108శాతం లక్ష్యాన్ని సాధించడం ఎంతో అభినందనీయమన్నారు.రాష్ట్ర సచివాలయంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన 226వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. బుగ్గన సమావేశంలో మాట్లాడుతూ 2023-24 వార్షిక రుణ ప్రణాళిక కింద రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ద్వారా 4లక్షలు 43వేల కోట్ల రుణాలను అందించాలని నిర్ధయించగా డిసెంబరు నెలాఖరు నాటికి 4లక్షల 77వేల 234 కోట్ల రుణాలను అందించి 108శాతం లక్ష్యాలను సాధించామన్నారు,దీనిలో ప్రాధాన్యతారంగానికి రూ.2.88లక్షలు, వ్యవసాయ రుణాలకు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానంగా గత సమావేశం కార్యచరణ ప్రణాళిక అమలు నివేదికను, డిసెంబరు 2023 బ్యాంకింగ్‌కు ఇండికేటర్స్ 2023-24 వార్షిక ఋణ ప్రణాళిక సాధించిన ప్రగతి,రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు,ఫైనాన్షియల్ ఇన్క్లూజన్, డిజిటల్ జిల్లాలు, కేంద్ర ప్రభుత్వాలు. ఆర్బీఐ ఆన్ గోయింగ్ ప్రచార కార్యక్రమాలు తదితరంశాలపై చర్చించామన్నారు. పాడి పరిశ్రమాభివృద్ధికి కూడ అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.రాష్ట్రంలో కోళ్ల పెంపకం,మత్స్య ,పరిశ్రమ రంగాలు అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు.. ఈ రెండురంగాల్లోని రైతులకు అన్నివిధాలుగా తగినరుణం సహాయం అందించి ప్రోత్సహించేందుకు బ్యాంకులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ మిశ్రా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏపీ ఇన్‌ఛార్జి రాజేష్ కె మహనా, నాబార్డు సీజీఎం ఎంఆర్ గోపాల్,యుబిఐ జీఎం, ఎస్ఎల్బీసీ కన్వీనర్ ఎం.రవీంద్రబాబు, జీఎం గుణనాధ్ గమి,ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణ, చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి సునీత, వివిధ బ్యాంకుల రాష్ట్రస్థాయి సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# సాగుకు మరింత చేయూత

>> వెసులుబాటు కల్పించామన్నారు. ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు. రైతులకు యాంత్రీకరణను సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్ట ంగా రూ.12 లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లును అప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు. గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాత,ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది. తొలిదశలో భాగంగా ఈ ఏడాది ఒక గ్రామంలో ఒక సంఘానికి మాత్రమే రాయితీపై రుణం అందించిన నేపథ్యంలో ఈ విధానాన్ని మరిన్ని సహకార సంఘాలకు విస్తరింపచేయాలన్నారు. యంత్రిక పరికరాలను రాయితీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇమ్మకో వచ్చు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాల న్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించకూడదన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాల న్నారు. ఈ సీజన్‌లో మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాల న్నారు. దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేద న్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కావాల న్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్ప థంతో వ్యవహరిస్తోందని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తాం అన్నారు.ఈ ఏడాది దాదాపు రూ.మూడు వేల కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు.రైతుల కష్టా లను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాల న్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటూ,మిల్లెట్ ప్రాసె సింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.వ్యవసాయంలో సేంద్రియ విధానాలను ప్రోత్సహిస్తే, ఆధునీకరణ వచ్చిన యంత్రాలను వినియోగిస్తున్నామని న్నారు. ఇప్పటికే విడతలవారీగా రైతులకు వ్యవసాయ పనిము ట్లను అందించామన్నారు,యంత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.పనిముట్ల కోసం సహకార సంఘాల ద్వారా రుణాలు అందిస్తామన్నారు.

## అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి : శ్రీలక్ష్మి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** విజయవాడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ స్మృతి వనం ప్రాజెక్టు మిగిలిన చిన్నచిన్న పనులు సత్వరమే పూర్తి చేయటంతో పాటు పర్యాటకులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రపర్యాటక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మి అధికారులనుఆదేశించారు. స్వరాజ్ మైదానం(పీడబ్ల్యూడీ గ్రౌండ్)లో డాక్టర్ అంబేద్కర్ స్మృతి వనం కార్యాలయంలో సోమవారం శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ గర్వించతగ్గ రీతిలో విజయ వాడ నగరం నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం కాంస్య విగ్రహం స్మృతివనం ప్రభుత్వం ఏర్పాటు చేసింద న్నారు. ఆ మహనీయుని విగ్రహాన్ని చూసేందుకు దేశవ్యాప్తంగా ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు తరలివస్తున్నారని తెలిపారు. పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పర్యాటకులకు ఏవిధమైన లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని, ఈమేరకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు ఫుడ్‌కోర్టు అందుబాటులో ఉండేలా చూడాలని, పచ్చదనం పెంపొందించాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## డేటా నమోదుకాని లక్షపైగా వాలంటీర్లు

**అమరావతి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు సులభతరమైన సేవ పేరుతో వలం టీర్లను భారీగా ఏర్పాటుచేశామని చెబుతున్న వలంటీర్లలో డేటా అసలు నమోదు కాలేదని, వారున్నారా? లేదా? అనే దానిపై స్పష్టత లేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. వలంటీర్లకు ఇస్తున్న గౌరవ వేతనం ఎవరి జేబుల్లోకి వెళ్తోం ది?, ఏటా డేటా లేని వలంటీర్ల కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ.617 కోట్ల గౌరవ వేతనాలు ఎవరు మింగేస్తున్నారు? అసలు వీరంతా ఎవరు? ఎక్కడున్నారు? అని మనోహర్ ప్రశ్నించారు. సోమవారం తెనాలిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా డేటా నమోదు కాని వలంటీర్ల కోసం చెల్లిసునతన్న గౌరవ వేతనం మొత్తం రూ.617 కోట్లు.. అని అంటే నెలకు రూ.51 కోట్లు అని చెప్పారు.. డేటా లేని వలం టీర్లకు ఏ పద్ధతిలో గౌరవవేతనాలు ఇస్తున్నారో, ఎవరికి ఇస్తున్నారోన బయటపెట్టాలని మనోహర్ డిమాండ్ చేశారు.. వలంటీర్ల పేరుతో జరుగు తున్న భారీ అవినీతిలో ఎవరి పాత్ర ఏంటో? ప్రజల ముందు పెట్టాలన్నారు. వలంటీర్ల డేటా లేని టాప్ 5 జిల్లాల వివరాలు చూస్తే తూర్పు గోదావరి 19,366, గుంటూరు 13066, కృష్ణా 11,725, చిత్తూరు 11,400, విశాఖ పట్నం జిల్లాల్లో 10,586 మంది వలంటీర్ల డేటా ఇప్పటికీ కన్పించటం లేదన్నారు. అసలు వలం టీర్లు ఎవరికి రిపోర్టు చేయాలి? వీరికి సంబం ధించిన అధికారి ఎవరు? అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు.

**వలంటీర్ల వ్యవస్థ లోపాలపై ప్రశ్నించిన పవన్:** వలం టీర్లు, వ్యవస్థలపై తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఎపుడూ తప్పుగా మాట్లాడలేదని, వారి ఆత్మగౌర వాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యానించలేదని మనోహర్ తెలిపారు. వారాహి యాత్రలో పవన్‌కళ్యాణ్ వలంటీర్ల ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సమా చారం, వ్యవస్థ పనితీరుపైనే సూటిగా మూడు ప్రశ్నలు సంధించారని తెలిపారు.



సోమవారం ప్రతాప్‌ఘర్ జిల్లాలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

## ప్రపంచస్థాయి రికార్డు సాధించిన
# నాలుగు నెలల పాప



**విజయవాడ,ఫి బ్రవరి19,ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లిదండ్రులనే సరిగ్గా గుర్తించలేని వయస్సులో 120 చిత్రాలను గుర్తించడం ద్వారా నాలుగునెలల పాప ప్రపంచస్థాయి గుర్తింపును పొందింది. కృష్ణా జిల్లాకు చెందిన కైవల్య (నాలుగునెలలు) పసికూన 120 రకాల చిత్రాలను గుర్తుపడుతుంది.ఇది విచిత్రంగా అనిపించినానిజమే. ఏఫోటోనైనా చూపించి ఇందులో ఫలానా పక్షి, కూరగాయలు, జంతువులు ఏమిటంటే చేయి చూపించి,బోసి నవ్వులు నవ్వుతుంది.చిన్న వయస్సు నుంచే పిల్లలకు కనుచూపు మంచిగా ఉండాలంటే వారికేత అన్ని వస్తువులు గుర్తుపట్టేంచ చేయాలని కైవల్య తల్లి హేమకు తెలిసిన వారు సలహా ఇచ్చారు. ఆయా ఛాయా చిత్రాలను చూపించి గుర్తుపట్టేంచే ప్రయత్నం చేసింది. క్రమంగా కైవల్య వాటిని గుర్తుపట్టడం ప్రారంభించింది. అలా 120 చిత్రాలను, ఛాయా చిత్రాలను చూపించడం ప్రారంభించింది. కైవల్య చాలా చురుగ్గా వాటిని గుర్తించ సాగింది.దాంతో హేమ ఈ విషయాన్ని మిత్రులకు చెప్పగా వరల్డ్ రికార్డు బుక్ సంస్థలకు పంపాలని నిర్ణయించుకుంది. ఒక సంస్థకు ఈ విషయాన్ని వివరించి రాసి పంపిస్తే, వాళ్లు కనీసం స్పందించలేదు.మరో సంస్థ వచ్చి పరిశీలించడం కష్టమని తెలిపింది.నోబుల్ వరల్డ్ రికార్డు బుక్ సంస్థ వారికి ఈ తర్పున నిడివిలో ఒక వీడియో రికార్డుచేసి పంపాలని సూచించింది. కైవల్య తల్లి అలానే చేసింది,వారు చిత్రాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు.ఆమెకు ప్రపంచ రికార్డు బుక్‌లో స్థానం లభించే విధంగా ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని పంపించారు.ఈ పాపను చూసే ఇతర తల్లిదండ్రులు స్ఫూర్తి చెందాలని భావనతో ఈ ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని,ఆ విషయానికి తమ సంస్థ ప్రమరించే ప్రపంచ రికార్డుల బుక్‌లో చోటు కల్పిస్తామని వెల్లడించింది.నోబుల్ వరల్డ్ రికార్డు బుక్ సంస్థ పాపకు ఒక పతకాన్ని, ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని ఇతరత్రా పంపించింది.

## శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో
# ముగ్గురు బినామీల విచారణ పూర్తి
## తదుపరి విచారణ ఐఎఎస్ అధికారి అరవింద్?

**హైదరాబాద్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీఅధికారి శివబాలకృష్ణ ఎపిసోడ్‌లో అతని బినా మీలుగా వున్న ముగ్గురి విచారణను ఎసిపి పూర్తిచేసింది. శివబాలకృష్ణకు బినామీలుగా వ్యవహరించిన అతని మేనల్లుడు భరత్‌తో పాటు సన్నిహితులు సత్యనారాయణ, భరణిలకు ఎసిబి అధికారులు వారం రోజుల క్రితం నోటీసులు జారీ చేయడం తెలిసిందే. శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో వెలుగుచూసిన 250 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తుల కేసులో బినామీల పాత్ర కీలకంగా వుండడం తెలిసిందే. శివబాలకృష్ణ అక్రమాస్తుల్లో ఎక్కువభాగం కుటుంబసభ్యులు, సన్నిహితులైన బినామీలపేరిట వుండడం విదితమే. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు మొదటి దఫాగా ముగ్గురిని సుధీర్ఘంగా విచారించారు. శివబాలకృష్ణకుజనగాం, యాదాద్రిలో వంద ఎకరాలకు పైగా విలువైన భూములను శివబాలకృష్ణ ఖరీదు చేసినట్లు ఎసిబి తేల్చింది. కాగా శివబాలకృష్ణ వ్యవహారంలో అతని బినామీ ఆస్తులను ఇతరులకు విక్రయించడం లేదా బదలాయించడానికి సంబంధించిన ఎలాంటి లావాదేవీలు సాగకుండా చూసేందుకు ఎసిబి అధికారులు రిజిస్ట్రేషన్ శాఖతో పాటు యాదాద్రి, జనగాం, కలెక్టర్లకు లేఖలు కూడా రాశారు. ఇక శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో రెండవ దఫాగా హెచ్ఎండిఎ అప్పటి కమిషనర్ అరవింద్ కుమార్‌ను ఎసిబి అధికారులు విచారించనున్నారని తెలిసింది. సిఆర్‌పిసి 161 కింద నోటీసులు జారీచేసి విచారణ చేయనున్నట్లు సమాచారం.

## విచారణకు రాని వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలు

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ రెబల్ ఎంఎల్ఏలపై ఇక చర్య తీసుకునే నిర్ణయం అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారామ్‌దే. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన రెబల్ ఎంఎల్ఏలు ఆనం రామనారాయణరెడ్డి,ఉండవల్లి శ్రీదేవి,కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,ఆనం భాస్కరరెడ్డిలపై ప్రభుత్వవిప్ ప్రసాదరాజు స్పీకరుకు ఫిర్యాదు చేసారు.ఈ విషయంపై వారిని పలు మార్లు విచారణకు స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆదేశించారు, వారు తగినరీతిలో స్పందించకపోవడంతో తుది విచారణకు నేడు రావాలని ఆదేశించారు స్పీకరు తమ్మినేని. ఇక తుది విచారణ అని ఆయన రెబల్ ఎంఎల్ఏలను ఆదేశించారు.దాంతో ఆయనవారిపై తుదినిర్ణయం తీసుకుంటారన్నారు. ఇక శాసనమండలిలో వైఎస్సార్సీ ఎంఎల్సీలు రామచంద్రయ్య, వంశీకృష్ణలు మండలి చైర్మన్ మోషేన్ రాజు విచారాణకు రావాలని ఇచ్చిన ఆదేశాలకు స్పందించలేదు,దాంతో ఆయన కూడా వారిపై తుదినిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# అక్రమాలపై లోకాయుక్త కొరడా

>> ప్రధాన విధులతో పాటు, అనధికార ఇసుక రీచ్లు, ఆక్రమణలు మరియు ఆక్రమ ఇసుక మైనింగ్ సహా రాష్ట్రాన్ని ప్రభావితం చేసే క్లిష్టమైన సమస్యలను లోకాయుక్త చురుకుగా పరిష్కరించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రభుత్వ భూములు నీటి వనరుల రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనైతిక పద్ధతులను పరిష్కరించడంలో లోకాయుక్త క్రియాశీలక పాత్రను గమనించదగ్గ ఉదాహరణగా చెప్పుకోవచ్చు లోకాయుక్త యొక్క రికమండేషన్స్ ప్రయత్నాల ఫలితంగా స్పష్టమైన చట్టపరమైన సవరణలు జరిగి, విద్యుత్ ప్రమాణాల బాధితులకు చెల్లించబడింది. 2023 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త ఒక ప్రత్యేకతగా నిలుస్తుంది. న్యాయం కోసం అప్రమత్తంగా ఉండటమే కాకుండా, గణనీయమైన ఆర్థిక పునరుద్ధరణకు కూడా, లోకాయుక్త జోక్యాలు దోహదపడి గణనీయమైన మొత్తాలను రికవరీ చేయించడం ద్వారా మొత్తం 41.13 కోట్ల రూపాయలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జను చేయించి, ప్రభుత్వ ఖజానాకి ప్రయోజనం చేకూర్చడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పారదర్శకత, జవాబుదారీతనం మరియు నైతిక పాలన సూత్రాలను పటిష్టం చేస్తూ, ప్రజా అధికారులను వారి చర్యలకు జవాబుదారీగా ఉంచడం మరియు దుర్వినియోగమైన నిధులను పునరుద్ధరించేలా చేయడంలో లోకాయుక్త తన దృఢ నిబద్ధతకు ఉదాహరణగా నిలిచింది. ఆధునీకరణ దిశగా అడుగులు వేస్తూ, లోకాయుక్త 2023లో యాక్సెసిబిలిటీ, పారదర్శకత మరియు పబ్లిక్ ఎంగేజ్ మెంట్‌ను మెరుగుపరచడానికి కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఈ ప్లాట్‌ఫారమ్ పౌరులకు ఫిర్యాదులు చేయడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మరియు లోకాయుక్త కార్యక్రమాల గురించి తెలియజేయడానికి వినియోగదారులకు స్నేహపూర్వక సంబంధాలకు ఉపకరిస్తుంది. లోకాయుక్త సంస్థ 2023వ సంవత్సరంలో గణనీయమైన ఫిర్యాదులను ఎదుర్కొంది. మొత్తం 2,813 కేసులు లోకాయుక్త సంస్థ దృష్టికి వచ్చాయి. ఈ ఫిర్యాదులను పరిష్కరించడంలో లోకాయుక్త యొక్క పాత్ర గురించి ప్రజల్లో పెరుగుతున్న అవగాహనను ప్రతిబింబిస్తుంది. లోకాయుక్త కార్యాలయం యొక్క శ్రద్ధతో కూడిన ప్రయత్నాల ఫలితంగా 2023వ సంవత్సరంలో 3,026 ఫిర్యాదుల పరిష్కారానికి దారితీశాయి. వేగంగా మరియు సమర్థవంతమైన పరిష్కారానికి లోకాయుక్త సంస్థ తన నిబద్ధతను ప్రదర్శిస్తున్నది. లోకాయుక్త సంస్థ తన అంకితభావం కలిగిన సిబ్బందికి హృదయపూర్వక అభినందనలను తెలియజేస్తూ వారి అవిశ్రాంత కృషి సంస్థ యొక్క గొప్ప లక్ష్యాలను సాధించడంలో కీలక ప్రాత వహించాయని శ్లాఘించడమైనది. ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించడం. ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించడం మరియు అవినీతిని నిర్మూలించడం మరియు ఆంధ్రప్రదేశ్‌లలో సుపరిపాలనను పెంపొందించే లక్ష్యంలో భాగంగా లోకాయుక్త అధికారుల పాత్ర బాగా ఉందని ఆ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## వారం - వర్జ్యం

తేది:20-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి ఉ.9.56, ఆరుద్ర మ.12.12
వ.రా.1.14-2.59, దు.ఉ.9.00-9.46
2) రా.10.57-11.43, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారికి ప్రవేశం కల్పించకండి. వాహన యోగం.

**వృషభం:** వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది. ధనమును బాగా ఖర్చు చేస్తారు.

**మిథునం:** ధరఖాస్తులను పంపేటప్పుడు ఒకటికి రెండు మార్లు పరిశీలించుకోండి.

**కర్కాటకం:** దూరంగా ఉన్న ఆత్మీయులతో సంభాషణలు సాగిస్తారు. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. విదేశీ వస్తువులు ఆకర్షిస్తాయి.

**కన్య:** పనులు నిదానంగా సాగినప్పటికీ చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఏర్పడవు.

**తుల:** మీ పై వ్యతిరేక ప్రచారం చేస్తున్న వారితో ముఖాముఖి చర్చలు సాగిస్తారు. ధనలాభం.

**వృశ్చికం:** సహోద్యోగులు లేక ఆప్తులు అపార్థం చేసుకునే సూచనలున్నాయి. ధనలాభం.

**ధనుస్సు:** ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కీలకమైన పత్రాలు చేతికందుతాయి.

**మకరం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు గోచరిస్తున్నాయి. వస్తులాభం.

**కుంభం:** ఉన్నతాధికారుల మెప్పును పొందుతారు. జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు.

**మీనం:** మీరు ఆశించిన విధంగా పనులను చక్కబరచుకోగలుగుతారు. శుభకార్యాల ప్రస్తావన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 234959
2nd Prize Rs.7000/- 90321
3rd Prize Rs.3500/-
08648 19661 21018 22215 46470
48822 51656 57499 60209 86111
4th Prize Rs.200/-
2393 3094 4360 5380 6001 6616 7432
8377 9301 9828
5th Prize Rs.100/-
1852 2402 3762 4203 5386 6004 6303
6505 6876 9777
6th Prize Rs.50/-
0153 1273 2444 3869 5317 6846 8140
0271 1361 2445 3916 5440 7087 8404
0343 1493 2678 3940 5528 7165 8420
0447 1525 2806 4228 5534 7182 8778
0578 1599 2950 4308 5600 7215 8813
0590 1613 3114 4343 5708 7317 9060
0598 1738 3180 4405 5750 7334 9210
0655 1854 3204 4407 6069 7502 9315
0822 1962 3369 4585 6097 7601 9553
0897 2193 3436 4608 6135 7607 9681
0945 2209 3531 4706 6379 7662
0970 2284 3562 4821 6424 7953
1068 2309 3620 4954 6538 7954
1142 2417 3662 5008 6544 7982
1253 2436 3819 5313 6603 8023

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 947156
2nd Prize Rs.7000/- 30184
3rd Prize Rs.3500/-
06127 06988 14562 28656 29046
38481 49189 49702 52396 72754
4th Prize Rs.200/-
0044 0114 0402 0852 1754 2655 4069
4654 7338 7974
5th Prize Rs.100/-
1421 1517 2040 3189 4432 4727 5264
5973 7079 8992
6th Prize Rs.50/-
0035 1446 2668 3976 5369 6859 9029
0097 1543 2711 3992 5599 6947 9068
0128 1589 2787 4057 5714 7566 9121
0227 1878 2859 4111 5742 7712 9220
0244 1885 3111 4139 5960 7769 9238
0282 1931 3179 4237 6120 7887 9323
0413 1943 3208 4260 6325 7957 9327
0438 2007 3315 4366 6347 8163 9379
0628 2231 3349 4381 6391 8312 9382
0780 2268 3374 4561 6460 8392 9861
1164 2339 3404 4953 6488 8471
1190 2348 3633 5090 6494 8477
1281 2565 3850 5176 6526 8784
1393 2659 3872 5305 6607 8819
1396 2665 3971 5332 6685 9004

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:19/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 324705
2nd Prize Rs.7000/- 64681
3rd Prize Rs.3500/-
01066 17254 23540 26471 35946
40656 45335 55601 67779 88706
4th Prize Rs.200/-
1170 1988 2512 2769 6653 7744 8097
8185 8263 9978
5th Prize Rs.100/-
0077 1706 3284 3834 5228 5435 5739
6985 7407 8607
6th Prize Rs.50/-
0022 1004 2866 4277 6179 7572 8844
0056 1036 3066 4347 6189 7824 8882
0105 1125 3072 4524 6257 7847 8962
0120 1264 3140 5001 6490 8038 8990
0193 1624 3181 5057 6755 8163 9082
0328 1702 3194 5220 6768 8232 9229
0375 1864 3462 5292 6776 8358 9398
0376 2002 3500 5318 6819 8406 9472
0414 2218 3620 5352 6955 8452 9511
0645 2293 3731 5392 7004 8587 9824
0737 2384 3922 5635 7043 8613
0903 2398 4028 5802 7063 8640
0941 2579 4076 5821 7093 8696
0952 2622 4085 5933 7379 8743
1002 2812 4268 6038 7421 8802

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 155850
2nd Prize Rs.7000/- 04634
3rd Prize Rs.3500/-
14415 19512 27922 37776 57296
62642 66169 78737 78976 87012
4th Prize Rs.200/-
1598 3374 3947 4054 4387 5156 5836
6162 7070 7166
5th Prize Rs.100/-
0094 0097 0594 1035 1269 3049 3739
5794 8187 9558
6th Prize Rs.50/-
0029 1444 2969 4282 5706 7026 8641
0065 1477 3109 4296 5723 7158 8756
0096 1494 3164 4306 5980 7351 8952
0467 1615 3537 4766 6183 7396 9008
0675 1664 3607 4776 6230 7574 9129
0794 2112 3667 5036 6301 7841 9177
0890 2124 3698 5193 6311 7885 9260
1092 2168 3720 5271 6386 7900 9517
1154 2300 3770 5361 6506 7961 9566
1172 2306 3847 5479 6641 8039 9845
1300 2436 3864 5499 6701 8081
1362 2493 4056 5547 6718 8397
1375 2645 4075 5589 6793 8536
1393 2688 4087 5630 6862 8563
1415 2873 4108 5657 6967 8575

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 519160
2nd Prize Rs.7000/- 11334
3rd Prize Rs.3500/-
02575 03055 23849 30009 38495
54348 66926 79735 80444 85274
4th Prize Rs.200/-
0198 3213 3266 5470 5790 6765 7090
7815 9251 9472
5th Prize Rs.100/-
1447 1449 3066 3462 3622 4343 5362
8160 9105 9682
6th Prize Rs.50/-
0024 0860 2274 4284 5609 7185 8826
0129 0943 2536 4301 5724 7274 8881
0152 1045 2782 4311 5754 7305 8940
0202 1157 2884 4524 5784 7756 8991
0225 1286 2964 4601 5974 7853 9211
0245 1308 3016 4629 6119 7991 9474
0341 1328 3201 4649 6138 8008 9495
0357 1554 3331 5073 6395 8072 9554
0368 1582 3337 5114 6467 8260 9674
0465 1757 3345 5127 6695 8374 9988
0503 1893 3407 5285 6813 8411
0509 1914 3800 5289 6990 8449
0550 2151 3831 5407 7058 8459
0564 2176 3981 5442 7093 8703
0845 2209 4143 5564 7160 8706

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 647466
2nd Prize Rs.7000/- 00508
3rd Prize Rs.3500/-
04370 28754 34232 34952 44417
67825 69716 84102 84365 87823
4th Prize Rs.200/-
0910 1123 1939 2218 3679 5286 6551
6690 7314 8586
5th Prize Rs.100/-
0186 0401 1008 2525 2735 4203 5024
5402 6703 9862
6th Prize Rs.50/-
0090 1129 3104 5457 6528 7772 9111
0205 1282 3629 5514 6542 7880 9119
0213 1483 3638 5539 6723 7939 9262
0267 1580 3698 5587 6851 7958 9271
0346 1629 3717 5667 6998 8096 9317
0388 1940 3770 5695 7076 8272 9726
0391 1981 3964 5731 7081 8422 9730
0554 2192 4046 5740 7142 8504 9824
0635 2241 4572 5913 7198 8623 9902
0639 2242 4630 5932 7392 8633 9913
0683 2355 4713 6115 7512 8734
0691 2431 4743 6181 7652 8845
0856 2462 4851 6277 7730 8872
0874 2747 5283 6378 7734 8886
1023 2825 5308 6512 7753 8909

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 833862
2nd Prize Rs.7000/- 39314
3rd Prize Rs.3500/-
00181 07309 16942 22007 23868
31570 51257 77598 82540 98259
4th Prize Rs.200/-
1170 2654 3115 3283 5160 5332 6191
8531 9874 9930
5th Prize Rs.100/-
2604 2996 4365 4844 6100 6425 6922
7738 7936 9766
6th Prize Rs.50/-
0013 1980 3110 4665 6255 7907 8921
0025 2042 3170 4784 6399 7935 9020
0187 2225 3443 4985 6574 8033 9068
0291 2245 3524 5012 6602 8145 9211
0433 2246 3580 5156 6614 8159 9255
0489 2309 3854 5227 6902 8331 9442
0558 2372 3901 5320 6992 8350 9475
0657 2445 4011 5377 7112 8368 9567
0693 2523 4226 5478 7172 8373 9666
0769 2620 4235 5605 7275 8392 9923
0974 2774 4238 5632 7385 8433
1402 2819 4248 5918 7473 8466
1450 2838 4270 5980 7482 8702
1536 2954 4378 5991 7801 8775
1836 3034 4565 6237 7895 8783

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 782938
2nd Prize Rs.7000/- 54574
3rd Prize Rs.3500/-
02617 02974 21038 33936 56558
57011 71533 81526 98510 99894
4th Prize Rs.200/-
0307 1356 1626 2529 2565 2730 5195
5624 8642 9347
5th Prize Rs.100/-
0356 1761 3124 3477 4771 5392 6829
7890 9158 9215
6th Prize Rs.50/-
0152 1628 2922 4059 5235 7520 8800
0493 2060 3107 4328 5310 7542 8888
0507 2098 3110 4335 5657 7621 8934
0592 2151 3147 4498 5688 7628 9123
0676 2164 3170 4502 5784 7657 9425
0740 2232 3246 4560 5823 7763 9467
0747 2371 3278 4742 6105 7800 9584
0796 2419 3415 4845 6125 7958 9684
0818 2559 3581 4916 6264 8062 9815
0986 2579 3657 4966 6363 8093 9858
1050 2626 3666 4988 6396 8155
1097 2632 3675 4991 6515 8192
1186 2725 3723 5032 6663 8376
1354 2787 3836 5084 7341 8495
1355 2873 3928 5155 7430 8504

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 474808
2nd Prize Rs.7000/- 59263
3rd Prize Rs.3500/-
18184 33185 38208 54717 61608
64459 65799 75972 84711 96073
4th Prize Rs.200/-
2274 3392 3959 4756 4784 5139 5157
5290 6480 9732
5th Prize Rs.100/-
0049 1288 3631 4324 4665 5327 6561
6934 8877 9456
6th Prize Rs.50/-
0364 1804 2837 3911 6184 7836 8868
0396 1827 3022 4069 6237 7962 8894
0527 1871 3038 4434 6267 8135 8928
0531 1917 3066 4780 6479 8136 8988
0746 1947 3097 4791 6555 8195 9092
0837 2183 3160 4925 6589 8226 9190
0838 2275 3241 4982 6608 8306 9206
1018 2342 3297 5009 6942 8345 9291
1107 2361 3312 5242 6982 8349 9639
1146 2380 3387 5530 7103 8428 9843
1223 2477 3576 5656 7105 8453
1296 2570 3584 5990 7208 8471
1417 2631 3599 6017 7382 8676
1568 2666 3762 6121 7415 8735
1663 2702 3861 6181 7771 8861

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 158985
2nd Prize Rs.7000/- 45545
3rd Prize Rs.3500/-
30150 30467 42527 47482 54130
67790 82836 84153 93345 98923
4th Prize Rs.200/-
0263 1787 2443 2609 5804 7522 8747
9492 9769 9935
5th Prize Rs.100/-
0093 1319 1821 2938 3056 4816 7085
7286 7700 8742
6th Prize Rs.50/-
0020 1508 3046 4523 6432 7464 8847
0362 1510 3152 4642 6467 7519 9238
0452 1572 3206 4648 6562 7535 9402
0587 1721 3251 4714 6601 7862 9416
0916 1724 3399 5016 6697 7929 9593
0956 1891 3447 5093 6779 7990 9658
0974 2124 3500 5202 6859 8004 9725
1058 2140 3637 5382 6882 8011 9825
1084 2262 3790 5407 6913 8028 9915
1121 2392 3833 5608 7010 8092 9925
1241 2512 3975 5775 7068 8270
1292 2655 4085 5789 7070 8299
1293 2758 4298 5790 7197 8365
1317 2827 4321 5955 7203 8424
1422 2991 4348 6025 7260 8710

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 948265
2nd Prize Rs.7000/- 72181
3rd Prize Rs.3500/-
15311 15949 26211 37206 48967
59155 61490 72504 83516 94416
4th Prize Rs.200/-
0896 2615 4210 4732 4831 4907 5353
7131 8212 8411
5th Prize Rs.100/-
0780 1332 1535 3357 4553 6575 7523
8959 9161 9281
6th Prize Rs.50/-
0046 1705 3232 4306 5698 7389 9175
0358 1752 3372 4451 5752 7508 9231
0410 1962 3409 4504 5884 7571 9300
0422 2269 3443 4659 6067 7674 9525
0577 2307 3569 4737 6102 7731 9533
0587 2316 3651 5009 6114 7984 9550
0642 2395 3661 5064 6212 8103 9794
0652 2566 3696 5214 6347 8113 9849
0768 2658 3831 5263 6599 8392 9873
0916 2784 4005 5337 6700 8440 9956
1115 2976 4027 5407 6702 8576
1264 2981 4074 5421 6799 8845
1305 3038 4180 5438 6944 8887
1428 3180 4181 5482 7143 8937
1617 3221 4214 5643 7290 9001

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 647274
2nd Prize Rs.7000/- 93769
3rd Prize Rs.3500/-
14311 25335 25750 36238 36966
47576 58387 69137 71840 82938
4th Prize Rs.200/-
1349 2460 3727 4321 5204 6361 7642
8347 9384 9995
5th Prize Rs.100/-
0341 1628 1811 2189 2393 4407 4461
6212 7429 9641
6th Prize Rs.50/-
0024 1250 2138 4261 5135 6702 8581
0117 1267 2281 4269 5200 6745 8640
0174 1465 2322 4274 5217 6752 8749
0210 1504 2398 4344 5435 6800 9035
0215 1514 2564 4452 5463 6803 9097
0233 1627 2575 4515 5798 6884 9160
0269 1684 2596 4684 5981 6987 9202
0329 1708 3130 4785 6062 7172 9952
0624 1758 3243 4813 6252 7547 9958
0737 1847 3325 4855 6265 7830 9973
0745 1902 3582 4871 6297 7877
0787 2052 3709 5050 6519 8153
0980 2073 3900 5073 6554 8162
1064 2083 4035 5108 6562 8215
1076 2107 4212 5120 6664 8259

20-2pg3exHMNWJQEC.qxd:20-2pg3exHMNWJQEC.qxd 1/1/02 6:13 AM Page 1



# ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు ధైర్యంగా ఓటు అడగగలరా!

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ.ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్లోకి వెళ్లి తాను చేసిన మంచిని తెలిపి ఓటు వేయమని అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా? అని వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.అధికారంలోకి ఇక రాలేననే భయంతో ఆయన ప్రభుత్వంపైన, సీఎం జగన్‌పైన సవాళ్ళు చేస్తున్నారన్నారు. సోమవారం వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల కోసం ఏం చేసారని చంద్రబాబు ఓటు అడుగుతారని ప్రశ్నించారు.తాము 57నెలలుగా అందించిన సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయమని సీఎం జగన్ అడుగుతున్నారు.తాను మంచి చేయలేదన్పిస్తే నిర్ణయం ప్రజలకే వదిలేస్తున్నానని సీఎం జగన్ చెబుతున్నారన్నారు.సీఎం జగన్‌ను తిట్టడం తప్పిస్తే చంద్రబాబు ఏదైనా మాట్లాడుతున్నారా ? అని ప్రశ్నించారు.తన పాలనలో ఇది చేసానని చెప్పుకోలేని దుస్థితిలో చంద్రబాబు ఉన్నాడన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తాము అమలు చేసామన్నారు.చంద్రబాబు పాలన చెత్తపాలన అని పవన్ కల్యాణ్ స్వయంగా అన్నారు.మద్యం విషయంలో దశలవారిగా చేస్తున్నామన్నారు.చంద్రబాబు సవాల్‌కి మేము సిద్ధమే అన్నారు.మా తరఫున ఎవరో ఒకరు చర్చకు వస్తారు, అంతకంటే ముందు పాలనలో ప్రజలకు ఏం మేలు చేసారో చెప్పాలన్నారు.జగన్ పాలనలో చెప్పి, చేయనవి ఎంటో చంద్రబాబు చెప్పాలి.కౌంట్‌డౌన్ మొదలైంది.ఇంకో 50 రోజుల్లో ప్రజలు నిర్ణయిస్తారన్నారు.సీఎం జగన్ సంస్కారాన్ని చూసి చంద్రబాబు, నారాలోకేష్‌లు చాలా నేర్చుకోవాలన్నారు.జగన్ తన ప్రసంగాలల్లో రాజకీయపరిధి విమర్శలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు,లోకేష్ మీటింగ్‌ల్లో సీఎం జగన్ పట్ల వాళ్ళు ఎంతదారుణంగా మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబుకు సవాల్‌చేసే అర్హత లేదన్నారు.

**చంద్రబాబు సవాల్‌పై చర్చకు మేము రేడీ:** ముఖ్యమంత్రి జగన్‌ను చర్చకు రావాలని ఏ అర్హత ఉందో ముందు చెప్పాలని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ప్రశ్నించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ 14 ఏళ్ళు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసి ఒక్కటంటే ఒక్క మంచి పనిచేయని చంద్రబాబుకు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేసిన సీఎం జగన్‌కు సవాల్ విసరడమంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఆయనతో తాను చర్చకు సిద్ధమన్నారు.ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానన్నారు.విజయవాడ ఎంపీ కేశినేని నానిసైతం మీడియా సమావేశంలో సీఎంజగన్ పేరు ఉచ్ఛరించే అర్హతలేద న్నారు. తాను చంద్రబాబుతో చర్చకు సిద్ధమన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటి ఫికేషన్ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు సోమ వారం విచారణ జరిపింది. ఎస్‌జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులను అనుమతించడం నిబంధనలకు వ్యతిరేకమని పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలు విన్పించారు.బీఎడ్ అభ్యర్థులను అనుమతించడం వల్ల 10లక్షల మంది డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం నియామక ప్రక్రియ చేపట్టిందని పిటిషనర్ తరపు న్యాయ వాది కోర్టుకు తెలిపారు.సుప్రీం తీర్పు దేశ వ్యాప్తంగా అమలు కావాలని కదా అని హైకోర్టు ధర్మాసనం ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది.ఈ విషయంలో ప్రభుత్వం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకునే డీఎస్సీ నోటిఫికేషన్‌కు విధి, విధానాలను రూపొందించిందని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టు ధర్మాసనంకు తెలిపినట్లు తెలిపారు.



కుప్పంలో సోమవారం మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

# పేద ప్రజలు చంద్రబాబు వెంటే..

## సిఎం జగన్‌ను ప్రతిపక్షంలోకి మార్చుతారు: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వెంటే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ఆ పేద ప్రజలే సిఎం జగన్‌ను ప్రతిపక్షంలోకి మారు చ్తారని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం దాకా చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమీ లేదని సిఎం జగన్ పేర్కొన్నారని, కుప్పంనుంచే చంద్రబాబు చేసిన అభివృద్ధిని తాను చూపుతానని సవాల్ విసిరారు. వైఎస్సార్సీ పాలనలో అభివృద్ధి చేయక కుప్పంలో గ్రానైట్, ఇసుక కొల్లగొట్టారన్నారు. సిఎం జగన్ పాలనలో 12లక్షల కోట్ల అప్పులు పేరుకుపోయాయన్నారు. ఈరోజు సిఎం జగన్ కూర్చునే సచివాలయం గతంలో చంద్రబాబు పాలనలో నిర్మించిందేనని చంద్రబాబు కట్టిన నీడనుంచే పాలన సాగిస్తున్నారన్నారు. రాజ ధానికి 35వేల ఎకరాల భూములు ఇచ్చిన అమ రావతి రైతుల్ని హింసించారన్నారు. ఒక రాజధానికి దిక్కు లేకున్నా మూడు రాజధానుల జపం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలో రాక ముందు ఏటా జాబ్ కేలండర్, 2.50లక్షల ఉద్యోగాలు, సిపిఎస్ రద్దు అని చెప్పి నేడు మాటతప్పిమడమ తిప్పారన్నారు. అమ్మఒడి పథకం అందరు పిల్లలకీ ఇస్తామని చెప్పి నేడు ఆ పథకంలో సైతం కోత విధించారన్నారు. ఉపాధ్యాయుల్ని పోలీస్‌స్టేషన్లలో బైండోవర్ చేసిన ఘనత సిఎం జగ్‌కే దక్కుతుందన్నారు. 18వేల ఉపాధ్యాయుల పోస్టుల స్థానంలో ఎన్నికల వేళ కేవలం 6వేల పోస్టులకు మాత్రమే డిఎస్సీ ప్రకటించారనా న్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 77మంది ఎమ్మెల్యేల స్థానాలు మార్చారని అయినా ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీని ఇంటికి పంపడం ఖాయమన్నారు. పేదలు, పెత్తందార్ల మధ్య పోటీ అనే సిఎం జగన్‌కు తొమ్మిది నగరాల్లో భవనాలు ఉన్నాయని ఆయన పేదవారా అని ప్రశ్నించారు. అధికారం ఉన్నా లేకున్నా నారా కుటుంబం ప్రజాసేవలోనే ఉంటారన్నారు.

సమావేశంలో కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మండల తెదేపా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మైనార్టీ నేతలు సర్దార్, అన్సర్, ఎవి రవి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల దరఖాస్తులకు గడువు పెంపు

### ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి



**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల ఇళ్ళ స్ధలాల ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియకు మరో వారం రోజుల గడువును పెంచుతూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.నేటి నుంచి ఈ నెల 26వ తేది వరకు జర్నలిస్టులకు ఇళ్ళ స్ధలాల కేటాయింపుకు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి సోమవారం మీడియాకు తెలిపారు.వివిధ కారణాలతో ఇళ్ళ స్ధలాలకు దరఖాస్తు చేసుకోని,అర్హులైన జర్నలిస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు మరో వారం రోజుల గడువు పొడిగించామన్నారు.ఇప్పటికే 6 జనవరి వరకు అంటే నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకొని, నమోదు చేసుకున్నప్పటికి సబ్మిట్ కొట్టని వారికి ఆయా జర్నలిస్టులు,జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో వివిధ మీడియా సంస్ధలో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి స్ధలాలు అందించేందుకు ఇప్పటికూ ప్రభుత్వం జీవో నెంబర్ 535ను జారీ చేసిందని గుర్తుచేసారు.సంబంధిత జీవోలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని అర్హులైన జర్నలిస్టులు ఇంక ఎవరైనా దరఖాస్తు చేసుకోకుండా ఉంటే డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఐపిఆర్.ఎపి.జీవోవి.ఇఎన్‌లో అప్లై చేసుకోవాలన్నారు.

# గుంతకల్లు రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగస్వాములు కావడం గొప్ప అనుభూతి

## ఆనందోత్సాహాల మధ్య స్టేషన్ 158వ వార్షికోత్సవం, సీనియర్ సిటీజన్‌లకు సత్కారం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధిలో తాము భాగస్వాములు కావడం గొప్ప మధురానుభూతి కలిగిస్తుందని పలువురు రైల్వే సీనియర్ కార్మికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైల్వే గుంతకల్లు స్టేషన్ 158వ మహోత్సవ వేడుకలు ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ డిఇఒ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. భారతీయ రైల్వే అభివృద్ధిలో గుంతకల్లు డివిజన్ ప్రధాన భూమికను పోషిస్తుందన్నారు. విజయవాడ-మర్మగోవా రైలు మార్గాన్ని 180-90 మధ్య కాలంలో అంతర్భాగంగా చేపట్టిన మీటర్ గేజ్ రైలు మార్గంలో గుంతకల్లు రైల్వే స్టేషన్‌ను 1886లో నాటి ది మద్రాసు సదరన్ మరాఠా రైల్వే (ఎంఎస్ఎంఆర్) కంపెనీ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే గుంతకల్లు-బెంగుళూరు మధ్య మరో మీటర్ గేజ్ రైలు మార్గాన్ని మైసూరు సరిహద్దు రైల్వే కంపెనీ 1893లో రైలు మార్గాన్ని నిర్మించిందని తెలిపారు. గుంతకల్లు నుంచి నాడు రెండు మార్గాలుండగా, నేడు గుంతకల్లు నుంచి వివిధ ప్రాంతాలకు మొత్తం కలిపి ఐదు మార్గాలకు విస్తరించి వినియోగదారులకు సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్టేషన్ మేనేజర్ జార్జ డానియల్ మాట్లాడుతూ.. తాను ఉప్పై ఆరు సంవత్సరాలుగా గుంతకల్లు స్టేషన్‌లో సేవలు అందించానని తెలిపారు. మజ్దూర్ యూనియన్ మహిళ విభాగం నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుం గుంతకల్లులో ఉత్తర-దక్షిణ రైల్వే కాలనీలకు వారధిగా ఉన్న పాదచారులకు వంతెన (ఎఫ్ఓబి)ని మూసివేయడం ద్వారా రైల్వే ప్రయాణికులు, వినియోగదారులు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, వినియోగదారు సౌకర్యార్థం నార్త్ కాలనీ వైపు అదనంగా బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడం తోపాటు, ఆయా ప్లాట్‌ఫాంలకు వెళ్లే ప్రయాణికులు, వినియోగదారులు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, వినియోగదారుల సౌకర్యార్థం నర్త్ కాలనీ వైపు అదనంగా బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు, ఆయా ప్లాట్ ఫాంలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ప్రస్తుతం మూసి వేసిన మార్గాలను తెరిచి ప్రయాణికుల ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీనియర్ సబార్డినేట్స్ ఎస్ఎస్ఎండి హుస్సేన్ (సిసిఐ), సాయిశేఖర్ (మెయిల్ ఎక్స్‌ప్రెస్ గార్డు), సత్యనారాయణ ( డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్) తదితరులను సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్ ఘనంగా సత్కరించారు. సమావేశంలో సీనియర్ డిసిఎం కార్యాలయం చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్ రాజేంద్ర, చీఫ్ కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ జీఎం బాషా, స్టేషన్ మేనేజర్ ఎంఎల్.మీనా, సిఆర్ఐ పాల్ నాయక్, సయ్యద్‌ఖాదర్ వలీ ప్రసంగించగా, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.



గుంతకల్లు రైల్వే స్టేషన్ 158వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వేకు సేవలందించిన సీనియర్లను సన్మానిస్తున్న సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్

# వేదోక్తంగా శాంతికల్యాణం

## దుర్గమ్మ సేవలో ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ బంగారు మట్టుగిన్నె కానుక





దుర్గమ్మకు బంగారు మెట్టుగిన్నె సమర్పించిన దాతలు, దర్శనానంతరం రాజగోపురం వద్ద మాడుగుల నాగఫణిశర్మ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో వేదోక్తంగా శాంతికళ్యాణాన్ని అర్చకులు సోమవారం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదం వితరణ చేశారు.

**-దుర్గమ్మకు బంగారు మట్టుగిన్నె కానుక:** దుర్గమ్మకు సోమవారం రావులపాలెంకు చెందిన లూమిరైజ్ ప్రై లిమిటెడ్‌సంస్థ వారు 113 గ్రాముల బరువైన మెట్టుగిన్నెను కానుకగా అందజేశారు. అలాగే 6 గ్రాముల బరువైన నవరత్నాలున్న సత్తును కూడా కానుకగా అందించారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన వెలగలేటి వెంకట ఆదిలక్ష్మి, వారికుటుంబ సభ్యులు కలిపి రు.1,01,116ల విరాళాన్ని సోమవారం అందజేశారు. ఆ దాతలకు దుర్గమ్మ దర్శనం కలిగించిన తరువారత ప్రసాదం శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మ సేవలో ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ:** దుర్గమ్మను సోమవారం ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి ఆయనకు ప్రసాదం శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# నేడు తిరుపతి ఐఐటిని జాతికి అంకితమివ్వనున్న ప్రధాని




ఏర్పేడులో ఉన్న ఐఐటి భవనాల దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిని నేడు భారత ప్రధాని నరేంద్రమోదీ జాతికి అంకితమివ్వనున్నట్లు ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ సోమవారం తెలిపారు.మంగళవారం ఉదయం 11 గంటలకు వర్చువల్ విధానం ద్వారా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించి జాతికి అంకితమివ్వటానికి నిర్ణయించారు.ఈ మేరకు డైరెక్టర్‌సత్యనారాయణ మాట్లాడుతూ భారత దేశంలోనే నెంబర్ 1 ఐఐటిగా తీర్చి దిద్దుటకు ప్రయత్నిస్తున్నామన్నారు. పుణ్యక్షేత్రం తిరుపతి పేరుతో 2016లో అప్పటి మంత్రి శృతి ఈరాని, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న వెంకయ్య నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రి గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో శంకుస్థాపన చేసారు.నాలుగేళ్ళపాటు ప్రైవేటు పంచన నిర్వహించిన ఐఐటిని తరువాత సొంత భవనాలకు మారారు.

**ఐఐటికి 540 ఎకరాల స్థలం కేటాయింపు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలోని ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మంజూరు చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్థానిక మంత్రి గోపాల కృష్ణారెడ్డితో చర్చించి ఐఐటికి 540 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. నిర్మాణానికి రూ. 850కోట్లు నిధులు మంజూరు చేసారు. ఇక్కడ విద్యాలయంతో పాటు విద్యార్థులకు హాస్టల్ సదుపాయంతో పాటు చక్కటి గ్రంథాలయం,గ్రౌండ్ ఏర్పాటు చేసారు. ఇక్కడి డైరెక్టర్ సత్యనారాయణ విద్యార్థులకు సదుపాయాలతో పాటు విద్యాప్రమాణాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో 2019 నుంచి తరగతులను ఏర్పేడు వద్ద ఉన్న సొంత భవనాల్లో దశల వారిగా భవన నిర్మాణాలు పూర్తి చేసారు.

**నేడు జాతికి అంకితం:** ఈ విద్యాసంస్థను ప్రధాని జాతికి అంకితమిచ్చే కార్యక్రమాలను ఐఐటి ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.అంతేకాక కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో 10.45కు అతిధులకు స్వాగతం,11.05కు సత్కారం, అలాగే కళాశాలకు సంబందించిన అంశాలకు సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ఉపన్యాసం,11.30గంటలకు తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి ప్రసంగం,11.35కి స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రసంగం, 11.45కి ప్రధాని వర్చువల్ విధానంలో విద్యార్థుల నుద్దేశించి సందేశాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ మేరకు విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి నెట్టెం రఘురామ్

# సామాజిక ద్రోహి సిఎం జగన్

## ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సామాజిక న్యాయం అనే పదాన్ని పలికేందుకు కూడా అర్హత లేని వైఎస్ జగన్మోహనరెడ్డి సామాజి ద్రోహిగా ప్రజల గుర్తింపు పొందిన ఘనుడని, ఇప్పటి వరకు చేసిన తప్పులకు తల్లకిందులుగా తపస్సు చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రజలు బుద్ధి చెప్పటం తప్పదని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు జనం కసితో ఉన్నారని, ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసునని అన్నారు. బూటకపు ప్రసంగాలు పక్కనపెట్టి దమ్ముంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్‌చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తాడేపల్లిలోని తన ఇంట్లో నీవు, నీ భార్య కూర్చుని రోజూ ఎన్ని డబ్బులొచ్చాయి అని లెక్కపెట్టుకోవటం తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఓటమి భయంపట్టుకోవటంతో 77 మందిని జగన్ మడతపెట్టాడన్నారు. మిగిలిన వారిని ఎన్నికల్లో మడత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పది రూపాయలిచ్చి వంద రూపాయలు దోచిన జగన్ సంక్షేమం గురించి చెప్పటం హాస్యాస్పద మన్నారు. రాష్ట్రంలో ఏఊరుకెళ్ళినా ఐదేండ్ల విధ్వంసం కన్పిస్తుందన్నారు. అధికార దుర్వినియోగానికి ప్రత్యక్ష తార్కాణం జగన్ పరిపాలన అన్నారు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి అయిన జగన్ అన్ని వర్గాలను మోసంచేసి సామాజిక ద్రోహిగా ముద్రవేసుకున్నారన్నారు. రాయలసీమలో 52 నియోజకవర్గాలలో ప్రయాణీకులను ఇబ్బంది పెట్టి ఆర్‌టిసి, స్కూలు బస్సులు లాక్కొని జనాన్ని బలవంతంగా సభకు తరలించుకు పోయిన వారిని ఏమని సంభోదించాలని ప్రశ్నించారు. సభ నిజంగా విజయవంతం అయివుంటే రౌడీగ్యాంగ్ మీడియాపై ఎందుకు దాడికి తెగబడ్డారన్నారు. టిడిపి తెచ్చిన 120 సంక్షేమ పథకాలను రద్దుచేసిన జగన్ ఎస్‌టి, ఎస్‌సి, బిసి మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్ళించారని ఆరోపించారు. చంద్రబాబు పేరు చెపితే అభివృద్ధి సంక్షేమం గుర్తుకు వస్తాయని, అదే జగన్ పేరు ప్రస్తావిస్తే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడే బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు, గొడ్డలి వేటు, కోడికత్తి శ్రీను, ప్రభుత్వ టెర్రర్ క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకు వస్తాయన్నారు. కాగా సమావేశంలో టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జిల్లా బిసి మహిళానేత, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, పట్టణ టిడిపి అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సిమ్మసర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు సిద్ధం సభ విజయవంతం

## సీమలో జన సముద్రం: ఎంపీ విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద ప్రజా సభగా రాప్తాడు సిద్ధం సభ నిలిచిందని రాజ్యసభ భ్యులు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటనను విడుదల చేశారు సీఎం జగన్మోహన్‌రెడ్డి బయటకు వస్తే జన ప్రభంజనమేనని ప్రజలకు మరోసారి చాటి చెప్పారని అన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభకు వెళ్లిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి లక్షలాది మంది జనం బ్రహ్మరథం పట్టి సభను విజయవంతం చేశారని చెప్పారు. 250 ఎకరాల ప్రాంగణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా జనసందోహం ఈ సభకు వచ్చారని తెలిపారు.

**విజయసాయిరెడ్డికి రాష్ట్ర పతి అభినందనలు:** సంసద్ మహా రత్న అవార్డును పొందిన రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపిన ఫోటో ను ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పార్లమెంటులో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్ గా ఆయనకు సంసద్ మహా రత్న అవార్డు లభించిన విషయం తెలిసిందే ఈసంసద్ రత్న అవార్డులను పొందిన పార్లమెంటు సభ్యులును రాష్ట్రపతి అభినందనలు తెలియజేశారు.



# 10రోజుల లోపల వరదరాజస్వామి ఆలయ పనులు ప్రారంభించాలి!

## పనుల్లో జాప్యం సహించేది లేదు: ఇఒ నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి సంబంధించి జాప్యాన్ని సహించేది లేదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఇఒ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పలు దేవాలయాలలో జరిగిన పనులకు సంబంధించి ఆకస్మికంగా పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధ ఆలయమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణాన్ని రూ.7 కోట్లతో చేపట్టారు. అయితే పనుల నిర్వహణలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు.ఈ మేరకు ఆలయ పనుల నిర్వహణ, ప్లాన్‌ను గురించి పరిశీలించారు. ఇక్కడ కాంట్రాక్టర్‌కు కుప్పం నుంచి రాయి రావటంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌తో చర్చించారు.ఆధ్యాత్మికతకు నిదర్శనంగా ఉన్న ఆలయాల నిర్మాణంలో పనులను ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు.ఈ అంశానికి సంబందించి ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలు వివరించారు. పలుమార్లు కాంట్రాక్టర్‌ను పిలిచి పనులు త్వరగా చేయాలని ఆదేశించినట్లు వివరించారు. దాంతో ఇఓ వెంటనే చరవాణిలో కాంట్రాక్టర్‌తో చర్చిస్తూ నిధులు అందుబాటులో ఉండి కూడా ఎందుకు పనులు చేయటం లేదని ప్రశ్నించారు.ఆలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్నఆలయాలను పరిశీలిస్తున్నారు. బొక్క సంపాళెంలోని శివాలయంలో అక్కడి వాతావరణ పరిస్థితి అలాగే అభివృద్ధికి సంబంధించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడుతూ భక్తులకు ఎం సదుపాయాలు కల్పించాలని ప్రశ్నించారు.

**శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి బాధ్యతలు అప్పగింత:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో శివయ్య పండగగా శివరాత్రిని నిర్వహిస్తారని ఈ ఏడాది గతంలో కన్నా భిన్నంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటు న్నట్లు ఇఓ నాగేశ్వరరావు వివరించారు.ఏ ఉత్స వానికి అ ఉత్సవం నిర్వహణకు ఆలయ ఉద్యో గులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కైలాసగిరి ప్రదక్షిణకు సంబంధించి బాధ్యతలను డెప్యూటీ ఇఓ, ఎఇఓలకు బాధ్యతలు అప్పగిం చామన్నారు. ఉత్సవాలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహించుటకు అలంకారాలను ఎప్పటికప్పుడు సకాలంలో నిర్వహించుటకు అర్చకులకు బాధ్యతలు అప్పగించామన్నారు. కళ్యాణోత్సవం, వేద సభకు బాధ్యతలను అప్పగించినట్లు ఇఓ నాగేశ్వరరావు వివరించారు.



వరదరాజస్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు

# జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు ఘనస్వాగతం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖపట్నం నుంచి రాజమండ్రి ఎయిర్పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో సోమవారం రాత్రి 7.40 నిమిషాలకు చేరుకున్నారు. రాజమండ్రి ఎయి ర్‌పోర్టులో జనసేన నాయకులు, సైనికులు పెద్ద సంఖ్యలో చేరుకుని జనసేనాని పవన్‌కు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిలు పవన్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, రాజానగరం జనసేన ఇంచార్జి బత్తుల బల రామకృష్ణ, రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, రాజమండ్రి నగర జనసేన అధ్యక్షులు వై.శ్రీను తదితరులు పవన్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

వార్త

డబ్బుపోతే కొద్దిగా పోగొట్టుకున్నట్లు,
కాలం, సమయం కోల్పోతే పూర్తిగా
పోగొట్టుకున్నట్లు.

-టిమిలే

# ప్రశ్నపత్రాల వ్యాపారం ఇంకెన్నాళ్లు?

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలను ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు టెన్షన్ ప్రారంభమైంది. ఈ ఏడాది అయినా పరీక్షలు పకడ్బందీగా, పటిష్టమైన ఏర్పాట్లతో నిర్వహించగలరా? లేదా?అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పరీక్షల నిర్వహణ ఎందుకోఏమో కానీ లీక్‌లు, కాపీయింగ్, చివరకు ప్రశ్నపత్రాలు రూపొందించడంలో కూడా విఫలమౌతున్నరనే విమర్శలను తోసిపుచ్చలేం. తప్పులేని ప్రశ్నపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడం, న్యాయస్థానాలకు ఎక్కడం అందరికి తెలిసిందే. పదోతరగతి నుండి మొదలుపెడితే ఎంసెట్, ఇలా ఒక పరీక్షలు ఏమిటి చివరకు ఉద్యోగాల నిమాయకాలకు సంబంధించిన పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారు. కీలకమైన ఎంసెట్ పరీక్షల ప్రశ్నపత్రాలు గత రెండు దశాబ్దాలుగా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అధికారుల అసమర్థత ఊహించుకోవచ్చు. ఏ పార్టీ అధికారంలోఉన్నా పరీక్షల నిర్వహణ అంతా సంబంధిత అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతుంది. అందుకే ఈ ఏడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని ముఖ్యంగా విద్యార్థుల తల్లితండ్రులుఆందోళన చెందడం సహజమే. ఎలాంటి తప్పులు లేకుండాప్రశ్నపత్రాలు రూపొందించి, పటిష్ట నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పాలకులు పాతపాటే పాడుతున్నా గత అనుభవాల దృష్ట్యా విద్యార్థుల్లో నమ్మకం కలగడం లేదు. ఒక పక్క తప్పులు, మరోకపక్క లీకులు ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడుతున్నది. ప్రశ్నపత్రాలు లీక్ అయిన విషయం కొన్నిసందర్భాల్లో బయటపడుతున్నది. ఇలా బయటపడినప్పుడు విధిలేని పరిస్థితుల్లో వాయిదా వేయడం, లేదంటే జరిగినపరీక్షలు రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మళ్లీ రెండోసారి పరీక్షలు పెడితే ఆ విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో వూహించుకోవచ్చు. పరీక్షలు రాయడం అంటే విద్యార్థులకు ఒక యజ్ఞం లాంటిదే. ఏడాదిపాటు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలురాసి హమ్మయ్య అనుకొని బంధుమిత్రులతో సరదాగా గడుపుతున్న వారికి మళ్లీవచ్చి రాసిన పరీక్షలే మళ్లీరాయమంటే వారి మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలి. తెలుగు రాష్ట్రాల్లో రాసిన పరీక్షలే ఎన్నో మళ్లీమళ్లీ రాసిన సంఘటనలున్నాయి. ఇక ప్రశ్నపత్రాలు లీక్ అయ్యి బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్థం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకి వెళ్లిపోతుంటే ఏడాది పొడువునా శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. పాలకులు ఇప్పటికైనా పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరముంది.

అసలు ఇవి ఏ దశలో లీక్ అవుతున్నాయి? దీనికి బాధ్యులు ఎవరు? ప్రశ్నపత్రాలు తయారు చేసే వారా?వాటిని పరిశీలించి సరిచేసి సక్రమంగా ఉన్నాయాలేదా అని నిర్ధారించే వారా?లేక ఈ పత్రాలు రహస్యంగా ముద్రించేందుకు లక్షలాది రూపాయలు అదనంగా పొందుతున్న ప్రెస్ యజమానులా?లేక రెట్టింపు మొత్తంలో ప్రభుత్వంనుండి డబ్బు తీసుకొంటున్న, రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్టర్లా? లేక పరీక్షాకేంద్రాలకు చేరినతరువాత నిర్వహిస్తున్న అధికారులా? తదితర అంశాలన్నీ పరిశీలించాల్సిన అవసరం ఉంది. గతంలో ఒకసారి మెడికల్ ప్రశ్నపత్రాలు రూపొందించిన ప్రొఫెసర్‌లీక్‌కు బాధ్యుడుకాగా మరోకసారిఎంసెట్ పరీక్షాపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ యజమాని కారకుడైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. ముద్రణ కాంట్రాక్టు విషయంలో తనకు సహాయపడిన కొందరు అధికారులకు ఏమేరకు డబ్బులు అందించాడో కూడా అప్పట్లో దర్యాప్తు అధికారులు కూపి లాగ గలిగారు. ఆ తరువాత కూడా లీకులు ఏమాత్రం ఆగలేదు. బాధ్యులైన అధికారులపై పటిష్టమైన చర్యలుతీసుకొన్న దాఖలాలు లేవనే చెప్పచ్చు. వారు ఎలాంటిఇబ్బందులు లేకుండా హాయిగా ఉండగల్గుతున్నారు. గతఏడాది తెలంగాణా పబ్లిక్‌సర్వీసు కమీషన్‌లో జరిగిన ప్రశ్నపత్రాల వ్యాపారం పరాకాష్టగాచెప్పచ్చు. తెలుగురాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో పరిశీలిస్తే అర్థమవుతుంది. చదువులతల్లి సరస్వతీ దేవిని నడిబజారులో విక్రయించే ఘోరపరిస్థితికి చేరుకోవడంతో, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల గూర్చిఆలోచిస్తే హృదయం ద్రవించకమానదు. నిత్యం అధ్యయనంతో విజ్ఞానమార్జించి పరిశోధనలతో మేధా సంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానండబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను కానీ, మరికొన్ని రెసిడెన్షియల్ కాలేజీలను కానీ నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చిస్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం ప్రభుత్వమేవారికి కల్పించినట్లుగా పరిస్థితులు చెబుతున్నాయి. వారిలో కూడా కొందరుఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు కూడాఉన్నారు. కానీ తమకళ్లముందే వెలిసిన కోచింగ్ సెంటర్లు అతి స్వల్పకాలంలోనే కోట్లకు పడగెత్త డం చూసిన వారికి ఆ 'ఉన్నతి' తాము కూడా సాధించా లనే ఆశ పెరగడం సహజం. ఆ ఆశే దురాశగా రూపాం తరం చెందినట్లు అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించడానికి ముందు ఈ పరీక్షల నిర్వహణకు వేలాదిరూపాయలు జీతంతీసుకుంటూ బాధ్యతవహిస్తున్న సంబంధిత అధికారులను నిలదీయాలి. వారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటే తప్ప మళ్లీమళ్లీ ఇవి పునరావృతం కావు.

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది. యుద్ధానికి అది తనవంతు సాయం చేసిందా లేదా అనేది చూడాలి.



విండర్స్

దేశభక్తులెప్పుడూ దేశం కోసం తాము మరణిస్తామంటారు. కాని ఎవరినైనా చంపుతామని మాత్రం అనరు.



బర్ట్రండ్ రస్సెల్

# ప్రజావాక్కు



## రైల్వే రిజర్వేషన్ టికెట్ల వలన ఇబ్బందులు

గతవారం రైల్వే రిజర్వేషన్ టికెట్ తీసుకున్న ప్రయాణికులు తాము రిజర్వేషన్ చేసుకున్న స్టేషన్ నుంచి మాత్రమే తమకు కేటాయించిన సీట్లను 10 నిమిషాల్లో ఆక్రమించుకోవాలని నిబంధన మెట్రోనగరాల్లో నివసిస్తున్న వారికి చాలా కష్టంగా మారింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబాయి, న్యూఢిల్లీ, కోల్‌కతా లాంటి నగరాల్లో రైల్వేస్టేషన్‌నుంచిదూరప్రాంతాల్లో నివసించేవారు ట్రాఫిక్ వలనసకాలంలో ఎన్నుకున్న స్టేషన్‌కుచేరలేరు. వృద్ధులు, దివ్యాంగులు, పసిపిల్లలతో స్టేషన్‌చేరుకొని బోగీలు చూసుకోవడం చాలా కష్టంతో కూడుకున్న పని. పెద్ద నగరాల్లో దగ్గర్లోని స్టేషన్‌లో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు బోర్డింగ్ పాయింట్ నుంచి కాక 20కిలోమీటర్ల దూరంలో ఉన్నస్టేషన్లో ఎక్కే అవకాశం కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## అవినీతి అధికారులపై చర్యలు

రాష్ట్రంలో మళ్లీ అవినీతి అధికారుల ఆగడాలు శృతిమించిపోతున్నాయి. డబ్బులు ఇవ్వనిదే ఏ పని అయ్యేలా లేదు. తాజాగా శామీర్‌పేట తహశీల్దార్ సుమారు ముప్పయి లక్షల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డ ఉదంతం మరవక ముందే నల్గొండ కేంద్ర ప్రభుత్వం దవాఖానా సూపరింటెండెంట్ పది లక్షల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు దొరకడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. కొత్త ప్రభుత్వం అధికారులు అవినీతికి పాల్పడే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దు. గ్రామాలు, పట్టణాల్లో అవినీతికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఇదే మానవ ధర్మం

ఒక మతాన్ని ఎక్కువగాను మరోమతాన్నితక్కువగా చూడకూడదు. అన్ని మతాల్ని సమానంగా చూడాలి. ఎవరి మతాల్ని వారు గౌరవించుకుంటూ ఇతర కులాల్ని కూడా గౌరవించాలి. సర్వమానవ సమానత్వాన్నిపాటించాలి. అంతేకాని మతం పేరుతో ప్రజలను విడగొట్టడం, సమాజంలో హింసను రగల్చడం, జననష్టానికి కారకులవడం సరి కాదు. అపకారికి కూడా ఉపకారం చేయాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## రాజకీయాల్లోకి యువత రావాలి

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల హడావిడి కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. త్వరలోలోక్‌సభ ఎన్నికలతోపాటు వెంటనే స్థానికసంస్థల ఎన్నికలు పురపాలక సంఘాల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు తమ బలాలను ప్రదర్శించేందుకు దీటైన అభ్యర్థులను బరిలోకి దింపనున్నారు. కాని కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకునే సామాన్య యువతకు అవకాశం ఇచ్చే దాఖలాలు ఏ పార్టీలోనూ కనపడడం లేదు. ప్రస్తుతం మాజీ నేతల వారసులు లేదా బంధువర్గమే ఆయా పదవులకు అర్హులుగా అవకాశాలు కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు ఆసక్తి ఉన్నప్పటికి అవకాశాలు లేక ధన ప్రవాహం తట్టుకోలేక ఆ వైపు మొగ్గుచూపడం లేదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం కోల్పోవడానికి కారణం కావచ్చు. కావున రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఇంకా ఇతర ఎన్నికల్లో కొత్త వారికి ముఖ్యంగా యువతకు అవకాశం కల్పించడానికి అన్ని పార్టీలుకృషిచేసి పాలనలో భాగస్వాములుగాఉండేలా చూడాలి.

-బేగరి రాజేందర్, పరిగి, వికారాబాద్ జిల్లా

## ఎన్నికల కోసమే

బిజెపి పాలకులు హడావిడిగా శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ట చేశారు. ఆ వెంటనే ఒకేసారి నలుగురు ప్రముఖులకి భారతరత్న ఇచ్చారు. ఇవికాక కొన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి ఇవన్నీ చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ప్రతిపక్ష పార్టీలనుబలహీనపరిచే ప్రయత్నాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. ప్రజలు వారికి ఓటు ఆయుధంతో సమాధానం చెప్పాలి.

–మిథునం, హైదరాబాద

## నిపుణుల్ని నియమించాలి

నిత్యం వేలాది మంది ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నా, ఉచిత వైద్యం అరకొరగానే అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలుచోట్ల అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నా, పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. లక్షలు వ్యయం చేసి, కొనుగోలు చేసినా, పరికరాలనుఉపయోగించే నిపుణులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్నింటికి నెలలైనా మరమ్మతులు జరగడం లేదు. ఉచితవైద్యం లక్ష్యం నెరవేరడానికి మరమ్మతులు జరిపించాలి. నిపుణుల్ని నియమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ సంక్షోభంలో నలుగుతున్న బడుగులు

గ్రామీణ పేదల కడుపులు నింపుతూనే నాణ్యమైన సామాజిక ఆస్తుల సృష్టికి బాటలు పరవాలన్నదే ఉపాధిహామీ వెనుక ఉన్న ప్రధానఉద్దేశ్యం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాపనుల కార్యక్రమంగా ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. దీనివల్ల పేద కూలీలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోగలరు. ఉపాధి దొరకడం వల్ల కొందరు కూలీలు తమ పిల్లలను బడికి పంపే అవకాశం లభిస్తుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగినప్పుడు వస్తుసేవలకు డిమాండ్ ఎగబాకుతుంది. తద్వారా వాటిఉత్పత్తి కార్యకలాపాలు పుంజుకుంటాయి. దాంతో మరికొందరికి ఉపాధి అవకాశాలు అందివస్తాయి. ఇది ఒక కాలచక్రంగా కొనసాగి, కొన్నాళ్లకు దేశంలో పేదరిక నిర్మూలన సాధ్యపడుతుంది. అందుకే ఉపాధి హామీకి గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం అని పేరువచ్చింది.



డాక్టర్ కత్తి పద్మారావు

భారత రాజకీయాల్లో నేడు అనూహ్యమైన మార్పులు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఇండియా కూటమి నుండి బీహార్ సిఎం నితీష్‌కుమార్ వైదొలగి, ఎన్డీయే కూటమిలో చేరడం నేటి రాజకీయాల్లో పెద్ద కుదుపుగా చెప్పవచ్చు. ముఖ్యంగా నితీష్ కుమార్ ఎన్డీయే రూపకల్పనకు కృషి చేసిన వారిలో ముఖ్యుడు. బిసి కుల గణన కూడా ఆయనే ప్రతిపాదించాడు. ఇది ఇప్పుడు భారతదేశం అన్ని రాష్ట్రాల్లో అమలు జరిపే ప్రయత్నంలో ఉంది. మండల్ కమిషన్‌ను ఎదిరించడం ద్వారా ఏర్పడిన బిజెపితో కూటమిలోకి 'బీహార్' ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వెళ్లడం, ఆయన రాజకీయ అవకాశ వాదానికి ఒక పెద్ద ఉదాహరణగా నిలిచిపోతుంది. నిజానికి మోడీగారు మళ్లీ రాజ్యానికి వస్తే ఎస్సీ, ఎస్టీ, బిసిలను రిజర్వేషన్ తొలగిస్తారనేది ఒక ముఖ్యమైన డిమాండ్‌గా ముందుకొస్తుంది. ఆస్తిహక్కు, భూమి హక్కు సంపద మీద హక్కు, కలిగినటువంటి అగ్రవర్ణాలు, సామాజికంగా, ఆర్థికంగా అణచివేయబడిన దళిత, ఆదివాసి బహుజనుల, హక్కులను కాలరాస్తున్నారన్నది నిష్ఠురసత్యం. అంతేకాదు ఆర్థిక రాజకీయ అంశాలే పునాదికి సంబంధించినవని కులం ఉపరితలం అంశం అని భావించిన కమ్యూనిస్టులు కూడా భారతీయ సమాజాన్ని గురించి పునరాలోచించడం ప్రారంభించారు. కులాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం నుండే కులనిర్మూలన సాధ్యమని గమనిస్తున్నారు. బడుగు వర్గాల సాంఘిక పోరాటంలో చిత్తశుద్ధితో కొందరు భాగస్వామ్యం కాగలుగుతున్నారు. కులవ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించవలసింది కుల అణచివేతకు గురైన దళితులే అనే అంశాన్ని కూడా వారు గుర్తించడానికి ఇంకా కొంత సమయం పట్టవచ్చు. ఎందుకంటే దళిత బలహీన వర్గాల పోరాటాలను కమ్యూనిస్టులు కుల పోరాటాలుగా కొట్టిపారవేశారు. అవి కులాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సాంఘిక ఉద్యమాలుగా గుర్తించలేకపోయారు. కులాధిపత్యానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం కుల నిర్మూలనకు దారి తీస్తుందని వారు అవగాహన చేసుకోలేదు. అందుకే చాలాకాలం దళిత ఉద్యమాలను వారు వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇకపోతే మోడీ పాలనలో బిసిలు, దళితులు, ఆదివాసీ, తమ వృత్తులను కోల్పోయి రోడ్డునపడుతున్నారు. భారత్‌లో చివరి జనగణన 2011లో జరిగింది. తదుపరి జనగణను 2024-25లో చేపడతామనిప్రభుత్వం ప్రకటించింది. అంటే 2011 తరువాత పేదరికంపై ఖచ్చితమైన గణాంకాలు అందుబాటులో లేవు. అసమగ్ర సమాచారం ఆధారంగానే రకరకాల లెక్కలు వెలువరిస్తున్నాయి. పూర్తిస్థాయిలో మళ్లీ జనగణన జరిపితే ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులు వెల్లడవుతాయి. 2017-18లో జాతీయ నమూనా సర్వే సంస్థ జరిపిన వినియోగ వ్యయ సర్వే ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయలేదు. దాంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా తగ్గిందా అనేది తెలడం లేదు. అరకొర సమాచారం ఆధారంగా పేదరికం తగ్గిందని నిర్ధారించలేమని దారిద్ర్య నిర్మూలనకు పటిష్ట పథకాలను రూపొందించలేమని 2018లో ఆర్థికశాస్త్ర నోబుల్ సాధించిన అభిజిత్ బెనర్జీ, ఎస్తర్ డఫ్లో విశ్లేషించారు. రోజువారీ సంపాదన కనీసం రూ.180అయినా లేని వారిని పేదలుగా పరిగణిస్తున్నారు. భారత్‌లో ఇంతకన్న ఎక్కువ సంపాదన ఉన్నవారి సంఖ్య పెరిగిందని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థ తెలిపింది. దేశ జనాభాలో కేవలం ఐదుశాతం ప్రజల వద్ద 60శాతంపైగా దేశ సంపద పోగుపడిందని ఆక్స్‌ఫామ్



ఇండియా నివేదిక వెల్లడించింది. దిగువశ్రేణిలోని 50 శాతం భారతీయుల వద్ద కేవలం మూడుశాతం సంపదే ఉంది. 2022లో పదివేల డాలర్ల కన్నా ఎక్కువ వార్షికాదాయం ఉన్న భారతీయుల సంఖ్య కేవలం ఆరు కోట్లేనని గోల్డ్‌మాన్ శాక్స్ సంస్థ వెల్లడించింది. 72కోట్ల మంది కేవలం 1500 డాలర్ల వార్షికాదాయంతోనే సరిపెట్టుకోవాల్సివస్తుంది. ఆదాయాలో ఉంటున్న తీవ్ర వ్యత్యాసాలు భారతదేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిని దారుణంగా దెబ్బతీస్తాయి. యాభై శాతం ప్రజల దగ్గర మూడుశాతం ధనముంది అంటే ఎంత పేదరికంలో ప్రజలున్నారో మనకర్థమవుతుంది. భారతదేశంలో 81 కోట్ల మందికి 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద' ఉచితంగా ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నారంటే భూమి లేని పేదలు, ఉపాధిలేని పేదలు, ఇంకా దుర్భర దారిద్ర్యంలో ఉన్నారని అర్థమవుతుంది. 2020-21 కొవిడ్ కాలానికి ఈపథకం కోసంబడ్జెట్‌లో సుమారు రూ. 1,11,170 కోట్లు కేటాయించారు. 2023-24 యేడాదికి విదిల్చింది మాత్రం రూ.60వేల కోట్లు. ఉపాధి పనులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొంటే ఈ నిధులు ఏమాత్రం సరిపోవని అర్థమవుతోంది. పైగా 2022-23లో చెల్లించాల్సిన బకాయిలు పోను ఇందులో మిగిలేది చాలా తక్కువ. కాబట్టి ప్రభుత్వం వాస్తవిక అవసరాలను, వ్యయాన్ని, దృష్టిలో పెట్టుకొని వచ్చే బడ్జెట్‌లోనైనా ఉపాధిహామీ కోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి. చాలా చోట్ల ఉపాధి కూలీలకు సరైన సమయానికి వేతనాలు చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం పనిచేసిన తర్వాత 15రోజుల్లో కూలీలకు వేతనాలు చెల్లించాలి. లేకపోతే దాన్ని జాప్యంగా పరిగణిస్తారు. 2022-23 నవంబర్ 17వరకు వేతనాల చెల్లింపులో అత్యధిక జాప్యం తెలంగాణలో చోటు చేసుకొంది. ఛత్తీస్‌గఢ్ 23.3 శాతంస్థానంలో నిలిచింది. పది రాష్ట్రాల్లో మాత్రం ఈ జాప్యం సుమారు ఒకశాతానికి పరిమితమైనది. వాటిలో తమిళనాడు మొదటిస్థానంలో నిలిచింది. జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఒడిశా, యూపి, త్రిపుర, గుజరాత్, కేరళ, అసాం, ఆ తరువాతి స్థానాలను ఆక్రమించాయి. దేశవ్యాప్తంగా చూస్తే 2022 నవంబర్ నాటికి ఉపాధిహామీ వేతనాల్లో సగటున 4.77శాతం జాప్యం చోటుచేసుకుంది. అయినప్పటికీ అది అంతకు ముందు కాలంతోపోలిస్తే చాలా మెరుగనే చెప్పాలి. 2014-15లోనైతే ఉపాధిహామీ వేతనాల్లో ఏకంగా 71.6శాతం, 201-16లో 63.1శాతం ఆలస్యమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2022లో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు జీతాల చెల్లింపు, కొత్త నియామకాల విషయంలో సాంకేతిక సమస్యలు వెంటాడాయి. సాఫ్ట్‌వేర్ మార్పుతో విజయనగరం, పార్వతీపురం, మన్యం జిల్లాల్లో ఈ పరిస్థితి తీవ్రస్థాయిలో కనిపించింది. పథకం కొత్తలో పలు అవకతవకలు, అవినీతి వెలుగు చూశాయి. దీని కింద ఏళ్లతరబడి పని దొరకని కుటుంబాలెన్నో ఉన్నాయి. దేశవ్యాప్తంగా గత 21 నెలల్లో 7.6 కోట్ల మందిని అనర్హులుగా గుర్తించి ఉపాధి కూలీల జాబితా నుంచి తొలగించినట్లు చెబుతున్నారు. గ్రామీణ పేదల కడుపులు నింపుతూనే నాణ్యమైన సామాజిక ఆస్తుల సృష్టికి బాటలు పరవాలన్నదే ఉపాధిహామీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాపనుల కార్యక్రమంగా ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. దీనివల్ల పేద కూలీలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోగలరు. ఉపాధి దొరకడం వల్ల కొందరు కూలీలు తమ పిల్లలను బడికి పంపే అవకాశం లభిస్తుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగినప్పుడు వస్తుసేవలకు డిమాండ్ ఎగబాకుతుంది. తద్వారా వాటిఉత్పత్తి కార్యకలాపాలు పుంజుకుంటాయి. దాంతో మరికొందరికి ఉపాధి అవకాశాలు అందివస్తాయి. ఇది ఒక కాలచక్రంగా కొనసాగి, కొన్నాళ్లకు దేశంలో పేదరికనిర్మూలన సాధ్యపడుతుంది. అందుకే ఉపాధి హామీకి గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం అని పేరువచ్చింది. ఇకపోతే దక్షిణ భారతదేశంలో రైతుల జీవన సంక్షోభం మిన్నుముట్టుతుంది. ఎటుచూసినా ఆర్థిక సంక్షోభంఉంది. నేడు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, ఆర్థిక దోపిడీకి గురవుతున్న ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు, బహుజనులు అందరూ కలిసి రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం పోరాడాల్సిన చారిత్రక సందర్భం ఆసన్నమైంది. ●

# పేదరిక నిర్మూలన అంకెల గారడీయేనా?


ఐ.పి.రావు

ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం మనదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది అని, త్వరలో 3వ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరంచెందుతుంది అనితెలుపుతూ త్వరలో మూడోసారి అధికారం చేపట్టేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. తాజాగా ఢిల్లీలో జరిగిన బిజెపి జాతీయ సమావేశాల్లో ప్రధాని 25కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశాం అని తెలిపారు. ఇది వాస్తవమేనా? అటువంటి సందర్భాల్లో మరెన్నో ఉచిత, సంక్షేమ పథకాలు ఎందుకు పెంచుతున్నారో ఏలుతున్నవారే తెలపాలి. దేశంలో రైతులు ఉద్యమాలతో దేశ రాజధాని దద్దరిల్లుతుంది. మరోవైపు ఉద్యోగ, కార్మికులు, నిరసనలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు, హద్దుఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఉపాధి లేక అనేక మంది విదేశీబాట పడుతున్నారు. యువత, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు వలసలు వెళుతున్నారు. దేశంలో కుల, మత జాతి, లింగ వివక్షతలు పెరుగుతుంది. గత పదినెలలుగా మణిపూర్‌లో అల్లర్లు తాజా ఉదాహరణ. బడ్జెట్లో ఉత్తరాది, రాష్ట్రాల కంటే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అనేక మంది గళమెత్తుతున్నారు. ఒక మతాన్నే భుజాన వేసుకుని వెళుతున్న పరిస్థితి. తినే తిండి, కట్టుకునే దస్తులు మీద ఆంక్షలు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన చేస్తున్నారని తరచూ న్యాయస్థానాల్లో వాజ్యయాలు, మహిళలు బాలికలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన గవర్నర్లలో చాలామంది బిజెపియేతర రాష్ట్రాల్లో, ఆయా రాష్ట్రాలను ఇబ్బందిపెడుతున్నారు. తాజాగా కేరళ, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాలు నిరసనలు. ఇక వివిధ విశ్వవిద్యాలయాల్లో గవర్నర్లు ఛాన్సలర్‌గా విచిత్ర ధోరణులు పురికొల్ప డం దీంతో విద్యార్థులు నిరసనలు, దేశ సంపద కొందరి చేతుల్లో పెట్టే విధానాలు, కార్పొరేట్ వ్యక్తులకు బడా పారిశ్రా మిక వేత్తలకు పెద్దపీట వేయడంపై ప్రజలు గరంగరంగా ఉం టున్నారు. పేదలకు దూరంగా విద్యావైద్య సేవలు, సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రికార్డుస్థాయిలో రాణించడం, దేశం అభివృద్ధి చెందుతున్నది అని తెలుపుతున్నారు. వాస్తవానికి ప్రజలకు కనీస అవసరాలు తీర్చుకోవడానికి కనీస వేతనాలు అందటం లేదు. పోషకాహారం లోపంతో బాధపడుతున్నవారి సంఖ్య మరింత పెరిగింది. నైపుణ్యాలు లేమితో యువత బాధపడుతున్నారు. రైతులు, విద్యార్థులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు అనుకున్నంత స్థాయిలో రాణించడం లేదు. కనీస మద్దతుధర చట్టరూపం ధరించ లేదు. కౌలు రైతులకు భరోసా లేదు. దేశీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ సంస్థలు మన దేశానికి ఇస్తున్న అనేక అంశాల్లో ర్యాంకులు దాదాపు అధ్వానంగా ఉంటున్నాయి. అయినప్పటికీ దేశం అభివృద్ధి చెందుతున్నది అని చెబుతూ, విగ్రహాలు ఏర్పాటు చేస్తూ ఇదే అభివృద్ధి అని నమ్మపలుకు తూ దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేస్తున్నారు. ఇకనైనా పౌర సమాజం వాస్తవాలు గ్రహించాలి. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలి. విద్య, వైద్యరంగానికి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ కలిసి కృషి చేయాలి. కార్మిక కర్షకలోకం మేలు కోరే పార్టీలకు అండదండలు అందించాలి. అంకెల గారడీ చూసి మోసపోరాదు. కార్పొరేటీకరణ కాషా యీకరణ వ్యాపారీకరణకు వ్యతిరేకంగా నిలబడాలి. రాబోయే ఐదుసం వత్సరాలు కీలకం అంటూ ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు తరచూ ప్రతి సందర్భంలోనూ మాట్లాడుతూ, మరోకసారి అవకాశం ఇవ్వండి అంటూ ప్రస్తావన చేస్తున్నారు. ఇక్కడే ప్రజలు, ఓటర్లు జాగరూకతతో మెలగాలి. అందుకే కాళోజీ నారాయణరావు ఓటు వేసే ముందు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు, ఏ పాటివాడో చూడు, ఎన్నికంటే వెలగ బెట్టడం కాదు. ఇప్పటివరకూ ఏం చేసాడో చూడు. పెట్టుకునే టోపీ కాదు, మనకు పెట్టిన టోపీ చూడు. అని తెలిపారు. నిజమేకదా. వాస్తవాన్ని గుర్తించి ఓటు ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. ●

# అవయవ దానంపై అవగాహన పెంచండి

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మనిషి చనిపోయిన తర్వాత మన భౌతిక శరీరానికి వీలున్నంత త్వరగా అంత్యక్రియలు చేయాలి. లేకపోతే బ్యాక్టీరియా వ్యాప్తి జరుగుతుంది. ఆ భౌతిక శరీర పరిసరాలలో ఉన్నవారికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. మరణం తరువాత అప్పటి వరకు పిలువబడిన అతను, ఆమె, సర్, మేడం మొదలైన పదాలు స్థానంలో ఆ బాడీని తీసేయండి, ఆ శవసంస్కారం ఎప్పుడు అంటూ ఉంటారు. కనుక మరణానంతరం మన భౌతిక శరీరంపై బంధు మిత్రులకు ఎంత మమకారం ఉన్నా ఆ శవానికి తమ కుల, మత ధర్మాలను అనుసరించి అంత్యక్రియలు నిర్వహించక తప్పదు. అయితే ఇప్పుడు వైద్యశాస్త్రం బాగా అభివృద్ధి చెందింది. మొన్నటి వరకు మనకు బాగా పాపులర్‌అయింది 'రక్తదానం', (ప్లాస్ మా) దానం కూడా. ఈ రక్తాన్ని ఆరోగ్యవంతుల నుండి సేకరిస్తారు. బ్లడ్ బ్యాంకుల్లో సురక్షిత పద్ధతుల్లో బ్లడ్ గ్రూపులవారీగా నిలువచేసి సకాలంలో అవసరమైన రోగులకు అందించడం వల్ల లక్షలాది మంది బతికి బట్టకట్టగలిగారు. ముఖ్యంగా రక్తక్షీణత (హెమరోహజిక్), రక్తలేమి (ఎనిమియా) తలసేమియా, లుకేమియా, మొదలైన వ్యాధులతో బాధపడేవారికి యాక్సిడెంట్లు జరిగినప్పుడు, ఇతర సర్జరీల సమయంలో ఎంతో రక్తస్రావం జరుగుతుంది. అటువంటి వారికి ఈ రక్తదానంతో మళ్లీ జీవం పోయడంతో రక్తదాన పాత్ర చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని ఛాలంజ్‌గా తీసుకొని కొన్ని బ్లడ్‌బ్యాంకులు, ఇతర అనేక స్వచ్ఛంద సంస్థలు విశేషకృషిచేసి లక్షలాది మంది ప్రాణాలు కాపాడారు. ఆ సేవ ఇప్పటికీ నిరంతరంగా కొనసాగుతుంది. అనేక మంది ప్రముఖుల, సంస్థల జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపుల్లో యువతీయువకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ, యన్‌ఎస్సెస్ మొదలైన వారు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు. ఇది శుభసూచకం. ఇటీవల, రక్తదానంతోపాటు 'అవయవ దానం' మొదలైనవి కూడా ఇప్పుడు బాగా ప్రచారంలోకి వస్తున్నాయి. వైద్య శాస్త్రంలో నూతన ప్రయోగాల ఫలితంగా మొక్కలకు అంటు కట్టినంత లాఘవంతో డాక్టర్లు సర్జరీలుచేస్తున్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి లేదా యాక్సిడెంట్ అయి మరణించిన వ్యక్తుల నుండి కీలకమైన శరీర అవయవాలను, వారికుటుంబ సభ్యుల అనుమతితో సేకరిస్తున్నారు. ఈ అవయాలను అవసరమైన వారికి సర్జరీ ద్వారా 'ట్రాన్స్‌ప్లాంట్ చేసి' ఆ రోగుల ప్రాణాలను కాపాడుతున్నారు. ముఖ్యంగా కళ్లు, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలైన కీలక అంగాల ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు బాగా ఊపందుకున్నాయి. ఈ అవయవాలను వీలైనంత వేగంగా సురక్షిత పద్ధతుల్లో భద్రపరచి, సుదూర ప్రాంతం



నుండి వివిధ రవాణా సాధనాల ద్వారా ట్రాఫిక్ జామ్ లేకుండా 'గ్రీన్ ఛానల్' ఏర్పరచి, అంబులెన్స్ ద్వారా, డ్రోన్ల ద్వారా తరలించి సకాలంలో హాస్పిటల్స్‌లో సర్జరీచేసి రోగులకు పునర్జీవితం ఇస్తున్నారు. అలాగే వైద్య విద్యార్థులకు ప్రయోగాల కోసం 'శవ దానం' అనే భావన కూడా ప్రజలలో బాగా పాపులర్ అవుతుంది. ప్రముఖ ప్రజాకవి కాళోజి తన పార్థివ దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు ఇవ్వాలని ముందుగా నిర్ణయించారు. అలాగే వారి అభిమానులు వారి మాటను నిలబెట్టారు. అలాగే కమ్యూనిస్టు నాయకులు, ఇతర ప్రముఖులు కూడా ఇదే మార్గాన్ని అనుసరించారు. 'మానవ సేవే మాధవ సేవ' కనుక మన శరీరంలోని (రక్తం ప్లాస్మా, ఇతర శరీర అవయవాల దానం అవసరంలో ఉన్న వారికి సకాలంలో అందించడం ద్వారా ఎంతో మందిని బతికించటమే కాకుండా వారి శరీరంతో కలిసి దాతలు కూడా మరికొంత కాలం జీవించే అవకాశం ఉంటుంది. నిజానికి మరణానంతరం భౌతిక శరీరాన్నిదహనం చేసినా?సమాధి చేసినా? ప్రయోజనం లేదు. మనదేశంలో కుల, మత సంప్రదాయాల ప్రకారం తరతరాలుగా ఈ తంతు మన కుటుంబాలలో జరుగుతూనే ఉంది. ఒకప్పుడు సైన్స్ ప్రయోగాలు అంతగా అభివృద్ధి చెందలేదు. కానీ ఇప్పుడు సైన్స్ బాగా అభివృద్ధి చెందింది. కీలక అవయవాల ట్రాన్సిప్లాంటేయన్ ఆపరేషన్లు విదేశాలలో ముందుగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇప్పుడు అవయవ మార్పిడిని మనదేశంలో కూడా అనేక ముఖ్య నగరాలలో చేస్తున్నారు. మన హైదరాబాద్‌లో కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్, కొన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కూడా తరచుగా జరుగుతున్నాయి. కానీ ఈ మరణం తరువాత 'భౌతిక శరీర దానాన్ని' గురించి శరీర అవయవ దానాల గురించి కానీ ఇంకా మన సంప్రదాయ సమాజంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించవలసి ఉంది. 'అవయవ దానాల గురించి', శవదానాల గురించి చాలా మంది ప్రజలకు తెలియదు. కొద్ది మంది విద్యావంతులకే తెలుసు. కొంతమంది చదువుకున్న వారు కూడా కుటుంబ ఆచారాలు, మత ఆచారాల ప్రభావాలకు లోనై అవయవ దానాలకు, శవదానాలకు ముందుకు రావడం లేదు. అన్ని దానాల కన్నా ఈ 'అవయవ' దానాలు అవసరమైన వారికి ప్రాణం దానం చేస్తాయనే అవగాహన లేదు. ఇలా కుటుంబ సభ్యుని శరీరాన్ని హాస్పిటల్స్‌కు, మెడికల్ కాలేజీలకుఇస్తే దహనం చేస్తే ఖర్చు అవుతుందని ఇలా చేశారని బంధువులు, స్నేహితులు, లోకం ఏమనుకుంటుందోననే అపోహలో చాలా మంది ఉన్నారు. నిజానికి అవయవ దానం పట్ల విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలి. యువతీ యువకుల విద్యా సిలబస్‌లో చేర్చాలి. వీటికి సంబంధించిన ప్రొసీజర్‌లో కూడా సరళత తీసుకు రావాలి. ఈ విషయంలో మన రక్తసంబంధికులు, ఇతర బంధువుల సహకారం తప్పనిసరి. అప్పుడే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. ఈప్రచార కార్యక్రమాన్ని ఇంకా ఉధృతం చేయాలి. విద్యావంతులు, మేధావులు, రాజకీయ నాయకులు, సినిమా, నటీనటులు, క్రీడాకారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు తరచుగా బహిరంగ సభలు పెట్టి ప్రజలకు ఈవిషయంలో అవగాహన పెంచాల్సిన బాధ్యత ఉంది. ఇందులో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర చాలా శక్తివంతమైనది. ఈ ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎంత ఎక్కువ అవగాహన కల్పిస్తే అంత ప్రయోజనం ఈ సమాజానికి కలుగుతుంది. ●

# 'ఎయిమ్స్'లు 25న జాతికి అంకితం



## నేడు జమ్ము-కాశ్మీర్‌లో పర్యటించనున్న ప్రధాని మోడీ

## తర్వాత వరుస టూర్లు, ఎన్నికల సమరానికి సై

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పలు ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్‌లకు అంకురార్పణ చేస్తోంది. ఈనెల 20న ప్రధాని మోడీ చేతుల మీదుగా పలు విద్యాసంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఆయన సమర శంఖం పూరించేందుకు జమ్మూ పర్యటన కీలకం కానుంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ దగ్గర పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వేగం పెంచింది. ఎన్నికల షెడ్యూల్ రానుందనే అంచనాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వేగంగా పనులకు ప్రారంభోత్సవాలకు ముహూర్తం రెడీ చేసుకున్నది. ఎన్నికల కోడ్‌కు ముందే పలు ప్రాజెక్టులు, శంకుస్థాపనలకు రూ. 30,500 కోట్లతో ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేసేందుకు ఈ నెల 20జమ్మూలో ప్రధాని పర్యటన కొనసాగించనున్నారు. జమ్మూకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన అనంతరం ప్రధాని మోడీ అక్కడ రెండోసారి పర్యటిస్తున్నారు. దేశంలో మూడు కొత్త ఐఐఎంలలో ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్‌గయా, ఐఐఎం విశాఖపట్నంలను జమ్మూనుంచి ప్రారంభించనున్నారు.

కేంద్రీయ విద్యాలయాలకు సంబంధించి 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా 13 నవోదయ విద్యాలయ భవనాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. ఇవే కాకుండా ఇతర సంస్థలనూ ప్రారంభిస్తారు. ఈ నెల 25న ప్రధాని మోడీ జమ్మూలో పర్యటించనున్నారు. అక్కడ పూర్తయిన ఎయిమ్స్‌ను ప్రారంభించనుండగా, దేశవ్యాప్తంగా అనేక విద్యా సంస్థలను అక్కడి నుంచే జాతికి అంకితం చేయనున్నారు. జమ్మూలో ఎయిమ్స్‌కు 2019 ఫిబ్రవరిలో మోడీ పునాదిరాయి వేయగా, ఇప్పటికి పూర్తయింది. దీని ప్రారంభంతో కాశ్మీర్, లేహ్ లడక్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందుబాటులోకి రానుంది. 48.1 కిలోమీటర్ పొడవైన బనిహాల్ సంగల్దాన్ రైల్వే సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు.

జమ్మూ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనానికి కూడా ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కొత్త టెర్మినల్ 40వేల చదరపు మీటర్లలో విస్తరించి ఉన్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో 2వేల మంది ప్రయాణీకులకు సేవలందనున్నాయి. జమ్మూ కత్రా నడుమ నిర్మించిన ఢిల్లీ అమృత్‌సర్, కత్రా ఎక్స్‌ప్రెస్ వే రెండు ప్యాకేజీలను, ఇతర ముఖ్య రహదారుల పనులకు ఆయన శంఖుస్థాపన చేస్తారు. జమ్మూలో కామన్ యూజర్ ఫెసిలిటీ పెట్రోలియం డిపోను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు రూ 677కోట్లతో ప్రారంభిస్తారు.

మార్చి రెండో వారంలో 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందన్న అంచనా నేపథ్యంలో రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులకు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెలనుంచి మార్చి 7 వరకు ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

25న ఎయిమ్స్‌లను జాతికి అంకితం చేసిన తర్వాత 28న విశాఖలో హెచ్‌పీసీఎల్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. మంగళగిరి ఎయిమ్స్‌తో పాటు విశాఖలో నిర్మించిన మైక్రో బయోలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, పీఎం అభిజమ్ పథకంకింద నిర్మించిన 9 క్రిటికల్ కేర్ బ్లాకులను జాతికి అంకితం చేయనున్నారు.



## ఆదివాసీ మహిళ కావడం ముర్ముకు అనర్హతా?

### అందుకే రామాలయ ప్రారంభానికి ఆహ్వానించలేదు: రాహుల్ ఆరోపణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ఆదివాసీ మహిళ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును మోడీ సర్కార్ అనుమతించలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. యూపిలో ఆమెథి భారత్ జోడో నాయ్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ పర్యటించారు. ద్రౌపపతి ముర్ముని ఆదివాసి మహిళ అయినందునే ఈ కార్యాక్రమానిక ఆహ్వానించలేదని, అంత ఆర్బాటంగా నిర్వహించినా.. అక్కడ ఎవరైన దళితులు కనిపించారా అని ప్రజలను ప్రశ్నించారు. ఆ కార్యక్రమంలో ఎవరైనా రైతు, కార్మికులు చూశారని ఎక్కడ ఒబిసి ప్రజలు కనిపించలేదని అన్నారు. వ్యాపార వేత్తలంతా అక్కడే ఉన్నారు. అమితాబ్చన్, ఐశ్వర్యరాయ్, నరేంద్ర అక్కడే అక్కడే ఉన్నారని గుర్తు చేశారు. భారత్ అణగారిన వర్గాల వారితే మీది కాదు. మీరు పైకి మాత్రం భారత్‌మాతాకి జై అంటూ హెలికాప్టర్లలో తిరుగుతూ సొమ్ము చేసుకుంటారని కాషాయ పాలకులను ఉద్దేశించి రాహుల్ ఆరోపణలు గుప్పించారు. తాము అధికారంలోకి రాగనే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని పునరుద్ఘాటించారు. రైతులను దేశ రాజధాని కిరాకుండా అడ్డుకుంటున్నారని వారేం గొంతెమ్మ కోరికలు కోరడంలేదు. కేవలం మద్దతు ధరకు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు. అదేమి విషయంకాదని రాహుల్ పేర్కొన్నారు. తాము అధికారం చేపడితే కుల గణన నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఓబీసీ, దళితులు, గిరిజనుల శాతాన్ని నిర్ధారిస్తామని స్పష్టం చేశారు.



## ఎవరితో పొత్తు లేదు

### ఒంటరిగానే పోరు: మాయావతి

**లక్నో, ఫిబ్రవరి19:** బిఎస్పీనేత మాయావతి క్లారిటీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోరు చేయనున్నట్లు వెల్లడించారు. ఏ పార్టీతోను పొత్తు ఉండబోదన్నారు. తమ పార్టీ స్వంతంగానే ఎన్నికల బరిలో దిగుతుందన్నారు. ఎన్నికల వేళ వస్తున్న ఊహాగానాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె తమ పార్టీ కార్యకర్తలను హెచ్చరించారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె దీనిపై ఓ పోస్టు చేశారు. తమ పార్టీపై కొందరు పొత్తు గురించి రూమర్లు చేస్తున్నారని, అంటే తమ ప్రమేయం లేకుండా ఎవరు గెలువరన్న విషయం స్పష్టం అవుతోందని ఆమె అన్నారు. ప్రజల ప్రయోజనం, సంక్షేమం కోసం రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానో పోటీ చేయనున్నట్లు మాయావతి తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీతో బిఎస్పీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే.

## ఇడి విచారణకు కేజ్రీవాల్ మళ్లీ గైర్హాజర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) విచారణకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వరుసగా ఆరవసారి కూడా డుమ్మా కొట్టారు. మూడు రోజుల క్రితం ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు తాఖీదులు జారీచేసి సోమవారం నాడు తమ కార్యాలయానికి విచారణకు రావాలని కోరడం తెలిసిందే. ఇంతకు ముందు ఐదుసార్లు ఇడి అధికారులు ఇలాగే నోటీసులు ఇవ్వగా ఒక్కసారి కూడా కేజ్రీవాల్ హాజరుకాని విషయం విదితమే. అయితే ఆరవసారి తాఖీదులకు తప్పకుండా రావాలని ఇడి కోరగా దీనిపై ఆ సమయంలో స్పందించని కేజ్రీవాల్ సోమవారం ఉదయం తాను విచారణకు రావడంలేదని ఇడికి సమాచారం పంపారు. ఐదవసారి విచారణకు కేజ్రీవాల్ హాజరు కాకపోవడంతో వారం రోజుల క్రితం ఇడి అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో ఢిల్లీ సిఎంకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయగా దీనిపై న్యాయస్థానం కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. కోర్టు సమన్లతో కేజ్రీవాల్ వర్చువల్‌గా విచారణలో పాల్గొన్నారు. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సమయంలో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయగా దీనిపై ఆయన మండిపడ్డారు.

ఇదే విషయమై విచారణ కోర్టులో వుండగా అధికారులు తనకు ఎలా సమన్లు జారీ చేస్తారని ప్రశ్నించారు. తన హాజరీకి సంబంధించి కోర్టులో ఏ విషయం తేలేవరకు తాను ఇడి విచారణకు హాజరుకాబోనని ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. కోర్టుకు వెళ్లింది ఇడి అధికారులేనని, తాను వెళ్లలేదని ఆయన స్పష్టం



చేశారు. కాగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇడి అధికారులు గత ఏడాది ఏప్రిల్ నెలలో తొమ్మిది గంటల పాటు మొదటిసారి విచారించారు. ఆ తరువాత ఆయన విచారణకు రావడం లేదు. ఇదే కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌లు ఏడాదికి పైగా జైల్లో వున్నారు.

## కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు ఊరట

### రాష్ట్ర హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రహదారులను దిగ్బంధించి ప్రజలకు అసౌకర్యం కల్పించారని కర్ణాటక సిఎం సిద్దరామయ్యపై నమోదైన కేసులో సుప్రీంకోర్టు స్టే విధించింది, దీంతో ఆయనకు భారీ ఊటర లభించనట్లయింది. ఈ కేసులో ఆయనతోపాటు ఇతరులపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు నిలుదల చేస్తూ స్టే ఇచ్చింది.

గత బిజెపి ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప సొంత గ్రామంలో చేసిన పనులకు 40శాతం కమిషన్ డిమాండ్ చేశారని ఆరోపిస్తూ సంతోష్ పాటిల్ అనే కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం సృష్టించింది. దీంతో సిఎం రాజీ నామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా అప్పటి సిఎం బసవరాజ్ బొమ్మై నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ద రామయ్యతోపాటు ఆ పార్టీకి చెందిన సీనియర్ నేతలు మార్చ్‌చేశారు. రహదారులను దిగ్బం ధించి ప్రయాణీకులకు అసౌకర్యం కల్పించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని సిఎం చేసిన అభ్యర్థనను ఆ రాష్ట్ర హైకోర్టు త్రోసిపుచ్చింది. నిబంధనలు అందరికీ సమానమేనని సూచించింది.

కీలక వ్యాఖ్యలు చేసి ప్రజాప్రతినిధులు మినహాయింపు ఏమీ కాదని వ్యాఖ్యానించింది. రూ. 10వేల జరిమానా విధించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఆదేశాలనుంచి ఆయనకు సుప్రీంకోర్టు ఊటర కల్పించేలా స్టేను ఇచ్చింది.

## గిరిజన తెగల మధ్య చెలరేగిన హింస



### పపువా న్యూగునియాలో 64 మంది మృతి

**పోర్ట్ మోర్సీబీ, ఫిబ్రవరి 19:** పపువా న్యూగునియా దేశంలో జరిగిన హింసలో 64 మంది మృతి చెందారు. ఆ దేశంలోని పర్వత శ్రేణుల్లో ఉండే రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణ జరిగింది. ఓ దళం తమ వద్ద ఉన్న ఆయుధాలతో.. మరో తెగపై కాల్పులు జరిపింది. ఎంగ్వా ప్రావిన్సులో ఈ రక్తపాతం చోటుచేసుకున్నది. పర్వత ప్రాంతాల్లో చాలాకాలం నుంచి వర్గపోరు నడుస్తోంది. అయితే గత వారం చివరలో జరిగిన హింస మరీ దారుణమని అధికారులు చెబుతున్నారు. అక్రమంగా ఆ దీవిలో ఆయుధాలు వచ్చినట్లు అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. దీంతో స్థానిక గిరిజన తెగల మధ్య ఘర్షణ మొదలైంది. రాజధాని పోర్ట్‌మోర్స్‌బీకి 600 కిలో మీటర్ల దూరంలో ఉన్న వాబాగ్ పట్టణంలో ఎక్కడ చూసినా మృతదేహాలు ఉన్నాయి. ఆ మృతదేహాలను పోలీసులు సేకరిస్తున్నారు. హైల్యాండ్స్ ప్రాంతంలో జరిగిన హింసలో ఇదే అతిపెద్ద ఘటన అని అధికారి జార్జ్‌కాకస్ తెలిపారు. హింసాత్మక ఘటనకు చెందిన గ్రాఫిక్ విడియోలు పోలీసులకు చేరాయి. కాల్పులు జరిగిన ప్రాంతానికి చెందిన ఫొటోలు కూడా రిలీజ్ అయ్యాయి. ట్రక్కుల్లో మృతదేహాలను లోడ్ చేస్తున్న దృశ్యాలు కలిచివేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

భూమి, సంపద కోసం గిరిజనుల మధ్య గొడవ జరుగుతోంది. అయితే గత యేడాది మూడు నెలలపాటు ఆ ప్రాంతంలో లాక్‌డౌన్ కూడా విధించారు. హింస నేపథ్యంలో అక్కడ కర్ఫ్యూ, ప్రయాణ ఆంక్షలు విధించారు. గత యేడాది ఆగస్టులో కూడా అక్కడ భారీ హింస చోటుచేసుకున్నది. ఇటీవల జరిగిన కొట్లాటలో సుమారు 17 గిరిజన తెగలకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. పపువా న్యూ గునియాలో జరిగిన ఊచకోతపై పొరుగు దేశం ఆస్ట్రేలియా విచారం వ్యక్తంచేసింది. ఆ మారణహోమం చాలా కలవరపెడుతున్నట్లు తెలిపింది.

## కాంగ్రెస్‌కు 15 ఎంపి సీట్లు కేటాయిస్తాం

### సీట్ల సర్దుబాటు కుదిరితే రాహుల్ న్యాయయాత్రలో పాల్గొంటాం: అఖిలేష్ యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారంలోకి రాకుండా అడ్డుకుంటామని, అందుకోసం తమ పార్టీ కాంగ్రెస్‌కు 15 లోక్‌సభ స్థానాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాజ్‌వాద్ పార్టీ ప్రకటించింది. తమ రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరితే, మిగతా స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ వీలుండదని ఆ పార్టీ స్పష్టంచేసింది. తమ షరతును అంగీకరిస్తేనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రలో పాల్గొంటామని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ వాదీ పార్టీ సోమవారం స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకంపై పలుమార్లు చర్చలు జరిపామని, అనేక జాబితాలను కూడా మార్చుకున్నామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, ఆదివారం రాహుల్ యాత్ర ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ నుంచి ప్రారంభమైంది.

యాత్రలో ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే బాబుగంజ్ యాత్రలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్స్ ఇంచార్జ్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ వెల్లడించారు. రాహుల్ యాత్రలో అఖిలేష్‌యాదవ్ పాల్గొంటారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఇదిలా ఉండగా, బిజెపిని నిలువరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో ఇండియా కూటమి ఏర్పడింది. అయితే, సీట్ల సర్దుబాట్లు జరగక పోవడంతో పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ సొంతంగా పోటి చేస్తుందని పార్టీ అధ్యక్షురాలు, సిఎం మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే.

## అమెరికాలో కాల్పులు

### ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు




**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** ఇండియానా పోలీస్ నగరంలో వాఫెల్ హౌజ్ రెస్టారెంట్‌లో ఫైరింగ్ జరిగింది. ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో ఒకరు మృతిచెందగా మరో అయిదుగురు గాయపడ్డారు. ఆరుగురికి తూటా గాయాలుండగా ఏరియా ఆస్పత్రిలో ఓ మహిళ మృతిచెందినట్లు అధికారులు చెప్పారు. మరో మహిళ పరిస్థితి విషమంగా ఉందన్నారు. రెండు గ్రూపుల మధ్య జరిగిన గొడవల వల్లేఈ కాల్పులు చోటు చేసుకున్నాయని సాక్షులు చెపుతున్నారు. ఇప్పటివరకు పోలీసులు ఎవర్ని అరెస్టు చేయలేదు.

## 77 యేళ్లకు ఎగిరిన మువ్వన్నెల జెండా

### సంబరాలు చేసుకొంటున్న గ్రామస్థులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** స్వాతంత్ర్యం వచ్చి 77 యేళ్లు పూర్తయినా ఇంకా దేశంలో కొన్ని ప్రాంతాలు జనజీవన స్రవంతిలో కలవకుండా ఉన్నాయి. అందులో కొన్ని గిరిజన, ఆదివాసీ గూడాలు ఉండగా మరికొన్ని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జాతీయ జెండా ఎగరని ఒక ఊరిలో తాజాగా మువ్వన్నెల పతాకం ఎగిరింది. దీంతో ఆ గ్రామస్తులు ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారు. అయితే అది మావోయిస్టుల చెరలో ఉన్న గ్రామం కావడం గమనార్హం. చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోని పువర్తి గ్రామం ఇప్పుడు వార్తల్లో నిలిచింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ఆ పువర్తి గ్రామంలో జెండా ఎగిరింది. ఇది మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమైన ఈ పువర్తి మావోయిస్ట్ అగ్రనేత హిడ్మా స్వగ్రామం కావడం గమనార్హం. ఇక ఆ గ్రామంలో ప్రభుత్వానికి సమాంతరంగా మావోయిస్టులు ప్రభుత్వాన్ని నడిపేవారు. దీంతో ఆ ప్రాంతంలోకి వెళ్లాలంటేనే పోలీసులు వెనక్కి తగ్గేవారు. ఇక హిడ్మా కోసం పోలీసులు ఎన్నో ఆపరేషన్లు చేపట్టినా వాటి నుంచి తప్పించుకుని పోలీసులకు సవాల్ విసిరేవారు. ఈ క్రమంలోనే పువర్తి చుట్టుపక్కల పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తూ క్రమంగా ముందుకెళ్లిన భద్రతా బలగాలు చివరికి ఆ గ్రామంలోకి వెళ్లి అక్కడ జెండా ఎగురవేశాయి.

## యుపి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది: మోడీ

**లక్నో,ఫిబ్రవరి 19:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో యూపీలో పరిస్థితులు మారిపోయాయని పేర్కొన్నారు. ప్రధాని మోడీ యూపీ పర్యటనలో భాగంగా .. లక్నోలోని ఉత్తరప్రదేశ్ ఇన్వెస్టర్ సదస్సులో మోడీ పాల్గొన్నారు. గ్రౌండ్ బ్రేకింగ్ 4వ ఎడిషన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఎం మోడీ మాట్లాడారు. గడిచిన 7 ఏళ్లలో యూపీలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని అన్నారు. రెడ్ టేప్ సంస్కృతి పోయి.. రెడ్ కార్పెట్ సంస్కృతి వచ్చిందని చెప్పారు. యూపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ముందుకొస్తున్నాయని మోడీ తెలిపారు. భారత్‌లో అభివృద్ధిపై విదేశాల్లో చర్చ జరుగుతోందని అన్నారు. అన్ని వర్గాలు అభివృద్ధిచెందుతాయి. ఇది తమ గ్యారెంటీ అని మోడీ స్పష్టంచేశారు. అంతకు ముందు ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ పరిధిలోని ఐంచోడ కాంబోహ్‌లోని శ్రీకల్కి ధామ్ ఆలయానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు.

## శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో తగ్గిన భారత్ ర్యాంక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ ర్యాంకు పతనమైంది. గతేడాదితో పోలిస్తే ఒక్క స్థానం పతనమై 84వ ర్యాంకు నుంచి 85వ ర్యాంకుకు పడిపోయింది. ప్రఖ్యాత హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ 2024 నేడు విడుదలైంది. ఈ సూచీలో భారత్ ర్యాంకు పడిపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకంటే గతేడాది భారత్ పాస్‌పోర్టుతో 60 దేశాలకు వీసాతో పని లేకుండా వెళ్లే వీలుండేది. ఈ యేడాది ఆ సంఖ్య 62 దేశాలకు పెరిగినప్పటికీ, ర్యాంకింగ్స్‌లో భారత స్థానం పతనమైంది. భారత పర్యాటకులు వీసా లేకుండానే రావచ్చంటూ గత కొన్ని నెలల వ్యవధిలోనే ఇరాన్, మలేసియా, థాయ్‌లాండ్ దేశాలు కూడా ప్రకటించాయి. ఇక, హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2024 జాబితాలో ఫ్రాన్స్ నెంబర్‌వన్‌గా నిలిచింది. ఫ్రాన్స్ పాస్‌పోర్టు ఉంటే 194 దేశాలకు వీసా లేకుండానే వెళ్లొచ్చు. ఈ జాబితాలో జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ కూడా ఫైవరుసలో ఉన్నాయి.

అదే సమయంలో హెన్లీ పాస్ పోర్ట్ ఇండెక్స్ జాబితాలో పాకిస్తాన్ స్థానంలో ఎలాంటి మార్పు లేదు. గతేడాది పాకిస్తాన్ 106వ స్థానంలో ఉండగా, ఇప్పుడు అదే స్థానంలో ఉంది. మరో పొరుగుదేశం బంగ్లాదేశ్ 101 నుంచి 102వ ర్యాంకుకు పడిపోయింది. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ఇటీవల భారత్‌తో సై అంటే సై అంటున్న మాల్దీవులు హెన్లీ పాస్‌పోర్టు జాబితాలో 58వ ర్యాంకులో కొనసాగుతోంది. మాల్దీవుల పాస్‌పోర్టుతో 96 దేశాలకు వీసా లేకుండా నిరభ్యంతరంగా వెళ్లి రావచ్చు.

## చండీగఢ్ మేయర్ ఎన్నికపై 'సుప్రీం' సీరియస్!

**న్యూఢిల్లీ, పిబ్రవరి 19:** చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలను తారుమారు చేశారన్న కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్నందుకు చండీగఢ్ రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్‌ను ప్రాసిక్యూట్ చేయాలని పేర్కొంది. ఆయన్ను రేపు విచారణకు రావాలని తెలిపింది. అంతేకాక మేయర్ ఎన్నికలకు సంబంధించిన పత్రాలను రేపు సుప్రీంకోర్టుకు తీసుకురావాలని ఆదేశించింది. అందుకోసం ఒక జ్యుడిషియల్ అధికారిని నియమించానలి పంజాబ్, హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించింది. జ్యుడిషియల్ అధికారి, రికార్డులకు భద్రత కల్పించాలని తెలిపింది. రేపు మధ్యాహ్నం 2గంటలకు బ్యాలెట్ పేపర్లు, ఓట్ల లెక్కింపు మొత్తం వీడియో రికార్డింగ్‌ను పరిశీలిస్తామని పేర్కొంది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయయిన దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది. అయితే రిటర్నింగ్ అధికారిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి క్రాస్ ఎగ్జామినేషన్ చేయడం స్వతంత్ర భారత చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. చండీగఢ్ మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ అత్యన్నత న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. విచారణ సందర్భంగా సిజెఐ డివై చంద్రచూడ్, జెబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం అనిల్ మసీహ్‌ను పలు ప్రశ్నలు సంధించింది. నిజాయితీ సమాధానాలు చెప్పకుంటే తనపై విచారణ చేయిస్తామని హెచ్చరించింది. మేము వీడియో చూశాము, బ్యాలెట్ పేపర్లపై క్రాస్‌మార్కులు వేస్తూ కెమెరాను చూసి ఏం చేస్తున్నారు. ఎందుకు వేశారనని ప్రశ్నించింది. ఎనిమిది బ్యాలెట్ పత్రాలపై క్రాస్ మార్కులు వేసినట్లు అంగీకరించిన రిటర్నింగ్ అధికారి.. చెడిపోయిన బ్యాలెట్ పత్రాలను వేరుచేయవలసి ఉన్నందున అలా చేశానన్నారు. మీరు ఎందుకు బ్యాలెట్ పత్రాలు పాడు చేశారని సంతకం మాత్రమే చేయడమే మీబాధ్యత ఇతర గుర్తులు వేయవచ్చని నిబంధన ఎక్కడ ఉన్నదని ప్రశ్నించారు? అనంతరం చండీగఢ్ అడ్మినిస్టేషన్ తరఫున వాదిస్తున్న సొలిసియేటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతావైపు తిరిగి రిటర్నింగ్ అధికారి



నిల్ మసీహ్‌ను రేపు మళ్లీ ప్రాసిక్యూట్ చేయాలనఇస ఉంది. ఎన్నికల ప్రక్రియలో ఆయన జోక్యం కల్గింగించుకుంటున్నాడని సీజేఐ పేరొకన్నారు. తాజా ఎన్నికకలు నిర్వహించే బదులు కొత్త రిటర్నింగ్ అధికారితో ఓట్లను లెక్కించాలని తొలుత ప్రతిపాదించారు. బ్యాలెట్ పత్రాలను పరిశీలించిన తర్వాత ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-110

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 110 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,163కు చేరింది.

## సందేశ్ ఖాలీ కేసులో పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19:** సందేశ్ ఖాలీ కేసులో పశ్చిమ బెంగాల్ ఉన్నతాధికారులకు లోక్‌సభ సెక్రటేరియట్ ఇచ్చిన నోటీసులను సుప్రీం కోర్టు నిలిపివేసింది. బెంగాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన మేరకు కోర్టు దీనిపై స్టే ఇచ్చింది. పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం రేపుతున్న సందేశ్‌ఖాలీ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు పార్లమెంటరీ కమిటీ చేపట్టిన దర్యాప్తుపై సుప్రీం కోర్టు స్టే ఇచ్చింది. దీనిపై లోక్‌సభ సెక్రటేరియట్, కేంద్ర హోంశాఖకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. మహిళలపై రాజకీయ నాయకులు, గూండాలు లైంగిక వేదింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలతో సందేశ్‌ఖలీలో గత కొద్దిరోజులుగా ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల బాధితులను కలిసేందుకు వెళ్తుండగా చోటు చేసుకున్న ఘర్షణల్లో బెంగాల్ బిజెపి అధ్యక్షుడు. ఎంపి సుకాంత మంజుందార్ గాయపడ్డారు. దీంతో ఆయన లోక్‌సభ సచివాలయానికి ఫిర్యాదు చేశారు. ఈ



ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన లోక్‌సభ సెక్రటేరియట్ ప్రివిలేజెస్ కమిటీ..పశ్చిమ బెంగాల్ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర డిజిపి ఇతర ఉన్నతాధికారులకు నోటీసులు జారీచేసింది. సోమ వారం కమిటి ఎదుట హాజరుకావాలని ఆదేశించించింది. ఈ పిటిషన్‌పై నేడు దర్యాప్తు చేపట్టిన అత్యుత్తమ న్యాయస్థానం.. నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలంటూ లోక్‌సభ సెక్రటేరియట్, బిజెపి ఎంపి సుకాంత, కేంద్ర హోంశాఖకు నోటీసులు జారీ చేసింది.

## పాత్రికేయులపై దాడులు అమానుషం...

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి : పాత్రికేయ సంఘాల డిమాండ్



అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయులపై తరచూ జరుగుతున్న దాడులను అరికట్టాలని, అనంత పురంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే, అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకత్వంలో సోమ వారం ప్రదర్శన నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు మాట్లాడుతూ తరచూ జర్నలిస్టులపై దాడులు పాల్పడుతున్నారని కఠినమైన చట్టాలు తీసుకొచ్చి దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షిస్తే భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ఉంటాయని అన్నారు. అనంతపురం అమరావతిలో జరిగిన సంఘటన విచారకరమని తక్షణమే స్పందించి కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి దాడులు నిర్మూలించేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. అనంతరం దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ అదనపు ఎస్పీ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే చేసిన ఆందోళనకు ఏపీయూడబ్ల్యూఫ్ జిల్లా నాయకులు కాంతారావు మద్దతుగా పాల్గొన్నారు. ఈ ఆందోళన జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ వెంకట్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అవ్వ సీనియర్ పాత్రికేయులు మళ్ల అంజిబాబు భాస్కరరావు, ప్రసాదాచార్యులు, భాను, కొండలరావు, శశికుమార్, రమణాజీ, భీమిశెట్టి నూకేష్, కర్రి గంగాధర్, బొద్దపు కిరణ్, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీమాన్ తదితరులు ఉన్నారు.

## కొండరెడ్ల ఐకమత్యం సంక్షేమం కోసం పోరాడుదాం

### -కొండరెడ్ల సంఘం అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి

వి.ఆర్.పురం, జనవరి 19, ప్రభాతవార్త



స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు గడుస్తున్నా, ప్రభుత్వాలు, పాలకుల నిర్లక్ష్యానికి కొండరెడ్ల అభివృద్ధి, సంక్షేమం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అనే చందంగా దాపురించిందని, జాతి అభివృద్ధి, సంక్షేమం కోసం ఐకమత్యంతో కృషి చేద్దామని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి ఆ జాతి మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, విద్యార్థులు, పెద్దలకు పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని కొలాయిగొమ్ము గ్రామంలో ఆదివాసి కొండరెడ్ల సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం, పెద్దల వల్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. సభాస్థలి వద్ద ముందుగా పెద్దలు కృష్ణారెడ్డి సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి మాట్లాడారు. కొండరెడ్ల జాతి అస్తిత్వాన్ని కాపాడుకోవటం కోసం కొండరెడ్లు అందరు ఐక్యమవ్వాలని పిలుపుని ఇచ్చారు. కొండరెడ్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలన్నారు. గ్రామ గ్రామాన ఆదివాసి కొండరెడ్ల సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ కలకల రామిరెడ్డి, సూట్రు పోతిరెడ్డి, రెండు రాష్ట్రాల సమన్వయకర్త కదల రామిరెడ్డి, జిల్లా నాయకులు ముర్ల కనకారెడ్డి, సూట్రు రామారావురెడ్డి, ముర్ల జగపతిరెడ్డి, మండల నాయకులు కదల జనార్దన్ రెడ్డి, కదల గణేష్ రెడ్డి, సూట్రు మోహన్ రెడ్డి, ముర్ల నాగేశ్వ, అందెల లచ్చిరెడ్డి, బాబురావు రెడ్డి, కన్నయ్య రెడ్డి, కదల లక్ష్మ, పెచ్చెల పోతిరెడ్డి, పద్మ, కోట్ల శ్రీదేవి, కెచ్చెల పెంటారెడ్డి, అందెల శ్రీరామమూర్తిరెడ్డి, సూట్రు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ దక్షిణ మధ్యక్షేత్ర రాష్ట్రాల గిరిజన విద్యార్థుల ప్రముఖ్‌గా అంగనైని ఆనంద్

పాడేరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త



ఈనెల 18న జార్ఖండ్ రాష్ట్రంలో రాంచిలో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) గిరిజన విద్యార్థి విభాగం జాతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏబీవీపీ దక్షిణ మధ్యక్షేత్ర (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక) రాష్ట్రాల గిరిజన విద్యార్థుల ప్రముఖ్‌గా అంగనైని ఆనంద్ ఎన్నికయ్యారు. అంగనైని ఆనంద్ ప్రస్తుతం విజయనగరం సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ.ట్రైబల్ స్టడీస్ చదువుతున్నారు. అంగనైని ఆనంద్ మాట్లాడుతూ దక్షిణ మధ్య క్షేత్రంలో ఉన్న గిరిజన విద్యార్థుల విద్యా రంగ సమస్యపైన పోరాటం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలు పరిష్కరించే విధంగా పోరాటం చేస్తానని, నా మీద నమ్మకంతో ఏబీవీపీ దక్షిణ మధ్యక్షేత్ర గిరిజన విద్యార్థుల ప్రముఖ్‌గా బాధ్యత ఏబీవీపీ జాతీయ ఏబీవీపీ అఖిల భారత జనజాతి ప్రముఖ్ ప్రమోద్‌కి ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే అంగనైని ఆనంద్ ఏబీవీపీ నాయకులు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 42 ఫిర్యాదులు

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ ఆదేశాల మేరకు అడ్మిన్ ఏడీసీపీ ఎమ్మార్క్ రాజు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 42 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## డాగ్ స్క్వాడ్, పోలీస్ హ్యాపీ హోమ్స్ విభాగాలను ప్రారంభించిన సీపీ రవిశంకర్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



విశాఖ నగర పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సీపీ రవిశంకర్ చూపిస్తున్న చొరవకు ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్, సమక్షంలో నగర ఆర్మ్‌డ్ రిజర్వ్ అవరణలో పునర్నిర్మించిన డాగ్ స్క్వాడ్, పోలీస్ హ్యాపీ హోమ్స్‌లను ఆయా విభాగాల అధికారుల చేతుల మీదుగా తిరిగి ప్రారంభించారు. సీపీ రవి శంకర్ నగర పోలీసుశాఖకు చెందిన అన్ని విభాగాల భవనాలను సందర్శించిన విషయం విధితమే. అందులో భాగముగా నగర డాగ్ స్క్వాడ్ భవనాన్ని, పోలీస్ సిబ్బంది డార్మిటరీ మరింత ఆధునీకరించ వలసిన అవసరం గుర్తించారు. వెంటనే నిధులు విడుదల చేసి పూర్తిగా ఆధునీకరించారు. ఈ మేరకు సోమవారం ఆయన సమక్షంలో పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనాన్ని ఆర్.ఐ కే.రవికుమార్, పోలీస్ హ్యాపీ హోమ్స్‌ను ఆర్.ఐ పి.వెంకటేశం ప్రారంభించారు. జాయింట్ సీపీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి, డి.సి.పి-1 వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకటరత్నం, ఏడిసిపిలు ఎం.ఆర్.కే రాజు, ఎస్.వెంకటరావు, బి.నారాయణరావు, ఏసీపీలు, ఆర్.ఐలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలి


### ఇదే మన సంకల్పం : జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్

నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలోనే కాకుండా అన్ని మండలాల్లోని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటిపైన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని అందుకు ప్రతి కార్యకర్త కష్టపడాలని డిసిసి అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ నాయకత్వంలో నక్కపల్లి సమీపంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుళ్ళ పనిచేయాలని మన పీసీసీ అధ్యక్షురాలు నాయకత్వంలో పెను మార్పులు రానున్నాయని కాంగ్రెస్ పార్టీ వైపు అనేకమంది చూస్తున్నారని, భవిష్యత్తు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అని దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కష్టపడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను కలిసి వారి ఆహ్వానించేందుకు సిద్ధమవ్వాలని కోరారు. ప్రతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి షర్మిలమ్మ అడుగు పెట్టిన మరుక్షణమే వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో మన పార్టీకి ఊహించిన విధంగా విజయం సాధించబోతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు గోవిందు, ప్రగడ చక్రం, చింతకాయల సింహాద్రితో పాటు పలువురు నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...



నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కొద్ది రోజుల క్రితం తిమ్మాపురం గ్రామానికి చెందిన తోట నానాజీ అనారోగ్యం కారణంగా అకాలమరణం చెందడంతో వారి కుటుంబానికి శానాపతి బాబురావు మాష్టారు ఆధ్వర్యంలో జనసేన చేయూత కార్యక్రమం ద్వారా 25,000 ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం కుటుంబ సభ్యులు అందజేశారు. సోమవారం తిమ్మాపురం జనసేన పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల గణేష్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగలపూడి నానాజీ, పేరెడ్డి శ్రీనివాస్, శ్రీ విద్యా శ్రీనివాస్, గుర్రం ధన, పిల్లి నాగేష్, యర్రా మాధవ, శానాపతి లోవరాజు, శానాపతి రామ్ కుమార్, టేకు చందు, పవన్, శానాపతి శ్రీను పాల్గొన్నారు.

## గీతంలో ఛత్రపతి శివాజీ 394 జయంతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ 394వ జయంతి సోమ వారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. భారతీయతను దేశభక్తిని నిండుగా కలిగి ఉండి నాయకత్వ లక్షణాలతో మొఘల్ దాడుల నుంచి మరాఠా ప్రాంతాన్ని రక్షించుకోవడంలో అసమాన పోరాట పటిమను శివాజీ కనబరిచాడని శివాజీ చిరస్మరణీయుడని గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం పేర్కొన్నారు. గీతం ఆవరణలోని శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. దేశభక్తి విజయ సాధనపై పోరాట పటిమను విద్యార్థులు చత్రపతి శివాజీ నుంచి స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో గీతం ప్రొ వైస్ ఛాన్ ్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ కె నాగేంద్ర కుమార్, గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరీష, వివిధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్‌లో గీతం విద్యార్థుల ప్రతిభ

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



ఇటీవల దేశ రాజధాని న్యూఢిల్లీలో వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్‌బాక్సింగ్ ఆర్గనైజేషన్ (వాకో) ఆధ్వర్యంలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అష్టా టి సుభాష్‌కిషోర్ ప్రతిభ కనబరిచి క్యాంస పతకాలను సాధించారని క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ యు విజయకుమార్ తెలిపారు. గీతంలో ఇంజనీరింగ్నఉ అభ్యసిస్తున్న ఈ ఇద్దరు విద్యార్థులు జాతీయ పోటీలలో ప్రతిభ కనబరచడం ద్వారా అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు సహితం అర్హత సాధించారని ఆయన పేర్కొన్నారు. కాగా విద్యార్థుల ప్రతిభను వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసట దయానందసిద్ధవట్టం గీతం రిజిస్ట్రార్ డి గుణశేఖరన్ తదితరులు అభినందించారు.

## కృష్ణ కళాశాలలో ఉన్నత విద్యలో విలువలపై సదస్సు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

డాక్టర వి ఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత భారత్ అభియాన్ రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఉన్నత విద్యలో విలువలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈసదస్సు ని ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు సమకాలీన అంశాలపై అవగాహన సాధించి విద్యార్థులు పోట ఈపరీక్షలో విజేతలగా నిలవాలని కోరారు. ముఖ్యవక్తంగా హాజరైన ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రెక్టార్ ఫర్ పాలసీ స్టడీస్ అధ్యక్షులు ఆచార్య అయ్య ప్రసన్నకుమార్ మాట్లా డుతూ విద్యార్థులు జ్ఞానార్జన నైపుణ్యాల పెంపుతో పాటు విలువలను పాటిస్తూ భారతదేశాన్ని విశ్వశక్తి గా చేయ్యాలని కోరారు ఈకార్యక్రమంలో ఉన్నత భారత్ అభియాన్ సమన్వయకర్త డాక్టర్ ఎస్ వి రామరావు, రాజనీతి శాస్త్ర విభాగాదిపతి డాక్టర ధనలక్ష్మి, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రవిబాబు, అకడమిక్ సమన్వ యకర్త డా. డిశ్రావణ్‌కుమార్, సంస్కృత విభాగాధిపతి డా. పోలా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## 21న ఏయూలో మాతృభాషపై అంతర్జాతీయ సదస్సు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం సమైక్య భారతి, ఆంధ్రా భవన్ ప్రైమరీ సెకండరీ స్కూల్ ఖర్గపూర్‌లో పశ్చిమ బెంగాల్ సంయుక్త నిర్వహణలో ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురుష్కరించుకొని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం తెలుగు బూషా విశిష్టత అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు సంచాలకులు తెలుగు శాఖాధిపతి అచార్య జర్రా అప్పారావు సదస్సు సమన్వయకర్త డా బూసి వెంకటస్వామి తెలిపారు. ప్రపంచ వా ్యప్తంగా మాతృభాషలు మృతభాషలుగా మారితే ఆ జాతి సంస్కృతి సంప్రదాయాలు వినాశనం అవుతాయని వాటిని కాపాడుకావాల్సిన బాద్యత రపతి ఒక్కరిపై ఉందనే దృక్పథంతో ఈసదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏయూ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి విశిష్ట అతిథిగా ఆర్ట్సు కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు గౌరవ అతిథిగా యు కెనుంచి సీనియర్ జర్నలిస్టు టి నాగభూషణరావు ప్రత్యేక అతిధులుగా ఆంధ్రభవన్ ఖర్గపూర్ ,నుంచి కర్రి తారకేశ్వరరావు, సిద్ధపురెడ్డి సూర్యప్రకాష్‌రావు, పాల్గొన్నారని తెలిపారు. హైదరాబాద్ రచన జర ్నలిజం కళాశాల ప్రిన్సిపాల్ కేవూరు ఉమమహేశ్వరరావు ప్రత్యేక అతిధులుగా ఉత్తర అమెరికా తెలుగు సమితి బోర్ ్డ ఆఫ్ డైరెక్ ్టర్ కొండపు సుధారాణి ఆంధ్రయువజన సంఘం కార్యదర్శి పి కన్నయ్య హాజరవుతారని పేర్కొన్నారు. సభలో ఇళ్ల మురళీధర్ రచించిన అర్థనూట పదహారు త్రిశతి 25 ప్రదర్శనలు అనే మూడు గ్రంధాలు మల్లిపురం జగదీష్ రచించిన మనె ్నం ముచ్చట్లు గ్రంధాల అవిష్కరణ జరుగుతుందని వీటితో పాటు ఆరు సదస్సులు జరుగుతాయని ఆయా సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాలు కళాశాలలనుంచి ఆచార్యులు పరిశోధక విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని పత్ర సమర్పణ చేయనున్నట్లు సోమవారం ప్రకటనలో తెలియజేశారు.

## కలెక్టరేట్‌లో జగనన్న చెబుదాం



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం కార్యక్రమం సోమవారం ఉదయం విశాఖ పట్టణం కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగస్వాములై జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ డిఎల్డిఒ ఆర్ పూర్ణిమా దేవి జీవీఎంసీ ,పోలీష్ అధికారులు కార్యక్రమానికి హాజరైన వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎరుకమాంబ అమ్మవారికి జలాభిషేకం

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



దొండపర్తిలోని శ్రీఎరుకమాంబ అమ్మవారికి సోమవారం సాయంత్రం జలాభిషేకం నిర్వహించారు. మంగళవారం భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు సందర్భంగా శ్రీ అమ్మవారికి వేద మంత్రాలు మంగళవాయిద్యాల మధ్య జలాభిషేకాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు స్థానిక కార్పొరేటర్ లీలావతి తో పాటు ధర్మకర్తల మండల చైర్మన్ నీలాపు సర్వేశ్వరరెడ్డి ధర్మకర్తల ఆలయ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ జీవీ రమాబాయి ప్రధానర్చకులు శ్రీనివాసరావు ఈకార్యక్రమంలో పాల్గొ న్నారు .ఈకార్యక్రమంలో పాల్గొన్నారు భీష్మ ఏకాదశి సందర్భంగా మంగళవారం శ్రీ అమ్మవారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు ఏకాహం కార్యక్రమాన్ని ఉదయం 6నుంచి బుధవారం ఉదయం 6వరకు నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈఓ జీవీ రమాబాయి తెలిపారు.

## ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డిని కలిసిన రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా



జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ ఎయుకు రెండోసారి ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్‌రెడ్డి వైస్‌చాన్సలర్‌గా పదవీ భాధ్యతలు చేపట్టిన సందర్భంను పురస్కరించుకుని ఆంధ్రా యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఎయు ప్రసాదరెడ్డిని సోమవారం ఉదయం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



**వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ భూసేకరణలో ఢీ-ఫారం భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ డిఎల్ పురంలో జరిగిన గ్రామ సభలో అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## ఉత్తరాంధ్ర ఊపు అదిరిపోయింది

### ఉత్తరాంధ్రలో 9 రోజులుగా తిరుగుతున్నా... ఇది నా 28వ సభ -నాకు ఇప్పుడు ఒకటే అర్థమైంది -గత 4 ఏళ్ల 10 నెలలుగా ఉత్తరాంధ్ర ప్రజలతో జగన్ ఆడుకున్నారు -అదే ఉత్తరాంధ్ర ప్రజలు రెండు నెలల్లో జగన్‌ను ఆడుకోబోతున్నారు..

అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

పోరాటాల, పౌరుషాల గడ్డ ఉత్తరాంధ్ర. పక్కనున్న విశాఖను సిటీ ఆఫ్ డెస్టినీ అంటారు. చంద్రబాబు హయాంలో జాబ్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా ఉన్న విశాఖను జగన్ గంజాయి కేపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చాడని నారా లోకేష్ ఆరోపించారు. నాడు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వారానికొక పరిశ్రమ వచ్చేది.. ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. కానీ జగన్ వచ్చాక ఉత్తరాంధ్రలో రోజుకో మర్డర్, కిడ్నాప్, కబ్జాలు జరుగుతన్నాయని వాళ్ల పార్టీకి చెందిన సొంత ఎంపీ కుటుంబమే కిడ్నాప్‌కు గురైంది.. ఇక మన పరిస్థితి ఏంటి.? వాళ్ల భూ దందాలకు వ్యతిరేకంగా పోరాడిన ఎమ్మార్వో రమణయ్యను కిరాతకంగా చంపారని ఇలాంటి భయానక పరిస్థితుల్లో విశాఖ ప్రజలు బతుకుతున్నారన్నారు. సిద్ధం అని జగన్ పదే పదే అంటున్నారు. సిద్ధం అంటూ గంతులేసుకుంటూ రాప్తాడు వెళ్లాడని కానీ ఆ సభలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా లేమని చెప్పారన్నారు. అక్కడ ఖాళీ కుర్చీలు ఫోటో తీసిన విలేఖరిని చితకబాదారు. సీఎం హోదాలో మాట్లాడుతుంటే ఎవరన్నా చేసిన మంచి పనులు చెప్పుకుంటారు. కానీ పొడిచింది ఏమీ లేక జగన్ వందసార్లు చంద్రబాబు జపం చేశాడని అన్నారు. జగన్‌కి కలలో కూడా చంద్రబాబు వస్తారేమో ఆ సభలో కొన్ని డైలాగులు వేశాడు సైకిల్, గాజుగ్లాసు, ఫ్యాన్ గురించి మాట్లాడారు. రెక్కలు విరిగిన ఫ్యాన్‌ను మనం చెత్తబుట్టలో వేస్తామని ఈ 4 ఏళ్ల 10 నెలలు ఫ్యాన్ దేనికి పనికొచ్చింది? రైతుల ఆత్మహత్యలకు మాత్రమే పనికొచ్చింది. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3 స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2 స్థానంలో ఉందన్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యకు పనికొచ్చింది ఆ ఫ్యాన్. అధికారంలోకి వచ్చాక 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నాడు. యేటా డీఎస్సీ అన్నారు. యేటా 6,500 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తామని చెప్పాడు చేయలేదన్నారు. తల్లిదండ్రులు లక్షల్లో ఖర్చు పెట్టి చదివించారు. అయినా ఉద్యోగాలు లేక ఫ్యాన్ కు ఉరేసుకుని చనిపోతున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులు కూడా ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోతున్న పరిస్థితి. కొత్త ఇసుక విధానం తెస్తానని చెప్పి ఇసుక లేకుండా చేశాడు. నాడు రూ.1000కి దొరికే ఇసుకను నేడు రూ.5వేలు చేశారని దీంతో కార్పెంటర్, పెయింటర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్‌లు కూడా ఉపాధి కోల్పోయారు. చేనేత కార్మికులు, చిన్నచిన్న కాంట్రాక్టర్లను కాడా మోసం చేయడంతో ఉరేసుకున్నారన్నారు. గత 4 ఏళ్ల 10 నెలలుగా 35 వేలమంది ఈ ప్రభుత్వ వేధింపులతో ఫ్యాన్‌కు ఉరేసుకున్నారని చోడవరం ప్రజలే కాదు.. 5 కోట్ల ఆంధ్రులకు పిలుపునిస్తున్నారు.. ఎన్నికలకు ఇక 2నెలలే ఉంది..ఆ ఫ్యాన్‌ను పీకి చెత్తబుట్టలో వేయాలన్నారు. పేదలు, పెత్తందారకుల యుద్ధం అంటున్నాడు. జగన్ అత్యంత ధనవంతుడు. అందుకే సైకిల్, గాజుగ్లాస్ విలువ తెలియదు. సైకిల్ పేదవాడికి చైతన్య రథం. గాజుగ్లాసులో మనం టీ తాగుతాం..కడుక్కుని దాచుకుంటాం. జగన్ వెండి గ్లాసులో టీ తాగుతాడునుకుంటా అందుకే వాటి విలువ తెలియదు. సిద్ధం సభలో బారీ డైలాగులు చెప్పాడు..అభివృద్ధి, సంక్షేమం అంటూ సవాల్ విసిరాడు. నేను 3,132 కి.మీ పాదయాత్ర చేశాను. ఈ పాదయాత్రలో టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ముందు సెల్ఫీ దిగి.. చర్చించేందుంకు సిద్ధమని సవాల్ చేశా.. కానీ స్పందన రాలేదు. సభలో 3వ వింత జరిగింది.. సభ మంచి ఎండలో జరిగింది. అక్కడి వైసీపీ కార్యకర్తలను జగన్ ఫోన్ తీసి టార్చ్ లైట్ లైట్ వేయండని చెప్పారు. వారికి కూడా అర్థం కాలేదు.. ఒకడి మోహం ఒకడు చూసుకున్నారు. అప్పుడు వాళ్లు జగన్‌కు రేయి చీకటి ఉందా లేక చిప్ దొబ్బిందా అని అనుకున్నారు. రాత్రి మాట్లాడాల్సిన స్క్రిప్ట్ పగలు మాట్లాడాడు. ఏం హామీలిస్తున్నామో ఏం మాట్లాడుతున్నామో తెలియని వ్యక్తి సైకో. నవరత్నాలు అని నవ మోసాలు చేస్తున్నాడు. ఎన్నికల ముందు జలయజ్ఞం పేరుతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తానని చెప్పాడు. కనీసం పిల్ల కాల్వ కూడా తవ్వలేదు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేశాకే ఓట్లు అడుగుతా అన్నాడు.. ఇప్పుడు ప్రభుత్వమే బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ బ్రాండ్లు తెచ్చి ఉద్యోగులతో మందు అమ్మిస్తోంది. రోజుకు లక్ష చొప్పున అమ్మాలని టార్గెట్ పెడుతున్నారు..లేదంటే ఉద్యోగాలు పీకేస్తామని బెదిరిస్తున్నారన్నారు. రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని చెప్పాడు.. ఇప్పుడు అది కూడా అనారోగ్య శ్రీ అయింది. ఆసుపత్రులకు బకాయిలు ఇవ్వలేదు. అందరికీ అమ్మఒడి అన్నాడు..ఇవ్వలేద. 30 లక్షల ఇళ్లు కడతానని చెప్పాడు..కనీసం 3 వేల ఇళ్లు కూడా కట్టలేదు. 45 ఏళ్లు నిండిన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ అన్నాడు.. అవీ లేదు. ఆసరా చేయూత కింద రూ.10 ఇచ్చి రూ.100 లాగుతున్నాడు. ఆటోవాళ్లకు రూ.10 వేలు వేసి రూ.20 వేలు ఫైన్ల రూపంలో లాగుతున్నాడు. ఫీజు రీయింబర్స్ మెంట్... మార్క్ లిస్ట్ కావాలన్నా..సర్టిఫికేట్స్ కావాలన్నా మీరే డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. టీడీపీ వచ్చాక పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం తెస్తాం. మీరు చేయాల్సింది కేవలం పిల్లలను బడికి పంపడమే. రైతులకు నాణ్యమైన విద్యుత్ 9గం.లు అని నాలుగు గంటలే ఇస్తున్నారు. నాణ్యమైన విద్యుత్ లేక మోటార్లు కూడా కాలిపోతున్నాయి. అందుకే ఈ నవరత్నాలుపై చర్చించుందకు నేను సిధం.. నువ్వు సిద్ధమా జగన్? ఈ మధ్య వైనాట్ 175 అంటున్నాడు. నేను అడుగుతున్నా... వైనాట్ విశాఖ స్టీల్ ప్లాంట్? వైనాట్ పోలవరం..వైనాట్ జాబ్ కేలండర్, వైనా డీఎస్సీ, వైనాట్ గ్రూప్-1, 2, వైనాట్ సంపూర్ణ మద్య నిషేధం.? సభకు వస్తుంటే ఒక ఫోటో చూశాను.. నువ్వే మా నమ్మకం అని పెట్టకున్నాడు. సొంత చెల్లి, తల్లి నిన్ను నమ్మకపోతే మేము ఎలా నమ్మాలి? సునీత రెడ్డి, షర్మిల వారికి భద్రత లేదని కేంద్రానికి లేఖ రాశారు. మైక్ పట్టుకుని సిద్ధం అని మరో ఫోటో పెట్టుకున్నాడు.. సొంత చెల్లి కూడా గద్దె నిన్ను దించేందుకు సిద్ధం. చొక్కా మడత పెట్టాలని చెబుతున్నాడు...రెండు నెలలు ఓపిక పడితే నీ కుర్చీ మడతపెట్టే బాధ్యత ఆంధ్రులు తీసుకుంటారు. జగన్ కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్. ఆయనకు రెండు బటన్లు ఉంటాయి. బల్లపైనున్న బులుగు బటన్ నొక్కి రూ.10 వేస్తాడు.. బల్లకింద ఉన్న ఎర్రబటన్ నొక్కి వెంటనే రూ.100 లాగేస్తాడు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచాడు. పెట్రోల్, డీజల్, గ్యాస్, ఇంటిపన్నులు పెంచాడు.. మద్యం ధరలు కూడా పెంచి జనాన్ని బాదుతున్నాడు. పీల్చేగాలికి కూడా పన్ను వేస్తాడు ఈ సైకో జగన్. వాలంటీర్లను పంపి ఇళ్లకు వచ్చి టీడీపీ వస్తే సంక్షేమ పథకాలు తొలగిస్తారని చెబుతున్నారు. దేశానికే సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రెండు రూపాయలకే కిలోబియ్యం, రూ.50లకే హార్స్ పవన్ విద్యుత్ అందించారు. చంద్రబాబు వచ్చాక డ్వాక్రా సంఘాలు, ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, అన్నదాత సుఖీభవ, బీమా లాంటి 100 సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. జగన్ కటింగ్ మాస్టర్ కూడా... అన్నా క్యాంటీన్, పెళ్లి కానుక, పండుగ కానుక ఇలా 100 సంక్షేమ పథకాలు రద్దు చేశాడని ప్రజలు పడే కష్టాలు చూసే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సూపర్-6 పథకాలను ప్రకటించాం. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తాం. యేటా జాబ్ కేలండర్ విడుదల చేస్తాం. ఉద్యోగాలు వచ్చేదాకా నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తాం. చదువుకునే ప్రతిబిడ్డకు యేటా రూ.15 వేలు ఇస్తాం...కుటుంబంలో ఎంతమంది బిడ్డలున్నా ఇస్తాం. 18-59 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు నెలకు రూ.1500, యేటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించే హక్కు కూడా మహిళలకు కల్పించబోతున్నాం. 3 రాజధానులపేరుతో 3 ముక్కలాట ఆడుతున్నాడు. కోడిగుడ్డు మంత్రి ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదు. ఆయన మొహం చూసి ఉన్న పరిశ్రమలు కూడా బైబై అని ఏపీ నుంచి పారిపోయాయి. విశాఖ ఉక్కు...ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్దలు పోరాడి స్టీల్ ప్లాంట్ సాధించారు. కానీ ఈ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేసేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడు. ఏపీ పేపర్‌లో రాలేదు కానీ....నేడు హైదరాబాద్ పేపర్లో విశాఖ ఉక్కు భూములను అమ్మకానికి పెట్టారని కథనం వచ్చింది. ఉక్కు ఫ్యార్టీని ప్రైవేట్ పరం కానివ్వకుండా చేసే బాధ్యత టీడీపీ, జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఏపీ ప్రభుత్వమే ఫ్యాక్టరీని కొనుగోలు చేస్తుంది. పాదయాత్రలో ఉమ్మడి విశాకకు జగన్ 50 హామీలు ఇచ్చాడు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామన్నాడు.. చేయలేదు. విశాఖ మెట్రో ప్రాజెక్టు పూర్తిచేస్తానని చేయలేదు. మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తానని చెప్పాడు..ఇక్కడ ఉన్న షుగర్ ఫ్యాక్టరీని కూడా మూతేసిన పరిస్థితి వచ్చింది. 8 లక్షల ఎకరాలకు అదనంగా సాగు నీరు అందిస్తాని చెప్పాడు..ఒక్క ఎకరాలకు కూడా అందించలేదు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలిస్తానన్నాడు.. ఒక్క ఉద్యోగం కూడా రాలేదు. రాజధాని పేరుతో భూ దందాలు చేస్తున్నాడు. మీ ఆస్తులు కూడా కొట్టేయనడానికి వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఉన్న వీసీ ప్రసాద్ రెడ్డి 1400 పీ.హెచ్.డీ పోస్టులను కూడా అమ్ముకున్నారు. ఆయనపై విచారణ వేసి చట్టపరంగా చర్యలు తసుకుంటాం. చోడవరం అద్భుతమైన నియోజకవర్గం..టీడీపీకి కంచుకోట. ఏజన్సీ ప్రాంతానికి ముఖద్వారం. గోవాడ షుగర్ ఫ్యాక్టరీతో పాటు విఘ్నేశ్వర స్వామి ఉన్న పుణ్యభూమి ఈ చోడవరం. టీడీపీ హయాంలో రూ.12 వందల కోట్లతో అభివృద్ధి చేశాం. నాడు పరిశ్రమలు కూడా తెచ్చి స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చాం. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఈ నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 500కి.మీ సీసీరోడ్లు వేశాం. అంగన్వాడీ, పంచాయతీ, బీటీరోడ్లు, సాగునీటి ప్రాజెక్టులతో పాటు రైతులకు రూ.100 కోట్ల రుణమాఫీ కూడా చేశాం. కానీ మీరు పాలిచ్చే ఆవును కాదని...దున్నపోతును తెచ్చుకున్నారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ... పేరులోనే ధర్మశ్రీ ఉన్నా చేసేవన్నీ అధర్మాలే. ఇంట్లో పెళ్లిళ్లు కూడా అవినీతి సొమ్ముతోనే చేశాడు. మైనింగ్ కంపెనీ వారిని బెదిరించి కొన్నాడు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ట్రక్కు ఇసుక రూ.1000 వచ్చేది..కానీ ఇప్పుడు రూ.5000 అయింది. ఇందులో రూ.4000 లు మంత్రి, సీఎంకు కూడా వాటా వెళ్తోంది. పోస్టింగ్ వేయాలన్నా ధర్మశ్రీకి డబ్బులు ఇవ్వాల్సిందే. సెంటు స్థలాల్లో కూడా కుంభకోణానికి పాల్పడి రూ.50కోట్లు సంపాదించాడు. టపాసులు తయారు చేసేవాళ్ల దగ్గర కూడా డబ్బులు వసూలు చేశాడు. టీడీపీ-జనసేన బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి.. ఇచ్చిన హామీలు అమలు చేసే బాధ్యత నాది. ఇక్కడ రోడ్లపై వారం తిరిగితే ఆసుపత్రులకు వెళ్లాల్సిందే. రోడ్లన్నీ బాగు చేసే బాధ్యత నాది. గ్రోయిన్లు కట్టి రైతులకు సాగునీరు అందిస్తాం. పవన్ కళ్యాణ్ చెరుకు రైతులకు అదనంగా డబ్బులు ఇస్తామని చెప్పారు..ఆయన ఇచ్చిన హామీ కూడా టీడీపీ ఇచ్చినట్లే. గోవాడ షుగర్ ఫ్యాక్టరీనీ కాపాడతాం. అవసరమైతే రూ.100 కోట్లు కేటాయించి ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. ఉత్తరాంధ్ర జీవనాడి సుజల స్రవంతి పథకం..దానిద్వారా 8లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు నాడు చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. వాటిని కూడా ఈ ప్రభుత్వం నిలిపేసింది..అధికారంలోకి రాగానే యుద్ధప్రాతిపదికను పూర్తి చేస్తాం. కళ్యాణపు లోవ మినీ రిజర్వాయర్ కూడా పూర్తి చేస్తాం. చాకిపల్లి బ్రిడ్జ్ కూడా నిర్మిస్తాం. గొట్టివాడ, వలబొబ్బు బ్రిడ్జిలు కూడా పూర్తి చేస్తాం. టీడీపీ బలం కార్యకర్తలే. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నారు. పసుపు జెండా చూస్తేనే మనకు నూతన ఉత్సాహం వస్తుంది. కార్యకర్తలను ఆదుకునేది పార్టీ టీడీపీ. ప్రమాదంలో చనిపోతే రూ.2 లక్షల బీమా ఇస్తున్నాం. నాకు అక్కాతమ్ముడు, అన్నాచెల్లి లేరు...ఎన్టీఆర్ 60 లక్షల కుటుంబ సభ్యులను ఇచ్చారు. వైసీపీ కార్యర్తలకు బూమ్ బూమ్, ఆంధ్రాగోల్డ్ కావాలి...కానీ మనకు చంద్రబాబు రా..కదలిరా అని పిలుపు ఇస్తే చాలు... పరుగెత్తుకెళ్లే ఉత్సాహం వస్తుంది. ఈ ప్రభుత్వం వచ్చాక మన వాళ్లపై కేసులు పెట్టి వేధించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారుల పేర్లు, వైసీపీ నేతల పేర్లు ఎర్రబుక్ లో ఉన్నాయి. 15 ఏళ్లు సీఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పనిచేశారు. ఆయన్ను 53 రోజులు అక్రమంగా జైల్లో పెట్టారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ నాకు ఫోన్ చేసి ధైర్యంగా ముందుకు నడవాలని చెప్పారు. నేను ఏనాడూ తప్పు చేయలేదు. చోడవరంలో ఉన్నా..నేను తప్పు చేస్తే ప్రజలముందు చెప్పి నన్ను అరెస్టు చేయండి. టీడీపీ-జనసేన కలిసి సైకోను తరిమికొట్టాలి. రూ.5లు కొడితే పనికి మాలిన పోస్టులు పేటియం బ్యాచ్ పెడుతుంది..వాటిని నమ్మకండి. మనం ఒకటే నినాదంతో ఉండాలి.. హలో ఏపీ..బైబై వైసీపీ. దీనికి టీడీపీ, జనసేన కార్యకర్తలు అందరూ కట్టుబడి ఉండాలన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 20 ఫిబ్రవరి, 2024




# అభివృద్ధి పై చర్చకు సిద్ధం వైసీపీ సిద్ధమా..?



## గండి బాబ్జి మండిపాటు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి సవాల్ చేశారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వయస్సుకు గౌరవం మిగతా 8లో

# శిక్షణ పొంది అత్యున్నత ఉద్యోగాల్లో స్థిరపడిన వారితో విజయవాడలో అపూర్వ సమ్మేళనం




8లో

# బూతులు మాట్లాడే రాజకీయ నాయకులకు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పండి

అసెంబ్లీ, పార్లమెంట్‌లలో అపహాస్య పనులు చేస్తున్నారు.. వాటిని చూడకుండా ప్రశాంతంగా ఉండాలి -రాజకీయ నాయకులు స్థాయి మరిచి చౌకబారు మాటలు మాట్లాడకూడదు -చదువు ఎంత ముఖ్యమో సంస్కారం కూడా అంతే ముఖ్యం -మాతృభాష కళ్ళు లాంటిది.. పరాయి భాష కళ్లద్దాలు -గూగుల్ గురువుని మించింది కాదు




8లో



# మరోసారి భీమిలీకి అవంతే

## ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు -ప్రజల గుండెల్లో ముత్తంశెట్టి శ్రీనివాస్‌కు సుస్థిర స్థానం

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

తన రాజకీయ ప్రస్థానం తొలితగా భీమిలీ నుంచి ప్రజారాజ్యం పార్టీతో ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రజల్లో నిత్యం తిరుగుతూ ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పని చేశారు. అంతేకాక భీమిలీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేశారు.రాజకీయ అరంగేట్రం నుంచి నేటి వరకూ ఎక్కడా ఎలాంటి అవినీతికి మచ్చుకైనా తావులేకుండా ఒక రాజకీయ నాయకుడు ఏ విధంగా పాలించాలని అన్నదానికి మిగతా ప్రజా ప్రతినిధులకు ఒక దిక్సూచి అయ్యారు. ఆయన మంచితనం నిజాయితీ సేవలు గుర్తించి ఆయన్ని అనకాపల్లి పార్లమెంటు సభ్యులుగా వెళ్లిన తరువాత అవంతిపై ఉన్న ప్రత్యేక అభిమానం అవంతి అయితే భీమిలీ అభివృద్ధి పథంలో నడుస్తుందనే ధృఢమైన ఆలోచనలతో మరల అవంతి లాంటి నాయకుడు మాకు కావాలని రెండవసారి ఇదే భీమిలీ ప్రజలు కోరుకున్నారు. కోరుకున్న రీతిలో కరోనా లాంటి భయంకరమైన విపత్తులో కూడా ప్రతీ క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడం వలన అవంతిపై మంచి అభిప్రాయం ఏర్పడడం జరిగింది.గడప మిగతా 8లో

# పరిపాలన రాజధానిపేరుతో భూములు కొట్టేస్తున్నారు

టిడ్కో ఇళ్లు పేదలకు ఇచ్చి ఉంటే ప్రతీ కుటుంబం ఆనందంగా ఉండేది -స్టీల్ ప్లాంట్‌ను ఆ కంపెనీ భూములను రక్షిస్తాం -ఆర్టీసి బస్సుల్లో తెలుగు మహిళలకు ఉచిత ప్రయాణం -ప్రతీ ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు





8లో



# రాప్తాడు సిద్ధం సభ విజయవంతం

## సీమలో జన సముద్రం : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద ప్రజా సభగా రాప్తాడు సిద్ధం సభ నిలిచిందని రాజ్యసభ భ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటనను విడుదల చేశారు సీఎం జగన్మోహన్‌రెడ్డి బయటకు వస్తే జన ప్రభంజనమేనని ప్రజలకు మిగతా 8లో

# నియోజకవర్గ ప్రజలకోసం రెడ్డి శాంతమ్మ సాధించిన విజయం ఇది

## డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు



8లో

# ఒక ఎంపీ, నాలుగు అసెంబ్లీ స్థానాలకు జనసేన సై

## విశాఖ ఉమ్మడి జిల్లాలో నాలుగు స్థానాలకు సమన్వయకర్తలు నియామకం -అనకాపల్లి లోక్‌సభ నుంచి నాగబాబు పోటీ! -కొణతాలకు మొండిచేయి



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ ఉమ్మడి జిల్లాలో ఒక ఎంపీ, నాలుగు అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలని జనసేన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జనసేన అగ్రనేత పవన్ కళ్యాణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలపై పవన్ కళ్యాణ్ పార్టీ నాయకులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అనకాపల్లి లోక్‌సభతోపాటు, విశాఖ ఉమ్మడి జిల్లాలో భీమిలి, గాజువాక, పెందుర్తి, యలమంచలి అసెంబ్లీ స్థానాలలో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ఇందులో భాగంగా అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నాగబాబును ప్రకటించారు. అంతేకాకుండా ఆ స్థానం నుంచి నాగబాబు పోటీ చేయనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా భీమిలి సమన్వయకర్తగా మిగతా 8లో

# జాలరి పేటలో పర్యటించి నాగరాజు, నూకమ్మ ఇంట్లో పంక్తి భోజనం

## విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



8లో

# మిలాన్ కార్యక్రమం ఏర్పాట్లను నిరంతరం పరిశీలించండి

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



8లో

# ఉత్తరాంధ్ర ఊపు అదిరిపోయింది

## చోడవరం శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



6లో

# వైభవంగా శ్రీ విజయదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట

## అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం



8లో

# వైసీపీ నేత బెహరా పై ఎస్సీ, ఎస్టీ కేసు



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

వైసీపీ సీనియర్ నేత జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు పై గోపాలపట్నం పోలీసులు ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వ స్థలాన్ని ఓ మహిళ అక్రమణ అక్రమించడమే కాకుండా మొక్కలు నాటింది రోడ్డును తవ్వుతున్న సమయంలో గ్రామా భ్యుధయ సంఘం సభ్యులు ఆమె ఫోటోల్ని తీసి గ్రూపుల్లో పెట్టారన్నది ఆమె వాదన తాజాగా కూడా రోడ్డు వేస్తే రోడ్డు పక్కన మొక్కలు నాటడంపై వివిధ గ్రూపుల్లో పెట్టారన్నది మరో అభియోగం అయితే తన అనుమతి లేకుండా తన ఫోటోల్ని వైరల్ చేస్తున్నారంటూ బాధితురాలు పోలీసు లకు ఫిర్యాదు చేయడం ఎస్టీ ఎస్సీ కేసు నమోదు చేయడం జరిగింది. అధికారుల సమక్షంలోనే మిగతా 8లో

# ప్రజల వద్దకు నేరుగా పాలన అందించే మానసపుత్రిక పుత్రులు వాలంటీర్లు

## భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి



8లో

## అభివృద్ధి పై చర్చకు సిద్ధం వైసీపీ సిద్ధమా..?

7వ పేజీ తరువాయి..

ఇవ్వకుండా మా నాయకుడు చంద్రబాబుపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు రాగలరా అని సవాల్ చేశారు. 11లోల కోట్లు అప్పులు చేసిరాష్ట్రాన్ని ఉద్దరించింది ఏంటి అని ప్రశ్నించారు. పెట్టుబడులు సదస్సు పేరుతో 99అగ్రిమెంట్లు చేసుకున్నారు. ఎన్ని కంపెనీలు పనులు ప్రారంభివాయో చెప్పగలరా అని అన్నారు. ఫ్యాన్ రెక్కలు విరిగిపోయే రోజులు దగ్గరకు వచ్చాయి అని అన్నారు. ఒక్క ఛాన్స్ అడిగి రాష్ట్రాన్ని 20ఏళ్లు వెనక్కి నెట్టారు. ప్రతిపక్షాలపై కక్ష సాధించుకోడానికే సమయం వెచ్చించారు. రౌడీ రాజ్యాన్ని ప్రజలే మడతపెడతారు వైసీపీలో ఇన్చార్జిలను 77మంది ని మడత పెట్టావు ప్రజలు నిన్ను మడతపెడతారు జాగ్రత్త అని హెచ్చరించారు. అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం వైసీపీ సిద్ధమా అని సవాల్ చేశారు. మ్యపాన నిషేధం పేరుతో ప్రజలను మోసం చేసి గెలిచారు. పైగా కల్తీ మద్యం తీసుకొచ్చి ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టార అని అన్నారు. జాబ్ కేలండర్ తెస్తానని చెప్పి మోసం చేశావు అని ఎద్దేవా చేశారు. ఎఫ్ ఆర్ బి ఎమ్ పరిమితి దాటి పోయి అప్పులు చేశావు నక్కకి నాగలోకానికి వున్నంత తేడా వుంది జగన్‌కి చంద్రబాబుకి అని అన్నారు. సిపిఎస రద్దు చేస్తానన్నావు చేయలేదు పత్రికా ఫోటోగ్రాఫర్ పై దాడికి తెగబడ్డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు. పార్లమెంట్‌రీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు. మత సంస్థల ఆస్తులను కబ్జా చేస్తున్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ లను కూడా మోసం చేశావు కుల కార్పొరేషన్లకు నిదులు ఏమి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే వుంది అని హెచ్చరించారు.

## జాలరీ పేటలో పర్యటించి నాగరాజు, నూకమ్మ ఇంట్లో పంక్తి భోజనం

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు జాలరిపేటలో సోమవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పునియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయన పర్యటించారు. వార్డులో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఈక్రమంలో గడపగడపకు వెళ్లి వారి సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా వెను వెంటనే చర్యలు చేపడుతున్నట్లు ఎంవివి తెలిపారు.అనంతరం మధ్యాహ్నం నుంచి నాగరాజు నూకమ్మ ఇంట్లో సహ పంక్తి భోజనం చేసి వారి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, 19వ వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మి, దాస్, వాడమొదుల గణేష్, బెహ్రా వసంత, గ్రామ పెద్దలు కన్వీనర్లు, మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బూతులు మాట్లాడే రాజకీయ నాయకులకు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

బూతులు మాట్లాడే రాజకీయ నాయకులకు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాండి అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొన్నారు.సోమవారం ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో జరిగవిన వేడుకలలో ఆయన పాల్గొని విద్యార్థులను, ఉపాధ్యాయులను, స్కూల్ యాజమాన్యం ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి రాజకీయ వ్యవస్థ గురించి నేటి రాజకీయనాయకుల వ్యవహార శైలిని ఉద్దేశించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు సభకు హాజరైన అందరిని ఉద్దేశించి ఆయన నేటి రాజకీయం చౌకబారు రాజకీయంగా తయారు అయ్యిందిని ఇది మంచిది కాదు అని హితవు పలికారు. అసెంబ్లీ పార్లమెంట్ లలో కొంతమంది అపహాస్యపనులు చేస్తున్నారని వాటిని ప్రజలు, విద్యార్థులు, యువత చూడకుండా వుంటేనే మంచిదని ప్రశాంతంగా ఉండాలి అని కోరారు. రాజకీయ నాయకులు స్థాయి మరిచి మాటలు మాట్లాడకూడదని వివరించారు. ఈ మధ్య కాలంలో రాజకీయ నాయకులు భూతులు మాట్లాడుతున్నారు. ఇటువంటి భూతులు మాట్లాడుతున్న వారికి పోలింగ్ బూత్ లో సమాధానం చెప్పిలని అన్నారు. చదువు ఎంత ముఖ్యమో సంస్కారం, సంప్రదాయం, సంస్కృతి అంతే ముఖ్యమని ఎప్పుడు నేటి పౌరులు ఎతిక్కి మరిచిపోకూడదు అని హితవు పలికారు. విలువలతో కూడిన విద్య ఉంటే విలువలతో కూడిన పౌరునిగా తయారవుతారు అని, నేడు విలువలతో కూడిన విద్య తగ్గుతుందని ఇది మంచిది కాదని ఆవేదన చెందారు. విలువలతో కూడిన విద్యను అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దేవుడు ప్రత్యక్షమై ఏమి కావాలని అడిగితే మరల నాకు విద్యార్థిగా వుండాలని వుందంటాను అని తెలిపారు. దేశ వారసత్వాన్ని కాపాడుకోవాలి అని అన్నారు. గూగుల్ గురువుని మించింది కాదు ప్రతి విషయం గూగుల్ మీద ఆధారపడకుండా సొంత తెలివితేటలపై ఆధారపడమని వివరించారు. మాతృభాషను, కన్నతల్లిని, మాతృదేశాన్ని, గురువును ఎట్టి పరిస్థితులలో మరిచిపోకూడదు అని తెలిపారు.ప్రకృతి తో కలిసి జీవించు మంచి సంస్కృతిని అలవాటు చేసుకోవాలి అని, ఇండియన్ ఫిలాసఫీ లో ఇతరులతో కలిసి పంచుకో వారి నుంచి మంచి నేర్చుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో కష్టపడి పని చేయండి జీవితంలో పైకి ఎదగండి అని అన్నారు. మనకు 64కళలు వున్నాయి ప్రతి ఒక్కరూ ఏదో ఒక కళనేర్చుకోండి వాటిలో ప్రావీణ్యతను సంపాదించండి అని అప్పుడే సంస్కార వంతమైన పౌరులుగా వుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ పి మనోజ్, కర్సపాండెంట్ రెవరెండ్ ప్రొఫెసర్ కె వి జోషఫ్, సిబిఎస్ఈ ప్రేమ్, ప్రిన్సిపల్ రెవరెండ్ ప్రొఫెసర్ పి విజయసారాకాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ విజయదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మండలంలోని హరిపాలెం గ్రామంలో శ్రీ విజయదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు గత డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ హాజరయ్యారు శ్రీ విజయదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని ఎమ్మెల్యే కన్నబాబురాజు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అమ్మవారికి వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పూజల్లో ఎమ్మెల్యే కన్నబాబురాజు సుకుమార్‌వర్మ ఎంపీపీ కోన సంధ్య, సర్పంచ్ పరిసాని మారిశెట్టి లక్ష్మీకాంతం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు కుమార్, సీతారామ్ అప్పలనాయుడు, శరగడం జ్యోతి మారిశెట్టి సూర్యనారాయణ, వైసీపీ నాయకులు కోన బుజ్జి దేశంశెట్టి శంకరరావు డిఎస్ఎన్ రాజు విమలనాయుడు, చేపల వెంకటరమణ,పంచదార్ల పైడిరాజు పీలాసతీష్, పిన్నరాజు, వాసు లాలం శ్రీను, గొర్లె నూకరాజు అడిగర్ల దేముడు, తీనం తోట వెంకటేశ్ పంచదార్ల పైడిరాజు కొమ్మోజి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొంది అత్యున్నత ఉద్యోగాల్లో స్థిరపడిన వారితో విజయవాడలో అపూర్వ సమ్మేళనం

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

సొసైటీ ఫర్ ఎంప్లాయిస్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డి డి యూ-జి కె వై ) ద్వారా శిక్షణ పొంది బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విజయవాడలో ఫిబ్రవరి 21న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వం సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. దీనిలో భాగంగానే సోమవారం అమరావతి సచివాలయం బ్లాక్ 5లో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్‌కుమార్‌తో కలిసి ఆహ్వాన పోస్టర్స్ ఆవిష్కరించారు ఈసందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కలలను సాకారం చేయుటకు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ద్వారా సద్వినియోగం చేసుకుని ఆధారంగానే సీడాప్ హర్షనియమన్నారు. గత ఏడాది డిసెంబర్లో నిర్వహించిన జోన్ 1 మీటింగ్ విశేష స్పందన లభించడంతో బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జోన్-2లో శిక్షణ పొందిన బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో అల్యూమిని మీట్ నిర్వహిస్తున్నామని శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించిన కార్యక్రమ విధి విధానాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కె శ్యాంప్రసాద్ స్టేట్ మిషన్ మేనేజర్లు ఎం విజయకుమార్,డి లక్ష్మి, ఎల్ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలు అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తిఉన్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ల లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

ఎస్ రాయవరం, మాడుగుల, బుచ్చిపేట,
కె కోటపాడు, కోటవురట్ల

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 15-09-2016 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకావాలెను.

'వార్త' కార్యాలయము

శ్రీసాయినాథ్ సప్లయర్స్, మేడపైన రెండో అంతస్తు, ప్రభుత్వసామాజిక ఎదురుగా, డాబాగార్డెన్స్, విశాఖపట్నం ఫోన్లు 9848306312

## ప్రజల వద్దకు నేరుగా పాలన అందించే మానస పుత్రిక పుత్రులు వాలంటీర్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నడిపిస్తున్న వాలంటీర్లుకు సేవా పురస్కారాలు అందించే కార్యక్రమం మదురవాడ జోన్ 2 కొమ్మాదిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంకి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి నాయకులు కార ్యకర్తలు అభిమానులు ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది. ఈకార్యక్రమంకి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పదకాలును సేవలను కుల మత వర్గ లింగ రాజకీయ అనుబంధాలకు అతీతంగా అర్హులైన ప్రతీ లబ్దిదారుల ఇంటి ముంగిటకు నవ రత్నాలు రూపంలో చేయివేసి ప్రజల జీవన ప్రమాణాలును పెంపొందించేలా చేసే వారిది ఈ వాలంటీర్లు అని అన్నారు. కరోనా సమయంలో కూడా నిరంతరం సేవలు అందించిన వాలంటీర్లును అభినందించి మీ సేవలు ఎనలేనివని కొనియాడారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఏడాది తమ తమ పరిధిలో ఉన్న 50ఇళ్ళు లో గడపగడపకు వెళ్లి విశిష్ట సేవలు అందిస్తున్న వాలంటీర్లు పని తీరు.ఉ అభినందిస్తూ ప్రతి ఏడాది వారిని సన్మానించి వారికి పురస్కారాలు అందించడం చాలా సంతోషిందగ్గ విషయం అని,అన్నారు. గ్రామాలే దేశానికి పట్టు గొమ్మలు రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది దేశం బాగుంటేనే రాష్ట్రంతో పాటు రాష్ట్రప్రజలు బాగుంటారనే దృఢమైన సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన పాదయాత్ర లో 13జిల్లాల్లో ప్రజలు పడే సమస్యలు ఇబ్బందులు నేరుగా తెలుసుకొని ప్రతీ ఒక్కరికీ గగడపగడపకు వెళ్లి ఎలాంటి వివక్ష కు అనినీతికి ప్రాంతాలు పార్టీలు కులాలు మతాలు, అనేది ఏది తావు లేకుండా ప్రతీ పథకం ప్రతీ సేవ అందించాలని గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం అనెడి సచివాలయాలు నిర్మాణాలు చేపట్టి వాలంటీర్లును ఏర్పాటు చేసి ప్రజలు ఆశించిన ఉత్తమమైన సేవలు అందించడం జరుగుతుంది అని గత ప్రభుత్వాలులో ఏ పధకం కోసమైనా ఎలాంటి అవసమైనా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితిని మార్చి ప్రభుత్వ పాలననే ప్రజల వద్దకు తెచ్చిందే ఈ వాలంటీర్లు వ్యవస్థ అని వాలంటీర్లు వీరికి ఈరోజు జరగుతున్న ఈసన్మానాలుకు అవార్డులుకు వీరు నిజమైన అర్హులు అని జగనన్న వాలంటీర్లు అయిన మిమ్మల్నే నమ్ముకున్నారని మీరంతా ఆయన మానస పుత్రికలు, పుత్రులు మీరే ఆయన ధైర్యం నమ్మకం మీరే అని అన్నారు. అంతరం 5, 6, 7, 8 వార్డుల్లో స్వచ్ఛంద సేవా విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లు ను ఘనంగా సన్మానించి 4గురు వాలంటీర్లు కు సేవారత్న 899మంది వాలంటీర్లుకు సేవా మిత్ర 1కోటి 34లక్షల 85వేలు రివార్డును అవంతి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. అనంతరం 1500మంది కి అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందునున ఆయన ప్రారంభం నుంచి చివరి వరకు అందరికీ వడ్డించడం చేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఆధికారులు 5నుంచి 8 వార్డుల వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్ లు గృహసారధులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు కార్యకర్తలు అభిమానులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకోసం రెడ్డిశాంతమ్మ సాధించిన విజయం ఇది:

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఇచ్చిన మాటకన్నా, వాగ్ధానం కన్నా మరింత ఎక్కువ చేసిన మంచి మనసున్న నేత సిఎం జగన్...ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మ అని డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. అందరి లక్ష్యం ఒకటై కృషఃచేస్తే ఫలితం ఘనంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో ఇటువంటి ప్రాజెక్టులు పుష్కలంగా రూపుదిద్దుకుంటున్నాయి...ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్:పాతపట్నంలో రూ.265 కోట్లతో తాగునీటిప్రాజెక్టుకు శంకుస్థాపన, సంకల్పం మంచిదైతే దేవుని దయకూడా తోడవుతుందనడానికి 265కోట్ల రూపాయల జలజీవన్‌నిధులతో నిర్మాణం జరుపుకోనున్న పాతపట్నం మంచినీటి పథకమే గొప్ప ఉదాహరణ అని ఉపముఖ్యమంత్రి (పంచాయతీరాజ్) బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఉద్దానం మంచినీటి పథకాన్ని రూ.740 కోట్లతో శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ప్రారంభించి, చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించారని చెప్పారు. పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే మహత్తర క్రతువు .రూ.265 కోట్ల విలువైన మంచినీటి పథకాన్ని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం శంఖుస్థాపన చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ మన్‌జీర్ జిలాని సామూన్‌తో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి, ప్రాజెక్ట్ మ్యాప్‌లను పరిశీలించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాగువాడలో 265కోట్ల ఈ బుహత్తర తాగునీటి ప్రాజెక్టు మ్యాప్‌లను పరిశీలించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూకాగువాడలో 265కోట్లతో ఈ బృహత్తర తాగునీటి ప్రాజెక్టును శంకుస్థాపన చేయడం తనకు దక్కిన గొప్ప గౌరవం అన్నారు. హిరమండలం రిజర్వాయర్‌నుంచి ఉద్దానం ప్రాంతానికి వంశధార జలాలను పంపించి ముఖ్యమంత్రి జగన్ ఈ ప్రాంత ప్రజలకు అపర భగీరధుడు అయ్యారన్నారు. 448 గ్రామాలకు లబ్దిచేకూరే ఈ పథకం గురించి గడిచిన ప్రభుత్వాలుకనీస ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మాట్లాడుతూ ఇచ్చిన మాటకన్నా, వాగ్ధానం కన్నా మరింత ఎక్కువ ఏసిన మంచి మనసున్న నేత సిఎం జగన్ అని ఉద్దానానికి మంచినీరు మా నియోజకవర్గం మీదుగా వెళ్తుందన్నారు.ఏడాదిలో ఈ ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని ఎంత గొప్ప మంచి పనిచేసిన తృప్తి తనకు దక్కిందన్నారు.

### -ప్రాజెక్టు గురించి క్లుప్తంగా.. 448 గ్రామాలకు లబ్ధి:

పాతపట్నం నియోజకవర్గంలో రాబోయే 80ఏళ్ళ అవసరాలకు తగ్గట్టుగా రూ.265కోట్లతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. ఏడాదిలో నిర్మాణం పూర్తిచేసి మూడు లక్షల మందికి ఒక్కొక్కరికి రోజుకు 55 లీటర్ల తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం. 0.289 టిఎంసిల నీటితో మెళియాపుట్టిలో 153 గ్రామాలు, పాతపట్నంలో 112, హిరమండలంలో 59, కొత్తూరులో 64, ఎల్ఎన్‌పేటలో 60 గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా మేలు జరగనుంది. ఇందుకోసం 9,84,536 ఆర్ఎంటి ఐపూలైన్లద్వారా మేలు జరగనుంది. ఇందుకోసం 9,84, 536 ఆర్ఎంటి పైపులైన్లద్వారా దాదాపు 900 కిలోమీటర్ల మేర పైపు లైన్లు, 40 వరకు వివిధ రకాల సంపు, ఓవర్‌హెడ్ బేలన్సి ంగ్ రిజర్వాయర్లు, 56 పంపుసెట్టు ఏర్పాటుచేయనున్నారు.

## రాప్తాడు సిద్ధం సభ విజయవంతం

7వ పేజీ తరువాయి..

మరోసారి చాటి చెప్పారని అన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభకు వెళ్లిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లక్షలాది మంది జనం బ్రహ్మరథం పట్టి సభను విజయవంతం చేశారని చెప్పారు. 250 ఎకరాల ప్రాంగణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా జనసందోహం ఈ సభకు వచ్చారని తెలిపారు.

### విజయసాయిరెడ్డికి రాష్ట్ర పతి అభినందనలు:

సంసద్ మహా రత్న అవార్డును పొందిన రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయి ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపిన ఫోటోను ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పార్లమెంటులో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్‌గా ఆయనకు సంసద్ మహారత్న ఆవార్డు లభించిన విషయం తెలిసిందే ఈసంసద్ రత్న అవార్డులను పొందిన పార్లమెంటు సభ్యులను రాష్ట్రపతి అభినందనలు తెలియజేశారు.

## ఒక ఎంపీ, నాలుగు అసెంబ్లీ స్థానాలకు జనసేన సై

7వ పేజీ తరువాయి..

వంశీకృష్ణ శ్రీనివాస్, గాజువాక సుందరపు సతీష్, యలమంచలికి సుందరపు విజయ కుమార్, పెందుర్తికి పంచకర్ల రమేష్‌లను నియమించారు.ఈ సమన్వయకర్తలే రాబోయే ఎన్నికల్లో అభ్యరులుగా ఖరారు చేస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి.అలాగే, పాయకరావుపేటకు మాజీ ఎమ్మెల్సీ శివకుమారి,విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్తగా సాధిక్‌లను నియమించినట్లు తెలుస్తోంది.ఈ రెండు నియోజకవర్గాలపై స్పష్టమైన ప్రకటన పార్టీ నుంచి వెలువడలేదు.ఇదీ ఇలా ఉండగా,మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ,పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశానికి దూరంగా ఉన్నారు.అయితే,కొణతాల రామకృష్ణ ఇంటికి పవన్ కళ్యాణ్ వెళ్లి గంటవరకు ఉన్నారు.కొణతాలతో పవన్‌కళ్యాణ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ఉత్తరాంధ్ర సమస్యలపై చర్చించారని పార్టీ వర్గాలు అంటున్నాయి. కొణతాల ఏ స్థానం నుంచి పోటీ చేస్తారని విషయంపై పవన్ కళ్యాణ్ చర్చించలేదని, కేవలం రానున్న ఎన్నికల్లో టీడీపీతో సీట్లు సర్దుబాటు, పార్టీ వ్యూహంపైనే చర్చించారని తెలుస్తోంది. ఇదీ ఇలా ఉండగా ఇప్పటికే టీడీపీతో పొత్తుపై జనసేన సైనికులు కత్తులు నూరుతున్నారు.ఇప్పుడు ఆ జనసైన అగ్ర నాయకులు వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేస్తున్న వారినీ కాదని ఇటీవల పార్టీలో చేరిన జంప్ జిలానీలకు పెద్దపీట వేస్తున్నారంటూ కేడర్ రగిలిపోతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో కొన్ని స్థానాలలో నాయకులు,కార్యకర్తలు ఉత్సహంగా ఉన్నారు.అయితే, ప్రస్తుత పరిణామాలతో పార్టీలో నిర్లిప్తత,నైరాశ్యం కనిపిస్తోంది.ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తోపాటు ఆయన సోదరుడు నాగబాబుల వైఖరిపై కేడర్ గుర్రుగా ఉన్నారు.అలాగే నాగబాబు వ్యవహార శైలి కూడా అందుకు తగ్గట్టేగా ఉందని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.సుందరపు కుటుంబానికి అంత ప్రాధాన్యత ఎందుకో తెలియక పార్టీ వర్గాలు తలలు పట్టుకుంటున్నాయి, టీడీపీతో పొత్తులో భాగంగా గాజువాక సీటు తమక ఖరారైందని,ఆ స్థానం నుంచి అందుకే సుందరపు సతీష్‌ను సమన్వయకర్తగా నియమించారని ప్రచారం జరుగుతోంది. అధినేత పవన్ విశాఖ పర్యటనలో పట్టించుకోలేదని కేడర్ తీవ్ర అసంతృప్తితో ఉంది.కేవలం హోటల్ గదికే పరిమితమవ్వడం,కేడర్‌ను దూరంగా ఉంచడం పై మధన పడుతున్నారు.ప్రజారాజ్యం పార్టీలో నాగబాబు ఇదే తీరును ప్రదర్శించారని,ఇప్పుడు అదే రీపీట్ అవుతోందని జనసైనికులు వాపోతున్నారు.

## వైసీపీ నేత బెహరా పై ఎస్సీ,ఎస్టీ కేసు

7వ పేజీ తరువాయి..

సభ్యులు ఆమెను ప్రశ్నించడం భూ ఆ క్రమణ పై అడగడం కూడా జరిగింది అయితే ఇదే విషయాన్ని బెహరా భాస్కరరావు కూడా ఆమెను ప్రశ్నించడం తో ఆయనపైనా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గోపాలపటనం పోలీసు అధికారులు కేసు నమోదు చేశారు ఇదిలా ఉంటే బయటకు వచ్చిన సమాచారం మరోలా ఉంది మహిళ అనుమతి లేకుండా ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేసినందుకు బెహరా అనుచరుడిపై కేసు నమోదైందని ఆ ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలంటూ బహరా ఒత్తిళ్లు తేవడంతోనే సదరు మహిళ బెహరా పైనా ఫిర్యాదు చేశారని సమాచారం పోలీసులు మాత్రం ఇది ఫాల్స్ కేసని, ఆమె గతంలోనూ పలుమార్లు వివిద వ్యక్తులపై ఫిర్యాదులిస్తే కేసులు నమోదై కొట్టివేసిన సందర్భాలున్నాయంటున్నారు.

## మిలాన్ కార్యక్రమం ఏర్పాట్లను నిరంతరం పరిశీలించండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరుగుచున్న మిలాన్ 2024 కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు అవాంతరాలు కలగకుండా నిరంతరం పరిశీలిస్తూ పర్యవేక్షించాలని అధికారులను జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఆయన జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్‌తో కలిసి ఆర్ కె బీచ్ రోడ్డు లో మిలాన్ 2024 కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. కమిషనర్ ముందుగా బీచ్ రోడ్డు విశ్వప్రియ ఫంక్షన్ హాల్ నుంచి నోవాటల్ పరిసర ప్రాంతాల వరకు సందర్శించి మిలాన్ ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లను సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను పరిశీలించారు. నేటి నుంచి మిలాన్ కార్యక్రమాలు జరుగుతున్నందున సందర్శకులు అధిక సంఖ్యలో బీచ్ ప్రాంతాలకు వస్తారని ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని బీచ్ నందు పరిశు భ్రత కార్యక్రమాలు చేపట్టాలని సెంట్రల్ మీడియన్ లలో మొక్కలను అందంగా తీర్చిదిద్దాలని బీచ్ నందు అన్ని సోలార్ లైట్లను సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని వీక్షకుల కోసం పలు చోట్ల ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని అవసరమైన చోట త్రాగునీటిని ఏర్పాటు చేయాలని కార్యక్రమంలో సందర్శంకులకు వీక్షకులకు రవాణా సౌకర్యానికి ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లలో వున్న వ్యాపార బండ్లను తాత్కాలికంగా తొలగించాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు కే వి ఎన్ రవి, సత్యనారాయణ రాజు,జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ప్రధాన వైద్యాదికారి డాక్టర్ నరేష్‌కుమార్, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం దామోదర్ చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్ కార్యనిర్వాక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి, ఏసీపీలు ఎ ఏం ఓ హెచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి భీమిలీకి అవంతే

7వ పేజీ తరువాయి..

గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 128 సచివాలయాలు దిగ్విజయంగా పూర్తి చేసిన ఘనత కూడా అవంతికే దక్కింది. ఎందుకంటే రాష్ట్రం మొత్తం మీద అత్యధిక సచివాలయాలు ఉన్న నియోజకవర్గం భీమిలీ నియోజకవర్గం అలాగే ప్రతి సచివాలయాలకు గడప గడపకు నిధులు ద్వారా వచ్చిన రూ.20 లక్షలు నిధులు మొత్తంగా కొన్ని కోట్ల రూపాయలతో గ్రౌండ్ లెవల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చెయ్యడం జరిగింది. పనులు, సంపూర్ణంగా జరుగుతున్నాయో లేదా అని బాధ్యతతో పర్యవేక్షించడం చేసేవారు గ్రామాల్లో అయితేనేమి వార్డుల్లో అయితేనేమి పసిపిల్లాడు మొదలుకొని వృద్ధ మహిళలు పిలిచినా నాయకులు కార్యకర్తలు పిలిచినా వారి సమస్యలు ఓపికతో విని పరిష్కారం చేయడంతో పాటు దీర్ఘకాలిక సమస్యలు ఉంటే వానికి ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టడం పరిష్కారం చేయడంతో భీమిలీ వాసుల్లో మంచి సుస్థిరమైన స్థానాన్ని సొంతం చేసుకున్నారు. క్రింద స్థాయి నుంచి క్షేత్ర స్థాయినాయకుడు కార్యకర్తలను కలుపుకుంటూ ప్రతీ పార్టీ ప్రభుత్వ కార్యాలయాలు విజయవంతం చేయడంతో పాటు సామాజిక బస్సు యాత్ర, సిద్ధం కార్యక్రమాలు దిగ్విజయంగా విజయవంతం చేయడం దీని వలన రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం నుంచి అవంతి అయితేనే గెలుస్తాడు అని అన్ని సర్వేలు చెప్పడంతో ఆ ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవంతి శ్రీనివాసరావుని మెచ్చుకోవడం జరిగింది. తగరపు వలస జూట్ మిల్ కార్మికులకు బకాయిలు ఇప్పించి 5000 కార్మిక కుటుంబాలకు న్యాయం చేశారు. అదేవిధంగా చిల్లపేట చెరువును భీమిలీలో ఉన్న జమ్మిచెరువు పార్కును, జి-20 నిధులు ద్వారా బీచ్ రోడ్డు సుందరీకరణ చెయ్యించడం అనంత పద్మనాభ స్వామి ఆలయ ఘాట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జీవీఎంసీ నిధులు ద్వారా అన్ని వార్డుల్లో మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణ, పార్కులు, శ్మశాన వాటికలు అభివృద్ధి పనులు చెయ్యించడంతోపాటు పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు కోసం రూ.17 కోట్లను మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కింది.

## పరిపాలన రాజధానిపేరుతో భూములు కొట్టేస్తూన్నారు

విశాఖసిటీ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

చంద్రబాబు హయాంలో విశాఖను జాబ్ కెపిటల్ ఆఫ్ ఇండియా గా మారిస్తే జగన్ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. సోమవారం లోకేష్ శంఖారావం సభ విశాఖ ఉత్తరం లో నిర్వహించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గంటా శ్రీనివాసరావు నేతృత్వంలో బిర్ల కూడలి లో జరిగిన సభకు టీడీపీ - జనసేన శ్రేణులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం సూపర్ 6 కార్యాక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం పై క్యాడర్ కు దిశానిర్ధేశం నారా లోకేష్ చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీలో ఉత్తమ పనితీరు కనబర్చిన కార్యకర్తలకు లోకేష్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. విశాఖపట్నం నార్త్ సభ అనంతరం మధ్యాహ్నం గాజువాక, సాయంత్రం అనకాపల్లి , చోడవరం శంఖారావం సభల్లో పాల్గొన్నారు. మంగళవారం పాయకరావుపేట సభతో ఉత్తరాంధ్ర శంఖారావం యాత్ర ముగుస్తూంది.

### విశాఖ ఉత్తరం సభలో....

విశాఖ ఉత్తరం శంఖారావం సభలో టీడీపీ ఇన్‌చార్జ్ గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్న ఎన్‌టీఆర్ స్థాపించినపుడు అందరూ అవహేళన చేశారని తర్వాత ఆయన సత్తాను ప్రపంచానికి చాటారని తెలిపారు. భారతదేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమనిధిని లోకేష్ టీడీపీ కేడర్ కోసం ప్రవేశపెట్టారని చెప్పారు. లోకేష్ పార్టీని కొత్తపుంతల తొక్కిస్తున్నారని రాబోయే రోజుల్లో సమర్ధవంతంగా పార్టీని నడిపించే నాయకుడు మాకు ఉన్నాడని నిరూపించారని తెలిపారు. ఎన్నికల మ్యాచ్ లో చివరి మూడు ఓవర్లు మాత్రమే కాదని చిట్టచివరి బాల్ కూడా ఎంతో కీలకమైందని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఒక్కఛాన్స్ అని జగన్ అడగడంతో జనం మోసపోయారని 151 మంది ఎమ్మెల్యేలుంటే అసెంబ్లీలో కోరంలేక వాయిదా వేసే పరిస్థితి వచ్చిందని తెలియజేశారు. జగన్ ఢిల్లీ వెళ్లితే కేవలం ముగ్గురే ఎంపీలు ఆయన వెంటనే ఉన్నారని ప్రజలేకాదని ఎమ్మెల్యేలు, ఎంపీలు నమ్మకాన్ని కూడా జగన్ కోల్పోయారని ఆరోపించారు. త్వరలో జగన్ బైబై చెప్పాల్సిన చారిత్రాత్మక అవసరం రాష్ట్రానికి ఉందని ప్రజావేదిక కూల్చినేతతో జగన్‌పాలన ప్రారంభించారని ప్రభుత్వ భవనాన్ని ప్రభుత్వమే కూల్చివేయడం దేశచరిత్రలో ఇదే ప్రథమం అని అన్నారు. జనసేన సమన్వయకర్త పి.ఉషాకిరణ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ సంఘీభావం తెలిసి మనందరం కలసికట్టుగా పోరాడాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విశాఖ ఉత్తర నియోజవర్గంలో కొండవాలు ప్రాంతాలల్లో ఇప్పటికీ సౌకర్యాలు లేవని టీడీపీ జనసేన పార్టీల్లో ఎవరికీ అవకాశం వచ్చినా ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అని తెలియజేశారు. రాష్ట్రంలో పరిస్థితి పిల్చోడి చేతిలో రాయిలా తయారైందని జగన్ హిట్లర్ ముస్సోలిని తుగ్గక్ లను తలిపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అందరూ కలసి కట్టుగా పనిచేసి రాష్ట్ర పున్నిర్మాణంలో భాగస్వాములు అవుదాం అని పిలుపునిచ్చారు.జగన్ అర్జునుడు కాదని దుర్యోధనుడని చంద్రబాబు పవన్ కళ్యాణ్ కృష్ణార్జునులు అని తెలిపారు. ఉమ్మడి మూడు జిల్లాలల్లో మూడు సీట్లు గెలుస్తామని చెప్పే ధైర్యం వైసీపీకి లేదని బైబై జగన్ అని చెప్పడానికి జనం సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. టీడీపీ జనసేన కార్యకర్తలను వేధించిన అధికారులు, వైసీపి మూకలను రెండునెలల తర్వాత గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సభలో విశాఖ పార్లమెంటు టీడీపీ ఇన్‌చార్జ్ ముతుకుమిల్లి భరత్ మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం వల్ల నారాలోకేష్ యువగళాన్ని గాజువాకలో ముగించారని రాబోయే ఎన్నికలకు కేడర్ ను సంసిద్ధం చేయడానికి శంఖారావం ప్రారంభించారని తెలిపారు. సూపర్ సిక్స్ కార్యక్రమాలను బాగా అమలు చేసిన వారికి ఇక్కడకు వచ్చి సత్కరిస్తున్నారని అదే లోకేష్ స్పెషాలిటీ అని తెలిపారు. 2019 లో ఎన్నికలలో రాష్ట్రమంతా టీడీపీ ఓడినా ఇక్కడ ప్రజలు మాత్రం మనపై అభిమానం చూపించారని అన్నారు. పలు కారణాల వల్ల కార్పొరేషన్ ఎన్నికలలో సరైన పనితీరు కనబర్చలేకపోయాం అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పలు కారణాల వల్ల కార్పొరేషన్ ఎన్నికలో సరైన పనితీరు కనబర్చలేకపోయారని చెప్పారు. అనంతరం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో వేపాడ చిరంజీవిని గెలిపించారని ఎవరు పనిచేస్తున్నారో ప్రజలకు అర్ధమైందని తెలిపారు. యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ గత 9 రోజులుగా ఉత్తరాంధ్ర ఊపు అదిరిపోయిందని ఇక్కడి జీవితంలో జగన్ ఓఆట ఆడారని రెండు నెలల్లో ప్రజలు జగన్‌కు ఫుట్‌బాల్ ఆడుకుంటారని చెప్పారు. చంద్రబాబు హయాంలో విశాఖ ఒక ల్యాండ్ మార్కుగా ఉండేదని జగన్ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా మార్చారని మహిళలు ఒకసారి ఆలోచించాలని ఒక్క విశాఖలోని కాదు మాసోంత జిల్లా చిత్తూరులో కూడా గంజాయి మాఫియా ఉందని తెలిపారు. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి మాఫియాను పెంచి పోషిస్తున్నరని రెండు ఓపిక పడితే అలంటీ వాళ్లపై ఉక్కుపాదం మోపి, గంజాయిని శాశ్వతంగా నిర్మూలిస్తామని తెలియజేశారు. జగన్‌పాలనలో విశాఖలో రోజకో కిడ్నాప్, విధ్వంసం, మర్డర్, రోజుకో భూకుంభకోణం, సొంత పార్టీ ఎంపీ కుటుంబాన్నే కిడ్నాప్ చేశరంటే పరిస్థితికి అర్ధం చేసుకోవచ్చుని వారి భూకుంభకోణాలకు సహకరించలేదని వైకాపా నాయకులు ఎమ్మార్వో రమణయ్యను హత్య చేశారని ఆరోపించారు. సింహాద్రప్పన్న కొలువైన పుణ్యభూమి విశాఖ అని అన్నారు. ముఖ్యమంత్రి సభకు వెళితే చేసిన మంచి పనులు చెప్పుకుంటారని ఈ ముఖ్యమంత్రి మాత్రం చంద్రబాబు పేరు జపం చేస్తున్నారని గంట ప్రజంగంలో వందసార్లు చంద్రబాబు పేరు పలికి దానిని బట్టి ఈయన ఏమి చేశారని ప్రశ్నించారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, మెగా డీఎస్సీ,గ్రూప్ -1,2 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి మోసంచేశారని 6500 కానిస్టేబుల్ భర్తీ చేస్తామని చెప్పారని లక్షల ఖర్చుపెట్టి కోచింగ్ లు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకునేందుకు ఈ ఫ్యాన్ ఉపయోగపడుతుందని జగన్ ఐదేళ్ల పాలనలో 35 వేల మంది ఫ్యాన్ కు ఉరివేకుని మృతి చెందాని ఆయన ఆరోపించారు. తాను 3,3132 కిలో మీటర్లు పాదయాత్ర చేశానని చంద్రబాబు చేసిన అభివృద్ధి పై సెల్ఫీలు దిగానని ఆనాడే జగన్‌కు ఛాలెంజ్ చేశానని గుర్తుచేశారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరా అవతల నుంచి సౌండ్ కూడా రాలేదని ఆయన ఎద్దేవాచేశారు. నవరత్నాల పేరుతో నవమోసాలు చేశారని జలయజ్ఞంపేరు చెప్పి తట్టమట్టి కూడా వేయలేదని సంపూర్ణ మధ్యపాన నిషేదం చేసిన తర్వాతనే మహిళల ఓట్టు అడుగుతానన్నారు. ఇప్పుడు బూమ్ బూమ్ దుకాణాలు పెట్టి మధ్యం ఏరులై పారిస్తున్నారని కల్తీ మధ్యం తాగి లక్షలాది మంది మృతి చెందారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తారని చెప్పి మోసం చేశారని 30 లక్షల ఇళ్లు కడతామన్నారని కనీసం మూడు వేల ఇళ్లకూడా కట్టలేదని ఆయన తెలిపారు. ఆటో డ్రైవర్లుకు 10వేలు ఇచ్చి ఫైన్‌లద్వారా దోచారని వైనాట్ 175 ఏవిధంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నా సోంత తల్లిచెల్లి నమ్మడం లేదని మనం ఏవిధంగా నమ్మాలని అడిగారు. ప్రతీ ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతోందని మన ప్రభుత్వం .18 నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలకు ప్రతినెల రూ.1500 ఇస్తామని ఏడాదికి రూ18వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు మన ప్రభుత్వం ఇస్తుందని ఆరోహామి ఆర్టీసి బస్సుల్లో తెలుగు మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని వివరించారు.

# నారా లోకేష్ శంఖారావం సభ దృశ్యాలు








## పత్రికావిలేకరులపై దాడి చేయడం దారుణం

### మత్స్యకార నాయకుడు టీడీపీ నేత జి వి రామచంద్రరావు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



పత్రికావిలేకరులపై దాడి చేయడం దారుణమని మత్స్యకార నాయకుడు తెలుగుదే శం పార్టీ నేత జి వి రామచంద్రరావు ఖండిం చారు. అనంతపురంలో ముఖ్యమంత్రి సిద్ధం కార్యక్రమం కవరేజీకి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై జరిగిన దాడిపై తీవ్రంగా ఖండించారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కల్గించే విధంగా వైకాపా కార్యకర్తలు ప్రవర్తించడం సరికాదన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వృత్తి ధర్మాన్ని పాటించడంలో తప్పేంటని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునావృత్తం కాకుండా అధికార పార్టీ నాయకులు సమన్వయం పాటించాలని కోరారు.

## శ్రీ ఛత్రపతి శివాజి మహాహరాజ్ 350వ పట్టాభిషేక మహోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త




శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజె 350వ పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా శివాజీ పార్క్‌లో ప్రతి ఒక్కరి చేతిలో కత్తి ఉన్నా ప్రభుత్వాన్ని తీర్చిదిద్దేది సంకల్ప బలమే అని శ్రీ శివాజీ మహారజ్ చాటారని సంస్కార భారతి విశాఖపట్నం సమితి అధ్యక్షుడు దుర్వాసుల శర్వానీ,సభ్యులతో నివాళులు అర్పిస్తూ అన్నారు. శ్రీ ఛత్రపతి శివాజా మహారాజు మహావీరుని జీవితంలోని ప్రేరణదాయకమైన ఘట్టాలను, విజయాలను, అనేక కోటల నిర్మాణాలను పరిపాలనా చాతుర్యమును, దౌత్య విధానాలను దేశభక్తి ప్రపూరితమైనటువంటి శివాజీ అనుచరులను వారి జీవితాలను అవిష్కరించి జాతిని జాగృతం చెయ్యిడానికి జయహో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అను పేరుతో అరవై మంది నటీనటులతో ఎల్ యి డి తెర మొదలైన ఆధునిక సాంకేతికతతో వీనువిందైన పాటలతో భారీ సెట్టింగులతోనయనానందకరమైన నృత్యాలతో రెండున్నర గంటల నాటకంగా ఈనెల 25వ తారీఖు ను అదివారం సాయంత్రం 6గంటలకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఓపెన్ థియేటర్లో ప్రదర్శిస్తున్నామని తెలిపారు.విశాఖ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని నాటకాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.అధ్యక్షులు శర్వానీ, హేమంత్ సోనియా, నీతూ సింగ్, జగదీష్ పాల్గొన్నారు.

## శారదా పీఠం వార్షికోత్సవాలలో పాల్గొన్న నిత్య దైవారాధకుడు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



విశాఖ జిల్లాలో అత్యంత దైవ క్షేత్రాలులో ఒకటైన పెందుర్తి శారదా పీఠంలో ప్రతి సారి నిర్వహించే వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం పీఠాధిపతి స్వరూపనందస్వామి ఆధ్వర్యంలో నిర్వహించే వార్షికోత్సవాలు లో ముఖ్య అతిధుగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు పాల్గొనడం జరిగింది. వార్షికోత్స వాలు లో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు వేద పండితులు మంత్రోచ్చారణ లో భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం పీఠం వారు ఆలపించిన భక్తి గీతాలు ను భక్తి శ్రద్ధలతో ఆలకించి స్వరూపనంద స్వామి వారు వల్లించిన భోదనలు ఆలకించడం చేశారు. అనంతరం ముత్తంశెట్టి మాట్లాడుతూ శారదా పీఠం దైవత్వంలో ఉందంటే దానికి స్వరూప ంద స్వామి వారి కృషి ఎంతో ఉంది, నేను రాజకీయాల్లోకి రాక ముందు నుంచే స్వామివ వారితో దైవీకమైన అనుబంధం ఉంది. నేనే కాదు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికూడా స్వామి వారిని ఓ తండ్రి లా భావిస్తూ స్వామి వారిని ఆశీస్సులు తీసుకుంటారు స్వామివారికి నేను ఏకలవ్య శిష్యుడు లాంటి వాడిని, వార్షికోత్సవాలు ఎప్పుడు జరిగినా ఘనంగా పండుగలా నిర్వహించబడతాయి. వేలాదిగా భక్తులు సుదీర్ఘ ప్రాంతం నుంచి తరలివస్తారు కొన్ని సంవత్సరాల క్రితం పెందుర్తి ఓ ప్రాంతం లా ఉండేది ఇక్కడ శారదా పీఠవం వెలిచాకా మహా పుణ్యక్షేత్రం నగరంగా అభివృద్ధి చెందడంతో పాటు మంచి గుర్తింపు కూడా వచ్చింది. పీఠం వైభోతమానంగా ఉందంటే అది స్వామి వారికృషి అని నా జీవితంలో ఎన్ని ఉన్నా, ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా ఉన్నత పదవులు అదిరోహించినా నా మొదటి ప్రాధాన్యత దైవం కే అని ఇప్పుడు ఇక్కడ జరిగే వార్షికోత్సవాలు పాల్గొని మాత ఆశీర్వాదాలు తీసికోవడం నాకు ఎంతో సంతోషాన్ని అని మాత ఆశీర్వాదాలు మెండుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి రాష్ట్ర ప్రజలకు ఉండాలని కోరారు.

## నారా లోకేష్‌బాబు 'శంఖారావం'కు తరలివెళ్ళిన 55వ ఈతలపాక సుజాత, నాయకులు



జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

రాష్ట్ర మహిళా అధికారప్రతినిధి, 55వవార్డు కార్పొరేటర్ అభ్యర్థి డా.ఈలపాక సుజాత ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబు 'శంకారావం' నార్త్ నియోజకవర్గం బహిరంగ సభకు నార్త్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు పిలుపుమేరకు 55వ వార్డు నుండి వార్డు కమిటీ, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జి, బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జి.వీరుబాబు, ఎం.అప్పలనాయుడు, ఈ.ఈశ్వరరావు, బి.శ్రీకాంత్, ఎం.దేవి,డి.లీలావతి, జె.ప్రకాష్, పి.చంద్రరావు, టి.నేష్, జి.నాగరాజు, గిరి, జి.సుధ, కె.వాసుబాబు, ఎస్.చిన్నారెడ్డి. ఎస్.రమణఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారీ బాధ్యతగా వ్యవహరించాలి



### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి అధికారి ఎన్నికల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందని జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. ఇందులో ఎటువంటి మినహాయింపులు ఉండబోవన్నారు. సోమవార ఉదయం జిల్లాకలెక్టర్ కార్యాలయం వీడియో సమావేశ మదిరంలోజరిగిన జెకెసి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో త్వరలో ఎన్నికలు జరగనున్నాయని, ఇందుకోసం ఇప్పటికే నోడల్ అధికారులను నియమించినట్టు తెలిపారు. వారి భాధ్యతలు, విధులు గుర్తెరిగి పనిచేయాలన్నారు.ఇందులో ఏ ఒక్కరికి మినహాయింపు ఉండదన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఎటువంటి సెలవులు మంజూరుకాబడవని స్పష్టం చేసారు.న ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారులతోపాటు ఆయా శాఖల సిబ్బందిని కూడా వినియోగించుకోనున్నట్టుచెప్పారు. కొన్ని శాఖల అధికారులు,సిబ్బందికి ఎన్నికల నుంచి మినహాయింపు ఉన్నప్పటికి వారు కూడా ఎన్నికల విధుల్లో భాగమేనని గుర్తించాలన్నారు. ఎన్నికల విధుల్లో హాజరుకానట్టు రుజువైతే సంబంధిత శాఖాధికారి భాధ్యతవహించాల్సి ఉంటుందన్నారు.అర్హతకలిగిన ప్రతి ఒక్కరిని ఎని న్నికల్లో తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లారెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, డిఎలడిఒఆర్ పూర్ణిమాదేవి, పోలీస్,జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

## నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు ధర్మానగర్ ప్రాంతంలో 19లోల 80వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన నూతన సామాజిక భవనం ప్రారంభోత స్ వ కార్యక్రమంలో జీవీఎంసీ 55వ వార్డు కార్పొరేటర్ కె వియన్ శశికళ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరు వాత ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలులో భాగంగా మౌలిక వసతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా అగనంపూడి కేంద్రాలు సామాజిక నూతన భవనాలను కూడా నిర్మిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ రత్నాకర్ ఎడ్ల సిద్ధార్థ గంగ మహేశ్ దుప్పలపూడి శ్రీను ,55 వార్డు సీనియర్ నాయకులు సొండి సురేష్, బి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు



విశాఖపట్నం ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రా ష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా వచ్చి విన్నవించారు వారి వద్ద నుంచి సంబంధిత వినతిప్రతాలు దరఖాస్తులు తీసికుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరష్కరించారు మరికొన్ని సంబందిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## శబ్దంలేని శంఖారావం

### తెదేపా అక్రమ వారసుడు లోకేష్ సభకు ఉత్తరంలో స్పందన కరువు వైసీపీ నేత కెకె రాజు విమర్శ



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా లోకేష్ సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిదిలో నిర్వహించిన సభకు స్పందన కరువై చప్పగా సాగిందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విమర్శించారు. ఒక రాష్ట్ర స్థాయి నాయకుడిగా చెప్పుకునే తెదేపా అక్రమ వారసుడు లోకేష్ నిర్వహించిన శంకారావం సభకు కనీసం 2వేల మంది కూడా హాజరుకాకపోవడం ప్రజలకు పార్టీపై ఉన్న నమ్మకం ఏమిటో అర్థమవుతుందని అన్నారు. కనీసం సరైనప స్వాగతం ఏర్పాట్లు కూడా చేయలేని పార్టీ క్యాడర్ ప్రజల్లోకి ఎలా వెళ్ళగలరని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో విశాఖ ఉత్తర నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి సంక్షేమమే నారా లోకేష్ బహారంగ చర్చకు సిద్దమా అని సవాలు విసిరారు బహిరంగ చర్చకు లోకేష్ రాలేని పక్షంలో మీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు లేదా మీ పార్టీ ఈ నియోజకవర్గంలో ఉన్న దత్తపుత్రుడు విష్ణుకుమార్‌రాజు నీ వస్తే నేను దగ్గరుండి విశాఖ ఉత్తర నియోజకవర్గం లో మేము చేసిన అభివృద్ధి ఏమిటో చూపిస్తామని కె కె రాజు అన్నారు.

## విశాఖలో డాట్‌కామ్ కార్యకలాపాలు విస్తరణ

జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

డైనమిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో భారతదేశంలోని ప్రముఖ డిజిటల్‌రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫారమ్‌లో హౌసింగ్ డాట్‌కామ్ గణనీయమైన ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉందని హౌసింగ్.కామ్‌చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ అమిత్‌మసల్దాన్ వెల్లడించారు. అభివృద్ధిచెందుతున్న ప్రాంతాల్లోకి ప్రవేశించడంపై దృష్టి సారించడంతో,కంపెనీ రాబోయే మూడేళ్ళలో వార్షిక వృద్ధిరేటును రెండంకెలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2023 ఆర్థిక సంవత్సరం చివరినాటికి 200 శాతం ఆకట్టుకునే వృద్ధితో సహా, 2021లో ప్రారంభించినప్పటి నుండి విశాఖలో దాని గణనీయమైన విజ యాల ఆధారంగాహౌసింగ్ డాట్ కామ్ ఇప్పుడు సిటీ ఆఫ్ డెస్టినీలో తన ఉనికిని విస ంచడానికి సిద్దంగా ఉందన్నారు. విశాఖపట్నంలో ప్రముఖ సమగ్రడిజిటల్ రియల్ ట్టేట్ ప్లాట్‌ఫారమ్‌గా స్థిరప డినహౌసింగ్ డాట్‌కామ్‌నగరం యొక్క అభివృద్ధి చెందుతున రియల్ ఎస్టేట్ మా ర్కెట్‌లో అనేక వ్యాపార అవకాశాలనుదన్నారు.విశాఖలో ఆన్‌లైన గృహకొను గోలు దారుల కార్యకాలపాలు విల్లాలు ఫ్లాట్‌ల తర్వాత పెద్దక న్ఫిగర్ చేయబడిన అపార్ట్‌మెంట్‌లకు గుర్తించదగిన ప్రాధాన్యతను సూచిస్తున్నాయన్నారు.


**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
గవరపాలెం బ్రాంచ్ (కోడ్ : 11112)
అనకాపల్లి, అనకాపల్లి జిల్లా

**స్వాధీనత నోటీసు**
(రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ (కోడ్ : 11112), అనకాపల్లి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు : **1) లేటు మానస్ కుమార్ పట్నాయక్ యొక్క భార్య మరియు చట్టరీత్యా వారసులు శ్రీమతి దెబిస్మిత దాస్,** బారొ తిహిడి, పి.ఓ.బారో, భద్రక్, ఒరిస్సా-756130. **2) లేటు మానస్ కుమార్ పట్నాయక్ యొక్క తండ్రి మరియు చట్టరీత్యా వారసులు శ్రీ వెంకట రమణ పట్నాయక్,** ఫ్లాట్ నెం.53, శ్రీ శ్రీనివాసం అపార్ట్‌మెంట్, సైమన్ నగర్, రోహిత్ జిమెంటె ఎస్సార్ పెట్రోల్ బంక్ దగ్గర, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. **3) లేటు మానస్ కుమార్ పట్నాయక్ యొక్క తల్లి మరియు చట్టరీత్యా వారసులు శ్రీమతి సుసుమ పట్నాయక్,** ఫ్లాట్ నెం.4, మొదటి అంతస్తు, వెంకట సాయి నివాస్, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం-530046. **4) లేటు మానస్ కుమార్ పట్నాయక్, తండ్రి. వెంకట రమణ పట్నాయక్, భార్య మరియు చట్టరీత్యా వారసులు శ్రీమతి దెబిస్మిత దాస్,** పర్చేస్ ఆఫీసర్, కోరే ఆర్గానిక్స్ ప్రై లి., ఫ్లాట్ నెం.35, రోడ్డు నెం.1, జె.ఎన్ ఫార్మా సిటీ, ఐటిసి గ్యాస్ కంపెనీ దగ్గర, పరవాడ, విశాఖపట్నం-531021. **5) లేటు మానస్ కుమార్ పట్నాయక్ యొక్క భార్య మరియు చట్టరీత్యా వారసులు శ్రీమతి దెబిస్మిత దాస్,** డి.నెం.1-46/3, సెక్టార్-2, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం-530046. **6) లేటు మానస్ కుమార్ పట్నాయక్ యొక్క తండ్రి మరియు చట్టరీత్యా వారసులు శ్రీ వెంకట రమణ పట్నాయక్,** డి.నెం.1-46/3, సెక్టార్-2, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం-530046. **7) లేటు మానస్ కుమార్ పట్నాయక్ యొక్క తల్లి మరియు చట్టరీత్యా వారసులు శ్రీమతి సుసుమ పట్నాయక్,** డి.నెం.1-46/3, సెక్టార్-2, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం-530046. **8) లేటు మానస్ కుమార్ పట్నాయక్ యొక్క భార్య మరియు చట్టరీత్యా వారసులు శ్రీమతి దెబిస్మిత దాస్,** ఫ్లాట్ నెం.4, మొదటి అంతస్తు, వెంకట సాయి నివాస్, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం-530046. **9) లేటు మానస్ కుమార్ పట్నాయక్ యొక్క తండ్రి మరియు చట్టరీత్యా వారసులు శ్రీ వెంకట రమణ పట్నాయక్,** ఫ్లాట్ నెం.4, మొదటి అంతస్తు, వెంకట సాయి నివాస్, దువ్వాడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం-530046. **(HL- A/c No.40474353695, Suraksha - A/c No.40585508735)** వారు **తేది.27.11.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.15,94,906/- (అక్షరాల పదిహేను లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ఆరు రూపాయలు మాత్రమే) మరియు తేది.28.11.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.28.11.2023 న డిమాండ్ నోటీసును మరియు 16.12.2023 న సంక్షిప్త డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.15.02.2024 న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా **తేది.27.11.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.15,94,906/- (అక్షరాల పదిహేను లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ఆరు రూపాయలు మాత్రమే) మరియు తేది.28.11.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ (కోడ్ : 11112), అనకాపల్లి జిల్లా** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

**స్థిరాస్తి వివరములు**

జివిఎంసి విశాఖపట్నం పరిధిలోని, సబ్బవరం ఎస్.ఆర్.ఓ, గాజువాక మండలం, దువ్వాడ గ్రామం వద్ద గల ఫ్లాట్ నెం.4 యొక్క పడమర భాగం, పట్టా నెం.215, సర్వే నెం.28/1 లోని 145.12 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని 1/2 వాటాతో ఉన్న 72.56 చ॥గ॥లు లేదా 60.66 చ॥మీ॥లు విస్తీర్ణంలోని గల **వెంకట సాయినివాస్** నందు స్టిల్ట్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 650 చ॥అ॥లు మరియు 1300 చ॥అ॥లుతో గల మొదటి అంతస్తు **లేటు మానస్ కుమార్ పట్నాయక్, తండ్రి. వెంకట రమణ పట్నాయక్ గారి పేరున ఉన్న ఆస్తి విభజన దస్తావేజు నెం.5851/2021, తేది.09.08.2021** ప్రకారం. **స్థలం యొక్క హద్దులు : తూర్పు** : నందివెలుగు అనిల్ కుమార్ గారికి చెందిన ఫ్లాట్ నెం.4 లోని మిగిలిన స్థలం, **దక్షిణం** : 20 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : శ్రీ అమృత లింగేశ్వర నిలయం యొక్క గ్రూప్ హౌస్, **ఉత్తరం** : కర్రి విశ్వనాథం గారు వెన్నెల లక్ష్మీ కుమారి గారికి అమ్మిన ఖాళీ స్థలం **మొత్తం మొదటి అంతస్తు యొక్క హద్దులు : తూర్పు** : నందివెలుగు అనిల్ కుమార్ గారికి ఎదురుగా ఉన్న ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ప్రవేశం మరియు మెట్లు, **పడమర** : శ్రీ అమృత లింగేశ్వర నిలయానికి ఎదురుగా ఉన్న ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : లిఫ్ట్ మరియు బాల్కనీ.

తేది : 15.02.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : అనకాపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్

## గిరిజనుల పట్ల చిత్తశుద్ధిలేని వైసీపీ ప్రభుత్వానికి గిరిజనులు తగిన గుణపాఠం చెప్పాలి..



హుకుంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

గిరిజనుల పట్ల చిత్తశుద్ధి లేని వైసీపీ ప్రభుత్వానికి గిరిజనులు తగిన గుణపాఠం చెప్పాలని, అరుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పాచిపెంట శాంతకుమారి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర ప్రభుత్వం వలన గిరిజనులకు మోసాలకు అన్యాయలకు గురవుతున్నారని ఆరోపించారు. గిరిజన హక్కులు చట్టాలు భంగం కలుగుతుంటే నోరు మూసుకుని ఉంటున్న వైసిపి ప్రజాప్రతినిధులు గిరిజనుల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు.గిరిజన నిరుద్యోగులకు 100% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉన్న జి.ఓ ఎమ్మెస్ నెంబర్.3 రద్దు అయి నేటికీ నాలుగు సంవత్సరాలు అవు తున్న వైసిపి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ప్రేమ, జాలి, దయ, చూపించలేదని సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ కూడా దాఖలు చేయలని ప్రభుత్వం అన్నారు. చాలా జీఓ ఎంఎస్ నెంబర్ 3 లేకపోవడం వలన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉద్యోగ అవకాశాలలో, ఏకలవ్య పాఠ శాలలలో, పాడేరు మెడికల్ కాలేజీలో, ఐటీడీఏ పరిధిలో ఉపాధ్యాయ పోస్టులలో, జనరల్ డి.ఎస్సిలో కూడా గిరిజన అభ్య ర్థులకు చాలా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకి రావలసిన ఉద్యోగ అవ కాశాలు దీనివలన గిరిజనేతురులు లబ్ధి పొందుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలా అన్యా యమనీ ఇంత జరిగిన వైసిపి పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు మంత్రులు నోరు మెదపకుండా గిరిజనులకు మోసం చేస్తున్నారే తప్ప ఎటువంటి న్యాయం చేయాలేదఅన్నారు. గిరిజన ప్రజలారా మేలుకోండి భవిష్య త్తులో వైసీపీ రాష్ట్ర ప్రభుత్వము వలన చాలా ప్రమాదకరమన్నారు. గిరిజన నిరుద్యోగులకు గిరిజన ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని కోరారు. ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు అరకు వేలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాంగి గంగాధర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆదినారాయణ, కూడా రామలింగం, జే.వెంకటబాబు, కిల్లో జగన్నాథం, వల్లంగి రమేష్, పూజారి దామోదర్ గొల్లూరి పద్మ, కొర్రమితుల భాస్కర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణకు శ్రీకృష్ణ మందిర ప్రారంభోత్సవ ఆహ్వానం

### సాయికృష్ణకి ఆహ్వానపత్రం అందజేస్తున్న శ్రీకృష్ణ యువజన సంఘం సభ్యులు

మునగపాక,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మండల కేంద్రమైన మునగపాక సంతబయల నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణ దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కార్యక్రమానికి రావాలని శ్రీకృష్ణ యువజన సంఘం సభ్యులు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణకు ఆహ్వానం అందించారు. కమిటీ సభ్యులు సోమవారం సాయికృష్ణను కలిసి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను సాయికృష్ణకు అందజేశారు. కమిటీ సభ్యులు కర్రి కోటి, వేగి రామకృష్ణ, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనర్సింహం జయంతి వేడుకలు

### ఆదర్శప్రాయుడు అప్పలనర్సింహం -నివాళులర్పిస్తున్న బుద్ధ, ప్రగడ, పీలా



మునగపాక, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మాజీ పార్లమెంట్ సభ్యులు, స్వర్గీయ పెతకంశెట్టి అప్పలనర్సింహం అందరికీ ఆదర్శప్రాయుడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ మళ్ల సురేంద్ర అన్నారు. ఈ మేరకు సోమ వారం మండలంలోని నాగులాపల్లి గ్రామంలో స్వర్గీయ అప్పలనర్సింహం జయంతిని పురస్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అప్పలనర్సింహం విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో నిస్వార్థ రాజకీయాలకు కేరాఫ్ అప్పలనరసింహమని, ఆయన చేసిన సేవలు నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయాయన్నారు.అనేక పదవుల్లో చెరగని ముద్ర వేసుకొని, ఎంతో మందికి రాజకీయభిక్ష పెట్టారని గుర్తు చేశారు. అటువంటి మహానీయులను నేటితరం ఆదర్శంగా తీసుకుని ముందుగా సాగాలని ఆకాంక్షించారు. తన వద్దకు ఎవరు వచ్చినా సరే ఎంతో అప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలు పంచుకునే వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షులు మళ్ల ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, పెతకంశెట్టి రాజునాయుడు, దాడి ముసిలినాయుడు, యల్లపు వెంకటఅప్పారావు, మళ్ళ రాజేష్, మోరా రమేష్, పొలమరశెట్టి నాగు, మళ్ల కాళేశ్వరరావు, బొడ్డేడ అచ్చియ్య నాయుడు,మొల్లేటి సత్యనారాయణ, శరగడం సత్యనారాయణ,గుల్లేపల్లి సత్తిబాబు, రాపేటి శ్రీను, గోసాల గోవింద, శరగడం యోగి నాగేశ్వరరావు, మళ్ల కాళేశ్వరరావు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో వైసీపీని ఇంటికి సాగనంపాలి

### -జనసేన,టిడిపి కూటమిని గెలిపించుకోవాలి : మండల పార్టీ అధ్యక్షులు పరశురామ్

మునగపాక, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనం పాలని, జనసేన, టీడీపీ కూటమిని గెలిపించుకోవాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం అన్నారు. మండల ప్రాంతం చూచుకొండ,వెల్లిపాలెం గ్రామాల్లో ఆదివారం రాత్రి జనసేన పార్టీ గ్రామ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని తెలిపారు. ప్రజలు జనసేన టిడిపి ఓటుని గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గ్రామస్థాయిలో కమిటీలు రానున్న 50 రోజులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వి.వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్, ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్, మాజీ సర్పంచ్ పెంటకోట నరసింహారావు, బూత్ కమిటీ సభ్యులు కొల్లి సంజయ్ గ్రామ శాఖ అధ్యక్షులు బి.కిరణ్ గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## మునగపాకలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

### శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ మంత్రి అమర్నాథ్, ఎమ్మెల్యే కన్నబాబు, బొడ్డేడ ప్రసాద్



మునగపాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగపాక బైపాస్ రోడ్డును ఆనుకొని గోగుల వెంకన్న కుటుంబీకులు శ్రీ సీతారామ దేవస్థానం ఇచ్చిన స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో శంకుస్థాపన నిర్వహించారు. సోమవారం ఉదయం 10-34 నిమిషాలకి వేద పండితులతో మంత్రోచ్ఛారణ మధ్య భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్,యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నబాబు రాజు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గంగాధర్ అప్పయ్యనాయుడు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, మునగపాక పిఏసిఎస్ వైస్ పర్సన్ కోనపల్లి రామ్మోహనరావు,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 6000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## టిబి ముక్తి పంచాయితీ కమిటీ మీటింగ్

పీఎం పాలెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఛాంబర్లో టిబి ముక్తి పంచాయితీ కమిటీ మీటింగ్ జరిగింది. దీనికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీశ్వర్ రావు చైర్మన్, డా.పూర్ణేంద్ర, డిటిసిఓ కన్వీనర్ గాను వ్యవహరించడం జరిగింది. ఈ టీబీ ముక్తి పంచాయితీలో డిస్ట్రిక్ట్ పంచాయితీ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ పిజే శ్రీనివాసరావు, ఎన్‌పిఎంపీఎం నుండి డా.రామారావు, సాంటి ఎంపిహెచ్ డాక్టర్ అయినటువంటి డా.రమేష్ హాజరయ్యారు. మన దేశం నుండి టీబీని 2025 నాటికి అంతమొందించే ప్రణాళికలో భాగంగా దేశం మొత్తం ఈటీబీ ముక్తి పంచాయితీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలో గత సంవత్సరం 2023లో జనవరి నుండి డిసెంబరు వరకు జరిగినటువంటి టిబి టెస్టులు వాటి నుండి వచ్చిన పాజిటివ్ కేసుల నిక్షయ్ వివరాలను సెంట్రల్ టీబీ డివిజన్ వారు ఇచ్చిన ప్రొఫార్మాలో పొందుపరచగా మన జిల్లా నుండి 5 గ్రామ పంచాయితీలు అర్హతలు సాధించాయి. ఈ ఐదు గ్రామ పంచాయితీలు పెందుర్తి మండలం సొంటియం పిహెచ్సి పరిధిలో ఉన్న చింతల అగ్రహారం, గొరపల్లి, సరిపల్లి, ఎస్ఆర్ పురం, వలిమరక. ఈ సందర్భంగా డా.పి.జగదీశ్వర్ రావు, డా.పూర్ణేంద్ర అమల పంచాయితీలకు పై ఐదు గ్రామాల పంచాయితీలకు ఐదు పరిశీలనా కమిటీలను వేసి వారిద్వారా ఈ ఐదు గ్రామాలలో పునః పరిశీలన చేసి తదుపరి ఆ వివరాలను కమిటీ వారికి అందించాలని టిబి డివిజన్ వారికి పంపించి అర్హత పొందిన గ్రామాలకు టిబి పంచాయితీ శ్రీ పంచాయితీగా ప్రకటిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కమిటీ మెంబర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది నాగభూషణం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దుచ్చరపాలెం వేదికగా మూడు మండలాల సిపిఎం నాయకుల అత్యవసర సమావేశం

### ప్రజల పక్షాన నిలబడి పోరాటాలే కాదు పోటీలకు తాము సిద్ధమే : సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ప్రజల పక్షాన నిలబడి పోరాటాలే కాదు పోటీలు కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రజలు ఆశీర్వదించి తమను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాలి అన్నారు. గురువారం జీకేవీధి మండలం దుచ్చరపాలెం వేదికగా చింతపల్లి జికెవిది కొయ్యూరు మూడు మండలాల సిపిఎం పార్టీ ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కార్యవర్గ సభ్యులు బోనంగి చిన్నయపడాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రతి సమస్య మీద పోరాటం చేసిన పార్టీగా సిపిఎం పార్టీ ఉందన్నారు. బాక్సైటు పోరాటాలు మొదలుకొని రోడ్లు కరెంటు మంచినీరు విద్య వైద్యం గిరిజన చట్టాలు హక్కులు గిరిజన భూ హక్కుల చట్టం 1/70 భారత రాజ్యాంగం 5 6 షెడ్యూల్ రక్షణ జీవో నెంబర్.3 చట్టబద్ధత హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాటం కాఫీ మిరియలు వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధరలు అడవుల సంరక్షణ పోరుబాట స్థానిక సమస్యలు పరిష్కారం కోసం పోరాటంతో పాటు సేవ కార్యక్రమాలు గ్రామాలలో మెడికల్ క్యాంపులు హాస్టలల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు కోసం అధికారుల కు ఒత్తిడి తెచ్చిన పార్టీగా సిపిఎం పార్టీ ఛాంపియన్‌గా నిలుస్తుందని అన్నారు. ఇన్ని పోరాటాలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా ప్రజల మీద భారాలు మోపినప్పుడు ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ఎదురొడ్డి నిలబడి పోరాటం చేసిన ఘనత సిపిఎం పార్టీదేనన్నారు. వీటితోపాటు నూతనంగా ఏర్పడిన జిల్లాలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమని పోరాటం చేస్తున్నామని కాఫీ మొక్కజొన్న పసుపు చింతపండు అడ్డాకులు లాంటి చిన్న తరహా పరిశ్రమలు పెట్టొచ్చుని వాటి ద్వారా గిరిజన నిరుద్యోగ యువత యువకులకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. పోరాటాలు ఉద్యమాలే కాకుండా రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ కూడా చేసి చట్ట సభల్లో ప్రజల గొంతు వినిపించడానికి సిపిఎం పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేసిన కేంద్ర బిజెపి పార్టీలో అవకాశవాదంగా ఉన్న రాష్ట్ర పార్టీలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చింతపల్లి మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, జీకేవిధి మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు, కొయ్యూరు మండల కార్యదర్శి మూర్తి సూరిబాబు, గడుతూరి సత్యనారాయణ, చంటిబాబు బాలయ్య, చిరంజీవి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ మద్దతుగా.. పి.గొందూరు, కొత్త పాడేరు గ్రామాల్లో శంఖారావం

పాడేరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గం పాడేరు మేజర్ పంచాయితీలో పి.గొందూరు, కొత్త పాడేరు గ్రామాల్లో శంఖారావం కార్యక్రమం నారా లోకేష్‌కి చేపట్టిన కార్యక్రమం మద్దతుగా కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన శంఖారావం సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాలను టిడిపి ప్రభుత్వం ఏర్పడి తర్వాత ప్రజలు చేరుకునేటటువంటి విధంగా తెలిపారు. వైసిపి రాక్షస పాలనైనటువంటి వైఎస్సార్సీపి ప్రభుత్వంపై మన గిరిజనులకు అన్యాయం జరిగింది తప్ప మన గిరి విద్యార్థులు విద్యార్థినీలకు టీచర్లు నోటిఫికేషన్ జారీ చేసి, అ జీవో నెంబర్.3 ఈ వైఎస్సార్సీపి గవర్నమెంట్‌లో అమలు చేయకపోవడం వల్ల గిరిజనులకు రావాల్సినటువంటి డీఎస్సీ ఎస్టీటీ 87 పోస్టులు కేవలం 3 పోస్టులతో భర్తీ చేయవలసినటువంటి రిజర్వేషన్ ప్రక్రియ జరిగిందని ఈ ప్రభుత్వం వల్ల జీవో నెంబర్.3 అమల్లో లేనందున ఈరోజు ఓసీ, బీసీ, ఎస్సీ కులాలు వాళ్ళు మనతో పోటీ పడుతున్నారనీ దానికి కారణం వైఎస్సార్ ప్రభుత్వం అని కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు. మాజీ మంత్రి ఎం.మణికుమారి మాట్లాడుతూ గిరిజన గ్రామాలు బాగుపడ్డాయి అంటే తెలుగుదేశం పార్టీ వల్ల అని తెలియజేస్తూ తన రూలింగ్ టైంలో గిరిజన గ్రామాలకి 2900 సింగిల్ లైన్ విద్యుత్ని తెచ్చామని, ప్రాథమిక స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1999, 2003, 2004 జీవో ప్రకారం మెగా డీఎస్సీ పోస్టులు గిరిజనులకు తీసిన ఘనత తెలుగుదేశం పార్టీ అని మనికుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్ ఉషారాణి, మాజీ సర్పంచ్, వార్డ్ మెంబర్ రంజిత్, వార్డ్ మెంబర్ మాజీ చిట్టిబాబు, వార్డ్ మెంబర్ వసంతకుమారి, ఆంజనేయ స్వామి సేవా సంఘం లక్ష్మణ్, ఎస్ అప్పారావు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు యువకులు పాల్గొన్నారు.

## శివశక్తినగర్ రోడ్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

20న మంగళవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి శివశక్తి నగర్ ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా శివశక్తి నగర్ రోడ్, అయ్యప్పనగర్ వై.ఎస్.ఆర్ కాలనీ, గాయత్రీ విద్య హాస్పిటల్, కార్పెంటర్స్ కాలనీ, వికలాంగుల కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## మహిళలకు మానిసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

పీఎం పాలెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



విశాఖపట్నంలో 72 వార్డులో మధురవాడ పరిధిలో ఉన్న మారికవలసలో ఏపిటిడబ్ల్యుఆర్ స్కూల్, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ హాస్టల్‌లో వాసవ్య మహిళ మండలి సభ్యులు మానసిక ఆరోగ్యంపై అవగాహన నిర్వహించారు. విద్యార్థులకు, మహిళలకు మానసిక ఆరోగ్యం, భౌతిక శరీర ఆరోగ్య పట్ల ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వివరించామని విద్యార్థులు వయసు పెరిగే కొద్దీ, ఎటువంటి మార్పులు వస్తాయో, మార్పులకు ఎలా అర్థం చేసుకోని ప్రవర్తించే విధానాన్ని తెలిపామన్నారు. బాల్య వివాహాలు వలన వచ్చే సామాజిక సమస్యలు ఆరోగ్య సమస్యలు గురించి వివరిస్తూ బాల్య వివాహాలు నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ, విద్యార్థులందరి చేత ప్రతిజ్ఞ చేయించామన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్, మాధవి గణపతి, ప్రాజెక్టు ఆఫీసర్, ఓ.బి.సునీత, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్, కే.వి.పార్వతి, ఎస్.రాశి పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ పథకం చేతి వృత్తి కళాకారులకు వరం : బీజేపి కన్వీనర్ కేఎన్ఆర్



గాజువాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

గాజువాక జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం శ్రీ బంగారమ్మ ఆలయం వద్ద వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జీవీఎంసి ఆద్వర్యంలో జరిగింది. సోమ వారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశంలో ప్రతి పేదవానికి అండగా వుంటూ పియం మాతృ వందన పథకం నుండి పిఎం స్వనిధి, ముద్ర లేన్, ఆవాస్ యోజన, ఉజ్వల వంటి పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. దేశంలో రోడ్లు, విమానయానం, రైల్వే, పోర్టులను అభివృద్ధి పరచారని అన్నారు. భారత దేశాన్ని 2047 నాటికి విశ్వ గురువుగా, వికసిత భారత దేశంగా ఆర్థికంగా మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. అందుకు అనుగుణంగా అందరం పాటుపడాలని అన్నారు. పిఎం విశ్వకర్మ పథకంలో పద్దెనిమిది రకాల చేతి వృత్తి కళాకారులకు శిక్షణ ఇచ్చి, రోజుకు ఐదు వందల రూపాయల స్టైఫండ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. కుట్టు మిషన్ వంటి పరికరాలు కొనుగోలుకి పదిహేను వేల రూపాయల నగదు ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. వ్యాపారం వృద్ధి చేసుకోవడానికి లక్ష రూపాయల లోను బ్యాంకు ద్వారా అందజేస్తారని అన్నారు. నిరుద్యోగులు ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గాజువాక పంతులు బస్ స్టాప్ వద్ద తమ కార్యాలయం ఉచితంగా నమోదు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మహిళామోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.రోహిణి, మండల అధ్యక్షులు కానూరు అప్పలరాజు, వార్డు అధ్యక్షులు బి.శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు నున్నా శ్రీరామమూర్తి, సునీల్, జగదీష్ తదితర నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## రేపు లీలా మాధవ్ స్వామి వార్ల కళ్యాణం



మాధవధార, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం మాధదారలో వెలసిన లీల మాధవస్వామి ఆలయం లో లీలా మాధవ్ స్వామి వార్ల కళ్యాణం ఫిబ్రవరి నెల 20న సాయంత్రం ఐదు గంటలకు అత్యంత వైభవంగా నిర్వహించబడునని ఆలయ అర్చకులు సనపల వరాహ నరసింహం, సనపల శ్రీనివాసం, సనపల గోవిందస్వామి, సనపల రవీంద్ర తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో మాట్లాడుతూ ఈనెల 25న మూడో ఆదివారం, మార్చ్ 3, 4వ ఆదివారం సందర్భంగా ఆలయ ఆవరణలో దాతల సహాయంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసంతర్పణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లీలా మాధవ స్వామి కళ్యాణం సింహాచల దేవస్థానం అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడునని అనంతరం స్వామివారి ప్రసాద వితరణ జరుగునని పేర్కొన్నారు. అదే రాత్రి వేణుగోపాల స్వామి వారి కళ్యాణం కూడా నిర్వహించబడునని తెలిపారు. అనంతరం లీలా మాధవ్ స్వామి, రుక్మిణి వేణుగోపాల స్వామి తిరువీధి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. లీలా మాధవ్ స్వామి తిరువీధి కార్యక్రమం మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో భజన కార్యక్రమంతో పాటు ఆలయ అర్చకులు సనపల వరాహ నరసింహ ఆధ్వర్యంలో పుర వీధుల గుండా తీరు మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాని భక్తుల సహాయంతో, దాతల సహాయంతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వామి వారు ప్రతి ఏటా భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని కళ్యాణం సందర్భంగా మాధవదార పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు జరుగునని, మహిళలు రోడ్లను శుభ్రపరిచి, ముగ్గులతో స్వామివారిని ఆహ్వానించాలని అర్చకులు విన్నమించుకున్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

### 60రోజులలో తెదేపా.. జనసేన ప్రభుత్వం వస్తుంది -విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా చూస్తాం -ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం సిఎం జగన్ -సీఎం జగన్‌కు చిప్ పాడైందని.. అందుకే రాప్తాడు సిద్ధం సభలో పట్టపగలు సెల్ టార్చ్ వేయమన్నారు -గాజువాక ఎమ్మెల్యే అవినీతి పరుడు -అగనంపూడి టోల్ గేట్ ఎత్తివేయిస్తాం -సైకిల్ ప్రజల చైతన్య రథం.. గాజు గ్లాస్‌లోనే ప్రజలు టీ తాగుతారు -జగన్‌ను ఫుట్‌బాల్ ఆడే సమయం వచ్చింది -నారా లోకేష్ వార్నింగ్

గాజువాక, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త



సీఎం జగన్‌కు చిప్ పాడైందని.. రాప్తాడు సిద్ధం సభలో పట్టపగలు సెల్ టార్చ్ వేయమన్నారని, ఒకవేళ ఆయనకు రేచీకటి ఉందేమోనని తెలుగు దేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేశ్ ఆరోపించారు. సోమవారం గాజువాక నియోజకవర్గం లంకావారి మైదానంలో మధ్యాహ్నం 1గం నుంచి 3గం వరకు జరిగిన శంఖారావం సభలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌పై, వైసీపీ ప్రభుత్వంపై లోకేష్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం జగన్ ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం అని మండిపడ్డారు. రుషికొండకు బోడిగుండు కొట్టి, అక్కడ భవనాలు నిర్మించడానికి రూ.500 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. 2 నెలల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, ఆ భవనాలను ప్రజా అవసరాల కోసం వాడుతామని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగ కుండా చూస్తామని, వాటికి సంబంధించిన భూములను పరిరక్షిస్తా మని స్పష్టం చేశారు. జగన్‌ను ఫుట్‌బాల్ ఆడే సమయం వచ్చిందని నారా లోకేష్ వార్నింగ్ ఇచ్చారు. జగన్ ఒక భస్మాసురుడని, ఐరెన్ లెగ్ అని, అధికారంలోకి వచ్చిన తర్వాత కిడ్నాప్, హత్యలు, భూ ఆక్రమణలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యులు కిడ్నాప్ అయ్యారని, ఎమ్మార్వోను కూడా హత్య చేశారని ప్రస్తావించారు. రాప్తాడులో సీఎం జగన్ సభకు కవరేజ్ కోసం వచ్చిన ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై వైసీపీ కార్యకర్తలు విచక్షణ రహితంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకిల్ ప్రజల చైతన్య రథమని, గాజు గ్లాస్‌లోనే ప్రజలు టీ తాగుతారని, ఒకవేళ టీను జగన్ బంగారం గ్లాస్‌లో తాగుతారేమోనని ఎద్దేవా చేశారు. ప్రజలను జగన్ నవ మోసాలు చేశారు. రైతులు, భవన నిర్మాణ కార్మికులు ఎంతో మంది ఫ్యాన్‌కు ఉరేసుకొని చనిపోయా రని ఆందోళన వ్యక్తం చేశారు. రెక్కలు విరిగిన ఫ్యాన్‌ను బయట పడవేసే సమయం వచ్చిందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. నవరత్నాలు కాదు నవ మోసాలు చేశారని దుయ్యబట్టారు. రైతులకు కేవలం 4 గంటల ఉచిత విద్యుత్ మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. వై నాట్ 175 అని వైసీపీ అంటోందని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ధ్వజమెత్తారు.వై నాట్ స్టీల్ ప్లాంట్, వై నాట్ డీఎస్సీ, వై నాట్, మద్యపాన నిషేధం.. వై నాట్ జాబ్ క్యాలెండర్ అని ఎందుకు అనడం లేదు అని ప్రశ్నించారు. సైకో ఫొటోతో సిద్ధం ఫ్లెక్సీలు ఎక్కడ పడితే అక్కడ పెడుతున్నారని మండిపడ్డారు. జగన్‌ను అధికారంలో నుంచి దించడానికి సొంత చెల్లి ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సైతం సిద్ధం అంటోందన్నారు. వైసీపీ హయాంలో అన్ని వస్తువుల ధరలు పెంచారని అందుకే సూపర్ 6 అమలు చేస్తామని తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే అవినీతి పరుడని ఆయన ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఎప్పుడూ మాట్లాడలేదని నిలదీశారు. వైసీపీ అక్రమాలపై జ్యూడీషియల్ విచారణ జరిపిస్తామని అన్నారు. గాజువాకలో ఉన్న టోల్ గేట్‌ను ఎత్తి వేస్తామని కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ఛార్జీలు పెంచుకుంటూ పోవ డమే జగన్ పని అని నారా లోకేష్ మండిపడ్డారు. వైసీపీ పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు, 3 సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఖరికి చెత్తపై కూడా పన్ను వేసిన ఘనత జగన్‌ది అని ధ్వజమెత్తారు. రేపో, మాపో గాలిపై కూడా పన్ను వేస్తారేమో అని ఎద్దేవా చేశారు. వంద సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక సీఎం జగనే అని ఆరోపించారు. ఇంటింటికి వచ్చి వాలంటీర్లు అబద్ధాలు చెబుతున్నారని లోకేశ్ మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు తీసేస్తారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, భారతదేశానికే సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తమదని లోకేశ్ హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రకు కనీసం ఒక్క పరిశ్రమ అయినా జగన్ తీసుకొ చ్చారా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఏకంగా విశాఖ ఉక్కును సైతం అమ్మేస్తున్నారని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయకుండా చూసే బాధ్యత తనదని లోకేష్ పేర్కొన్నారు. గంగవరం పోర్టు బాధితు లను ఆదుకునే బాధ్యత తీసుకుంటానన్నారు. ఏపీఐఐసీ బాధితుల సమస్య రెండేళ్లలో పరిష్కరిస్తామని లోకేశ్ అన్నారు. తన మీద 22 కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ అవినీతిపై చర్చకు సిద్ధం దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. తన రెడ్ బుక్‌పై కేసు పెట్టారని, అక్రమార్కుల పేర్లు ఇందులో ఉన్నాయని నారా లోకేష్ హెచ్చరించారు. టీడీపీ, జనసేన మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారని, వారి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బాబు సూపర్ 6తోపాటు, ఇతర గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికే నామినేటెడ్ పదవులు ఇస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెదేపా, జనసేనను ప్రజలు అశ్వీరదించాలని అఖండ విజయం చేకూర్చాల ని కోరారు. గాజువాక మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్య క్షతన జరిగిన సభలో విశాఖ పార్లమెంటరీ తెదేపా ఇంచార్జ్ శ్రీభరత్, జనసేన నాయకులు కోన తాతా రావు, కార్పొరేటర్లు, వార్డ్ తెదేపా అధ్యక్షులు, మహిళనేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెతకం శెట్టి అప్పల నరసింహానికి ఘన నివాళి



పీఎం పాలెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ప్రజా సేవకే జన్మించిన స్వర్గీయ పెతకం శెట్టి అప్పల నరసింహం విగ్రహానికి జీవీఎంసీ వార్డ్ పిఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీ జంక్షన్‌లో పూల మాలలు వేసి, వారి సేవాగుణాన్ని, టిడిపికి చేసిన సేవ గురుంచి, పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల గూర్చి, నాయకులపై, కార్యకర్తలను ప్రేమించే వారి మనస్సు గురుంచి, న్యాయం కోసం వారు చేసే పోరాటం గురుంచి, విగ్రహ స్థాపకులు ఆనందబాబు గొల్లంగి రాష్ట్ర టీడీపీ బీసీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ గరే గురునాథ్, వార్డ్ టీడీపీ బీసీ ప్రెసిడెంట్ రెడ్డి సత్యనారాయణ, టీడీపీ సీనియార్ నాయకులూ కొరగంజి సూరిబాబు, పెతకం శెట్టి అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం

గాజువాక, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త



విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్దిదారులకు ఆర్థిక సహాయం పంపిణీ సోమవారం టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం ఇన్చార్జ్ ఉరుకూటి రామచంద్ర రావులు పాల్గొని లబ్దిదారులకు చెక్‌లు అందించారు. సుమారు 47మంది లబ్ధిదారులకు చెక్కులు మొత్తం 39లక్షల 13 వేలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే నాగిరెడ్డి, ఇన్‌చార్జ్ చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కార్యకర్తలు నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వయసు చిన్నది.... మనసు పెద్దది

### -స్ఫూర్తి అనాధ ఆశ్రమానికి అండగా ఐదవ తరగతి పిల్లలు

గాజువాక ఫిబ్రవరి 19,ప్రభాతవార్త



జీవీఎంసీ 58వవార్డ్ పరిధి పిలకవాని పాలెం లక్కీ అమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఐదవ తరగతి పిల్లలు పెద్ద మనసు చాటుకున్నారు. కొద్ది కొద్దిగా వారు పాకెట్ మనీ కింద దాచుకున్నటువంటి డబ్బులు పోగుచేసి సోమవారం స్ఫూర్తి అనాధ ఆశ్రమానికి విరాళంగా అందజేశారు. అనాధ ఆశ్రమంలో ఉన్నటువంటి బాలికలకు ఒక రోజు అల్పాహారం అందించుటకు గాను డబ్బులు స్ఫూర్తి ఆర్గనైజ్ అధినేత రాజేష్ కు అందజేశారు. దానితోపాటు పాత బట్టలు సైతం పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్కీ అమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ ఏ వాసుదేవరావు, అరుణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, గర్భిణులలో రక్తహీనత గలుగకుండా చర్యలు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



జిల్లాలో విద్యార్థులు, గర్భిణులు రక్తహీనతకు గురి కాకుండా ప్రణాళికాయుతంగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై సోమవారం ఆయన జిల్లాలోని పి.హెచ్.సి.ల డాక్టర్లు, మండల విద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే గ్రామాలు, సచివాలయ పరిధిలో రక్తహీనత వున్నదో గుర్తించి తగిన పౌష్ఠికాహారం, మందులు వాడేవిధంగా చూడాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను గూర్చి మండలాలు, పాఠశాలల వారిగా విద్యార్థులలో కలిగిన రక్తహీనత గురించి సమీక్షించారు. తరువాత గర్భిణుల గూర్చి చర్చించారు. కొన్ని మండలాలు, ప్రాంతాలలో తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించి తగిన విధంగా పౌష్ఠికాహారం, మందులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో కొంతమందికి మాత్రమే రక్తహీనత కలగడానికి గల కారణాలను తెలుసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు, వసతి గృహాలలో వున్న విద్యార్థులకు, గర్భిణులకు పౌష్ఠకాహారంపై తగిన అవగాహన చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ద్వారా పూర్తి అవగాహన కలిగించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఏ.హేమంత్, జిల్లా విద్యాధికారి మహలక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమాధికారి అనంతలక్ష్మి, జిల్లాలోని మండల విద్యాధికారులు, పి.హెచ్.సి.ల డాక్టర్లు పాల్గొన్నారు.

# నేతలతో అధికారులు సమన్వయం అవసరం: ఎంపిపి రమేష్

### సమస్యలు పరిష్కారంకాని సమావేశం ఎందుకు? -సర్పంచులు, ఎంపిటిసిలు ఆసక్తిగా సాగిన 'మండల పరిషత్ సర్వసభ్య సమావేశం'



కొయ్యూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త

అధికారులంతా స్థానిక ప్రజాప్రతినిధుల తోనూ, నేతలతో సమన్వయంగా ముందుకుసాగి తేనే ప్రభుత్వఫలాలు సక్రమంగా, సకాలంలో ప్రజలకు చేరుతాయని, అభివృద్ధి పనులు త్వరితగతిన ముందుకుసాగుతాయని ఎంపిపి బడుగురమేష్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మండలపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యధాప్రకారం వివిధ శాఖలవారీగా అధికారులు తమతమ శాఖలప రిధిలో జరుగుతున్న, జరగనున్న పనులన వివరించారు. ఈ సంధర్భంగా జెడ్పీ టిసి వారానూకరాజు, డౌనూరుఎంపిటిసి బిడిజనఅ ప్పారావు, యు.చీడిపాలెంఎంపిటిసి మాధవరావు, చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ కలుగుజేసుకుని అంగనవాడికేంద్రాలకు పాడైనగుడ్లు సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తూ, కేంద్రాలపై సిడిపిఓ,సూపర్‌వైజర్ల పర్యవేక్షణ కొరవడిందన్నారు. అలాగే స్థానికంగా ప్రజాప్రతినిధులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. అలాగే కోతుల నివారణకు ఫారెస్టుఅధికారులు చర్యలు తీసుకోవాలని, మారుమూల గ్రామాల్లో ఇంకా మంజూరుకావాల్సిన రోడ్ల నిర్మాణాలకుగాను ఫారెస్టుశాఖ అనుమతులు ఇవ్వాలని జెడ్పీటిసి నూకరాజు కోరారు. కాగా ఎంపిపిరమేష్ మాట్లాడుతూ-వాతావరణంలో మారుతున్న మార్పుల దృష్ట్యా గ్రామాల్లో ప్రజల ఆరోగ్యంపట్ల వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో విధిగా స్ప్రేయింగ్ చేయించాలని పంచాయితీకార్యదర్శులను సూచించారు. స్థానిక మహిళాపోలీసులు ప్రతీరోజూ అంగనవాడికేంద్రాలను పర్యవేక్షించాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులతో అధికార్లు సమన్వయంగా ముందుకుసాగకపోతే ప్రభుత్వం రూ,లక్షల్లో ఖర్చుచేస్తున్న కొన్నిపథకాల నిధులు వృధా అవుతాయని అభిప్రాయపడ్డారు.సమస్యలు పరిష్కారంకాని సమావేశాలెందుకు?:సర్పంచులు ,ఎంపిటిసిలుఇదిలాఉండగా ప్రతీసరవ్వ భ్యసమావేశంలో స్థానికసర్పంచులు, ఎంపిటిసిలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపించడంలేదని,అటువంటప్పుడు సమావేశాలెందుకని? కొంతమంది సర్పంచులు, ఎంపిటిసిలు ఆవేదన వ్యక్తంచేసారు. సోమవారం జరిగిన సర్వసభ్యసమావేశనికి చాలామంది సర్పంచులు,ఎంపిటిసిలు గైర్హాజరవగా, హాజరైనవారు ఇలా ఆవేదన వ్యక్తంచేయడం చర్చనీయాంశమైంది. అధికారుల తీరుతో తాము ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామంటూ కొంతమంది సర్పంచులు,ఎంపిటిసిలు ఆగ్రహం వ్యక్తంచేసారు. కాగా ఈ సర్వసభ్యసమావేశంలో ఎంపిడిఓ లాలంసీతయ్య, ఎస్ఎంఐజెఇ రామకృష్ణ, సిడిపిఓ విజయకుమారి, ఎటిడబ్ల్యుఓ క్రాంతి కుమార్,విద్యాశాఖాధికారి రాంబాబు, వ్యవసాయాధికారిణి ఉమాదేవి, హౌసింగుశాఖ గోవిందు, ఎపిఓ రాజు, ఎపిఎం ప్రసాద్, డిటి సీతారామ్, విద్యుత్‌శాఖ ఎఇ నాగేశ్వర్రావు, వైద్యాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, మండలసర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు తదితరులు పాల్గొన్నారు.



# 'అనిశెట్టి చిరంజీవి'ని పరామర్శించిన 'అనిత'



కొయ్యూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త

అకస్మాత్తుగా గుండెసంభంధిత సమస్యకు గురై,చికిత్స పొంది గతకొన్నిరోజులుగా విశ్రాంతితీసుకుంటున్న టిడిపినేత, మేమున్నాము కోవిడ్19టీం అధ్యక్షుడు అనిశెట్టిచిరంజీవిని ఆదివారంరాత్రి టిడిపి తెలుగుమహిళ రాష్ట్రఅధ్యక్షురాలు, మాజీఎమ్మెల్యే వంగలపూడి అనిత పరామర్శించారు. ప్రస్తుత్తం చిరంజీవి ఆరోగ్యపరిస్థితి, అందుతున్న వైద్యతీరును ఆరాతీసారు. మరికొద్దిరోజులు విశ్రాంతితీసుకుని సంపూర్ణఆరోగ్యంతో మరలా పార్టీకార్యకలాపాల్లో చురుగ్గా సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఇదిలాఉండగా అకస్మాత్తుగా గుండెసంభంధిత సమస్యకు గురవడంతో విశాఖపట్నం చికిత్సకు తరలించిన అనిశెట్టిచిరంజీవిని జిసిసిమాజీచైర్మన్, టిడిపినేత ఎంవివిప్రసాద్ రెండురోజులపాటు అక్కడే ఉండి యోగక్షేమాలు చూసిన విషయం విధితమే. కాగా ప్రస్తుతం అనిశెట్టిచిరంజీవి పూర్తిగా కోలుకున్నట్టు కుటుంబీకులు తెలిపారు.

# నిద్రిస్తున్నవేళ పక్కనే 'మొబైల్' అనర్ధమే..!

### కనీసం మూడు అడుగుల దూరంలో ఉంచాలి : వైద్యాధికారిణి డా.మనోజ్ఞ

కొయ్యూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త



నిద్రిస్తున్నవేళ చాలామంది తమకు ప్రక్కనే మొబైల్‌ఫోన్ ఉంచుకోవడం ఎన్నో అనర్ధాలకు దారితీస్తుందని రాజేంద్రపాలెం పిహెచ్‌సివైద్యాధికారిణి డా.మనోజ్ఞ సోషల్‌మీడియా వేదికగా అప్రమత్తం చేస్తున్నారు. నిద్రిస్తున్న సమయంలో ప్రతీఒక్కరూ మొబైల్‌ఫోన్‌ను తమకు కనీసం మూడు అడుగుల దూరంలో ఉంచుకోవాలన్నారు. అలాకాక నిద్రిస్తున్న పక్కనే పెట్టుకోవడం వలన సెల్‌ఫోన్ యొక్క రేడియేషన్ ప్రభావంతో ఉదయం లేవగానే, అసవసర ఆందోళనగా, తీవ్రమైన తలనొప్పిగాను ఉండి ముందుముందు మరిన్ని అనర్ధాలు వచ్చే ప్రమాదముందన్నారు. మరిముఖ్యంగా నిద్రిస్తున్న చిన్నపిల్లల ప్రక్కనే మొబైల్‌ఫోన్‌ను ఉంచడం వలన ఆ రేడియేషన్‌తో పిల్లలకు బ్రెయిన్‌ట్యూమర్ వంటి అనర్ధాలు వస్తాయని తెలిపారు. ఈ అనర్ధాలను ప్రతీఒక్కరూ గుర్తెరిగి నిద్రిస్తున్నవేళ కనీసం మూడుఅడుగుల దూరంలోనైపై మొబైల్‌ఫోన్‌ను ఉంచుకోవాలని సూచించారు. కాగా సోషల్‌మీడియా వేదికగా డా.మనోజ్ఞ ఆరోగ్యచిట్కాలు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# పోలీసుల అదుపులో 'నల్లబిల్లి' గిరిజనుడు..?

### ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త

మండలంలోని మంప పోలీసుస్టేషన్ పరిధిలోని అతిమారుమూల బూదరాళ్ల పంచాయితీ, నల్లబిల్లి గ్రామానికి చెందిన సీందరి రామారావు అనే గిరిజనుడ్ని మావోయిస్టు ఇన్‌ఫార్మర్ అనే అనుమానంతో ఈనెల18న ఆదివారం పోలీసులు అదుపులో తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోమవారం మండలకేంద్రానికి పసిబిడ్డతోసహా వచ్చిన రామారావు భార్య సీందరిలక్ష్మి తనగోడును పలువురికి విన్నవించుకుంది. తన భర్త అమాయకుడనీ, విడిపించాలని కోరింది. ఈ సమయంలో మండలకేంద్రానికి వచ్చిన మాజీఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, ఎంపిపి రమేష్, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్, వైసిపిసీనియర్‌నేత గాడిసత్యనారాయణ తదితరులతో సీందరిలక్ష్మి తన ఆవేదనను తెలియజేయగా, స్పందించిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఫోన్‌లో చింతపల్లిఎఎస్పీతో మాట్లాడారు. విచారణానంతరం విడిచిపెడతారంటూ బాధితురాలు సీందరిలక్ష్మికి ఎమ్మెల్యే అభయమిచ్చారు.

# 'జాతీయ ఆహారభద్రత'లో రైతుకు పిండిమిల్లు


కొయ్యూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త



జాతీయఆహారభద్రత కార్యక్రమంలో భాగంగా మండలం లోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన రైతు నర్సిసరోజినికి శ్రీహెచ్ సామర్ధ్యంగల పిండిమిల్లును సోమవారం మండలవ్యవసాయాధికారిణి ఉమాదేవి అందించారు. ఈ పిండిమిల్లు యొక్క పూర్తి ఖరీదు రూ .24,500లు ఉంటుందని ఎఒ ఉమాదేవి తెలిపారు.అయితే ప్రభుత్వం యాభైశాతం సబ్సిడీపై రూ.12,500లకు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమకార్యక్రమాలను రైతులకు వివరించారు.కార్యక్రమంలో మంప సచివాలయఅగ్రికల్చర్ అసిస్టెంటు రూప,పలువురు రైతులు పాల్గొన్నారు.

# మండలస్థాయి ప్రణాళికా సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన 2024.25సం వేయాల్సినపనులపై మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులుతో సమావేశం జరిగింది. రెండు రోజులు శాఖలు వారీగా చేపట్టాల్సిన ప్రజలకు అవసరమైనపనులను ప్రజాప్రతినిధులు ,మండలస్థాయి అధికారులు ఐక్యంగా గుర్తించి ఆవిధానాలను అందించాలని యంపిపి వెంకటలక్ష్మి కోరారు. యంపిడిఓ ప్రణాళిక లక్ష్యంపై వివరించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, చప్పా సత్యవందరాణి, యంపిడిఓ యల్.యాదగిరీశ్వరరావు, తహశీల్దారు డి.వి.సత్యనారాయణ,యంపిటిసిలు నల్లా సత్యనారాయణ, కనిగిరి గంగరాజు,సుండు లోవలక్ష్మి,గొల్లపూడి పెద్దిరాజు,ఆపుగడ్డ నిర్మలాదేవి,కోసూరి చిన్నా లమ్మ,కానెం అచ్చియ్యమ్మ,సిడిపిఓ యల్.దేవమణి,డా.సుష్మ, డా.ఉషశ్రీ, ఏపిఎం ఆదినారాయణ ,ఏపిఒ సురేష్‌కుమార్,ఐసిఆర్తి విజయ్‌కుమార్,ఇన్‌ఛార్జి హౌసింగ్ ఏఇ వెంకటరావు,ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రాంతాల్లో ఉద్యోగాలు. ఆదివాసీలతో భర్తీ : 26 తేదీ లోపు సమస్యలను పరిష్కరించాలి:

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



ఆదివాసీ ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ ఆదివాసీలతోనే భర్తీ చేయాలంటూ సోమవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆదివాసీ జెఏసి చైర్మన్ వంతు బాలకృష్ణ ఆద్వర్యంలో బారీ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీగా తహశీల్ధారు కార్యాలయం వరకూ వెళ్ళి తహశీల్ధారు డి.వి.సత్యనారాయణ కుమెమొరాండంను ఇచ్చారు. ఈసందర్బంగా బాలకృష్ణ తహశీల్ధారుతో మాట్లాడుతూ జీవో 3 ప్రకారం ఎపి డియస్సీ లో గిరిజన ప్రాంతంలో పోస్టుల ఖాళీలను గిరిజన యువతతో భర్తీ చేయాలన్నారు. జిసిసి కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అటవీ ఫలసాయ లాభాలను గిరిజనులకుపం చాలని,అర్హులైన వారికి కొండపోడు పట్టాలు ఇవ్వాలన్నారు. ఏజెన్సీ డియస్సీ ప్రకటించాలన్నారు. బోయ, బెంతులను ఎస్టీల్లో చేర్చడాన్ని ఖండిస్తున్నట్లు ఆదివాసీ జెఏసి చైర్మన్ బి.రామకృష్ణ అన్నారు. గిరిజనుల భూములు పంపిణీలో గ్రామాలు వారీగా పట్టాలు ఇచ్చిన వివరాలను వెల్లడించాలన్నారు.ఈనెల 26 తేదీ లోపు సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీతో మీరు చెప్పిన సమస్యలన్నీ ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్తానని తహశీల్ధారు ఆదివాసీ నేతలకు వివరించారు. ఈకార్యక్రమంలో వంతు బాలకృష్ణ, బి.రామకృష్ణ, వజ్రపు అప్పారావు, ఈకా పెంటయ్య, లోసుల వినోద్‌కుమార్,ఈకా తేజస్‌దొర,ఈకా శ్రీనుబాబు,తూపూరి రాజ్‌కుమార్,గంపా నాగరాజు, బారీ ఎత్తున గిరిజన యువకులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో 50 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ చీడిపాలెం, బూసిలిపాలెం గ్రామాల్లో సోమవారం జరిగిన ప్యామిలీడాక్టరు కార్యక్రమంలో 50 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇవ్వడం జరిగి ందని లాగరాయి పిహెచ్‌సిడా.కె.ఉషశ్రీ తెలిపారు. ఈకార్య క్రమంలోడా.ఉషశ్రీ, యం.యల్.హెచ్.పి సుష్మ ,హెల్త్‌అసిస్టెంట్ రామిరెడ్డి, హెచ్‌వి చిన్నయ్యమ్మ, 104 డిఇఓ యం.శ్రీనివాస్, ఫైలెట్ శివకనకరాజు, ఎఎన్ఎమ్ కృష్ణవేణి, ఆశవర్కర్లు బచ్చలి సత్యవతి, సుమ్మర్ల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా..

### గిరిజన ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా -ప్రభుత్వ పధకాలు గిరిజనులకు మరింత చేరువ చేస్తా -అల్లూరి జిల్లాకు మొదటి మహిళా కలెక్టర్‌గా మంచి అవకాశంగా భావిస్తున్నా : అల్లూరి జిల్లా నూతన కలెక్టర్ విజయసునీత

పాడేరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త



జిల్లా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రభుత్వ పధకాలు గిరిజనులకు మరింత చేరువయ్యేలా కృషి చేస్తానని గిరిజన ప్రాంతంలో పనిచేయడంఅదృష్ఠంగా బావిస్తున్నానని అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత పేర్కొన్నారు.అల్లూరి జిల్లా కలెక్టర్‌గా విజయసునీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పత్రికా ప్రతినిధులతో నూతన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గొప్ప సాంస్కృతి,సంప్రదాయాలతో పాటు అల్లూరిసీతారామరాజు లాంటి వారు నడిచిన ఈ నేలలో ఒక జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం అనేది చాలా గర్వంగా ఫీలువుతున్నానని కలెక్టర్ విజయ సునీత అన్నారు.నా కెరీర్ ఒక ఆర్డీఓగా గ్రామీణ డివిజన్ ప్రాంతంలో ప్రారంభం అయిందన్నారు. జిల్లా కలెక్టర్‌గా రావడం అత్యున్నత పదవి అయినటువంటి జిల్లా కలెక్టర్‌గా అది కూడా గిరిజన ప్రాంతంలో బాధ్యతలు చేపట్టడం ఎంతో అపురూపంగా బావిస్తున్నానని కలెక్టర్ అబిప్రాయం వ్యక్తం చేసారు.ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇక్కడ ఈ ప్రాంత ప్రజల అవసరాల మేరకు వారికి కావలసిన పథకాలు మరింత చేరువయ్యేలా తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ విజయ సునీత పునరుద్ఘాటించారు.జిల్లాలు పునర్విభజన తర్వాత అల్లూరి జిల్లా కొత్తగా అవతరించడం జిల్లా కలెక్టర్‌ను ప్రజలు స్వయంగా కలిసి వారి సమస్యలు చెప్పుకోవడానికి ఒక మంచి అవకాశం ఏర్పడిందని అంతేకాకుండా ఈ జిల్లాకు రెండవ కలెక్టర్‌గా అలాగే మహిళాగా మొదటి సారి రావడం మంచి అవకాశంగా బావిస్తున్నానని తన వంతుగా జిల్లా అబివృద్ధికి కృషి చేస్తానన్నారు.జిల్లాలో మెరిట్స్,అవకాశాలు,ఇతర మౌలిక సదుపాయాలు వ్యవస్థలో లోపాలను అధ్యాయనం చేసి వాటిని అధిగ మించడానికి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అన్నారు.ఈ జిల్లాపై తర్వాత ఇక్కడకు కావలసినటువంటి అవసరాలు మేరకు గత కలెక్టర్ సుమిత్ కుమార్ కొనసాగించిన మార్గంలోనే నా ప్రయత్నాన్ని కొనసాగిస్తానని కలెక్టర్ స్పష్టం చేసారు.ఇతర శాఖల వ్యవహారాలకు సంబందించి ప్రత్యక్షంగా ఒక్కోక్క శాఖ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాత ఆయా శాఖల అధికారుల ద్వారా మాట్లాడి ప్రత్యేక దృష్టి పెట్టి ఒక కార్యచరణ ప్రకారం ముందుకు వెల్లడం జరుగుతుందని కలెక్టర్ విజయ సునీత అన్నారు.మొదటి పోస్టింగ్‌లోనే 2009 ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ఆ అనుభవంతో రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించనున్నామని అలాగే ఇప్పటి వరకూ జరిగిన కార్యక్రమాలమీద అవగాహన పెంచుకుని కాలానుగుణంగా ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాలు నుసరించి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళతామన్నారు.ముఖ్యంగా అల్లూరి జిల్లా మారుమూల ప్రాంత జిల్లా కాబట్టీ ఇతర జిల్లాలతో పోలిస్తే అల్లూరి ప్రత్యేక మైనటువంటి కార్యచరణ ప్రణాళిక అవసరం అని కలెక్టర్ అన్నారు.అలాగే జిల్లాలో కమ్యూనికేషన్,రవాణాపై ప్రత్యేక దృష్టి పెడతామని జిల్లా కలెక్టర్ విజయ సునీత వెల్లడించారు.

# పాడేరు అమ్మవారిని దర్శించుకున్న నూతన జిల్లా కలెక్టర్ విజయసునీత

### ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో కలెక్టర్‌కు స్వాగతం

పాడేరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత సోమవారం దర్శించుకున్నారు.జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడానికి తొలిసారిగి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కు ఆలయ



ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ ఆలయ మర్యాధలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ విజయసునీతను అమ్మవారి అంతరాలయంలోకి తీసుకువెళ్లి కలెక్టర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలను అందజేసారు.అనంతరం జిల్లా కలెక్టర్ కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించి వేద ఆశీర్వాదాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆల య కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు,పాడేరు తహాశీల్దార్ అరుణకుమారి,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన కొణతాల ముఖ్యఅనుచరులు లంకెల విశ్వేశ్వరరావు



పాడేరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:

జనసేన పార్టీ ముఖ్యనాయకులు,మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ముఖ్య అనుచరుడు ఉత్తరాంధ్ర చర్చావేధిక పాడేరు డివిజన్ కన్వీనర్ లంకెల విశ్వేశ్వరరావు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంతో జనసేన పార్టీలో చేరారు.ఈయనకు పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ సమక్షంలో జరిగింది.

# ధాన్యాన్ని అమ్మిన రైతులు ఖాతాల్లో సొమ్ములు : జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి గణేష్‌కుమార్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలంలో ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాలను దాన్యాన్ని అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ములుజమకావడం జరిగిందని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి గణేష్‌కుమార్ అన్నారు. మండలంలో 822 మంది రైతులు 4వేల 15.32 క్వింటాళ్ళ దాన్యాన్ని అమ్మటం జరిగిందన్నారు. రూ.8కోట్ల 98 లక్షలు సొమ్ములు వారి ఖాతాలో వేసారన్నారు. ఇంకా 17 మంది రైతులకు సంబందించి ఎఫ్‌టిఓ పెండింగ్ ఉందన్నారు. అల్లూరిజిల్లాలో 4,631 మంది రైతులు 22 వేల183 టన్నుల దాన్యాన్ని అమ్మారన్నారు. 4631 మంది రైతులకురూ. 48 కోట్ల 42 లక్షలకు చెల్లించాల్సి ఉండగా, 3,978 మంది రైతులకు రూ.35 కోట్ల 76 లక్షలు దాన్యాన్ని అమ్మిన రైతులు బ్యాంక్ ఖాతాలో వేయడం జరిగిందన్నారు. సివిల్ సప్లయిస్ భారీ నిల్వ గోడౌన్లు మారేడుమిల్లి, అరకులో నిర్మిస్తున్న భవనాలు పూర్తి అయ్యాయన్నారు.

# శ్యామల స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### రూ॥20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



చింతూరు డిశంబర్ 19 ప్రభాతవార్త

శ్యామల స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,ఆమె కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా క్రింద రూ॥లక్షలు చెల్లించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మా,ఉపాధ్యాక్షురాలు ముర్రం రంగమ్మ డిమాండ్ చేశారు.స్వప్న 2019 జూలై 11న అత్యాచారానికి గైరై ఆ తరువాత హత్య గావింపబడింది.ఈ కేసులో నిందితులకు ఇప్పటికే శిక్ష పడగా,భాధిత కుటుంబానికి మాత్రం ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందలేదని,చార్జీ షీట్ పూర్తి అయినా ఆ కుటుంబానికి ఇంకా ఎటువంటి నష్ట పరిహారం అందలేదని,తక్షణం ఆ కుటుంబానికి రూ॥20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు.

# చింతూరులో నాలుగో విడత ఆసరా

### ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

చింతూరు డిశంబర్ 19 ప్రభాతవార్త



చింతూరులో సోమవారం నాలుగోవిడత ఆసర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రంపచోడవరం యంయల్ఎ ధనలక్ష్మి, యంయల్‌సి అనంత బాబు పాల్గోన్నారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమములో అనంతబాబు మాట్లాడుతూ చింతూరు మండలంలో నాలుగో విడతగా ఆసర కార్యక్రమములో రూ॥1.72కోట్లుల డ్వాక్రాత మహిళలకు అందిచినట్టు ఆయన తెలిఎపారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని,ప్రజలకు పాలనను చేరువ చేయటానికి సచివాలయ వ్యవస్ధను ఏర్పాటు చేశారని,అనేక సంక్షేమ పధకాలు ప్రతి ఇంటి తలుపు తడుతున్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమములో నాయకులు మండల కన్వీర్ వై రామలింగారెడ్డి,జడ్‌పిటిసి,యంపిపి,వైస్ యంపిపి,సర్పంచ్‌లు,వార్డుమెంబర్లు తదితరులు హాజరైనారు.

# వైసిపి నుంచి జనసేనలోకి వలసలు



చింతూరు డిశంబర్ 19 ప్రభాతవార్త

చింతూరు మండలం లచ్చిగూడెం ,వెంకటాపురం గ్రామాల నుండి 48 కుటుంబాలు వైసిపి నుంచి జనసేనలో చేరినట్టు ఆ పార్టీ నాయకులు మడివి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.పవన్ కళ్యాణ్ సిద్దాంతాలు నచ్చి తీగల రవి,ఉయిక వెంకటేష్ ఆద్వర్యంలో ఆ కుటుంబాలని జనసేనలో చేరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమముల,దుర్గారావు,నాగార్జున పాల్గోన్నారు.

# విద్యార్థులపై అందుకోలేని లక్ష్యాలపై ఒత్తిడి తేవద్దు

జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



విద్యార్థులపై అందుకోలేని లక్ష్యాలపై ఒత్తిడిని నిరే ్ధశించకుండా ప్రశాంతంగా విదా ్యర్థులు ముగించేల తర్ఫీదునివ్వాలని ఎస్సీపిసిఆర్ సభ్యుడు డా.గొండుసీతారాం పేర్కొన్నారు. సోమవారం జ్ఞానాపురం జూబ్లీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ సెమినార్ హాల్లో ఈ ఏడాదిజిల్లాలో అన్ని యాజమాన్యాల ంలో వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాఉలు, పేరెంట్ టీచర్స్ అసోసియేషన్లతో పరీక్ష పై చర్చ-2024 పేరిట నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పరీక్షలు రాసే విద్యార్థ్ల్లో మార్కులే లక్ష్యం కాకుండా వారిలో ఆందోళనలు, అభద్రతాభావం లేకుండా రాష్టంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కళాశాలల్లో సంబంధిత నిపుణులతో అవగాహనా కార్యక్రమాలు,సదస్సులు నిర్వహిస్తు వస్తున్నామన్నారు. కమిషన్ కో ఆర్డినేటర్ కె.చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఒత్తిడిని దూరం చేసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారితో అధిక సమయం వెచ్చించి ఒత్తిడి లేని భరోసా, భద్రతపై అవగాహనకల్పించడంలో కీలకపాత్ర పోషించాలని పవర్ పాయింట్ ప్రజెంటేష్ ద్వారా వెల్లడిస్తున్నామన్నారు. విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ మాట్లాడు జాతీయ, రాష్ట్ర ఎపిఎస్సీపిసిఆర్‌ల అదేశాలు,సూచనలతో జిల్లాల ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని విడనాడి ఆత్మస్ధయిర్యంను నింపి ప్రశాంతవదనంతో ముందుకెళ్ళేవిధంగా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపవిదా ్యశాఖాధికారి ఎ.గౌరీశంకర్‌రావు, డిసిపియుపిఒఐసి ఎం.రమేష్,డైట్ భీమిలి లెక్చరర్ త్రినాధరావు సారిపల్లి, గర్ల్‌చైల్డ్‌డెలప్‌మెంట్ ఆఫీసర్ ఖలీషాబేగం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదవులకోసం జగన్‌ను స్తుతించడానికి అంబేద్కర్‌ను అవమానిస్తారా?



### విదసం రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకట్రావు

జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

జగన్‌ను స్తుతించడానికి అంబేడ్కర్‌ను అవమానిస్తారా అని విదసం రాష్ట్రకన్వీనర్ డా.బూసి వెంకట్రావు ర్పశ్నించారు. డా.బిఆర్ అంబేడ్కర్‌ను అవమానించినా వైసిపి లో ఉన్న దళితులకు ఆత్మ గౌరవం గుర్తుకు రాదాఅని, విదేశీ విద్యాపథకానికి అంబేడ్కర్ పేరు తీసి జగన్మోహనరెడ్డి పేరు పెట్టినా సమ్మతమే అని జూపూడ పభాకరరావు ప్రకటించడం దళిత జాతీని జగన్‌కు తాకట్టుపెట్టడం కాదా అని బూసి వెంకటరావు ప్రశ్ని ంచారు.జూపూడి తన సలహాదారు పదవికోసం అంబేడ్కర్ పేరును జగన్‌కు తాకట్టుపెట్టడం జాతి అంగీకరించదన్నారు. ప్రభుత్వంలో ఏపదవిలో ఉన్నా దళజత నేతలు ఆత్మగౌరవంతో మెలగండన్నారు. డబ్బు ముఖ్యంకాదని, అంబేడ్కర్ ఆశయం, ఆత్మగౌరవం ముఖ్యం అన్నారు. జూపూడి అన్నా జగన్‌మెప్పుకోసం జాతికి అవమానం జరిగేలా నోరుజారవద్దని వెంకటరావు హితవు పలికారు.

# మారిషన్ కోస్ట్ గార్డ్ షిప్ విజయం..

### నావల్ డాక్‌యార్డు తన తొలి రిఫిట్‌ను పూర్తి

విశాఖసిటీ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



హిందూ మహాసముద్ర ప్రాంతంలో స్నేహపూర్వక విదేశీ నౌకాదళాలకు మరింత చేరువయ్యేందుకు భారతనౌకాదళం యొక్క దౌత్య పాత్రకు అనుగుణంగా , మారిషస్ కోస్ట్ షిప్ (ఎంసీజీఎస్) విక్టరీని మూడురన్నర నెలల లో తొలి రిఫిట్ పూర్తిచేసింది. సోమవారం విశాఖలో జరిగిన లాంఛనప్రాయ కార్యక్రమంలో తూర్పు నౌకాదళ కమాండ్ కమాండింగ్-ఇన్ -ఛీఫ్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ఈ నౌకను మారిషన్ పోలీసు ఫోర్సుకు అప్పగించారు. అనిల్ కుమార్ డిప్ సిఎస్‌కె పిఎమ్ఎస్ఎమ్ పోలీసు కమిషనర్ , మిలాన్ 2024 కోసం మారిషన్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న మారిషన్ పోలీసు ఫోర్స్ వేడకకు గౌరవ అతిధిగా విచ్చేసి భారత నౌకాదళం నుండి నౌకను స్వీకరించారు. గౌరవ అతిధికి 50 మంది సెరిమోనియల్ గార్డ్‌ని అందించారు. తర్వాత ఎమ్‌సిడీఎస్ విక్టరీ ఆన్‌బోర్డ్‌లో వాక్ -రౌండ్ చేశారు.గౌరవ అతిధి కూడా ఈస్ట్రన్ నేవల్ కమాండ్‌కు చెందిన సర్వీస్ పౌరసిబ్బందితో సహా ఇంటరాక్ట్ అయ్యారు. ఇందులో విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డు సాంకేతిక నిపుణులతో సహా పునర్నిర్మాణంలో పాలుపంచుకున్నారు. ఎమ్‌సిజీఎస్ విక్టరీ అనేది గోవా షిప్‌యార్డు లిమిటెడ్‌లో నిర్మించబడిన సరోజని నాయుడు క్లాస్‌ఫాస్ట పెట్రోల్ వెసెల్ తోపాటు 2016 ఏడాది మారిషన్‌కోకోస్ట్‌గార్డు కు అప్పగించారు.

# స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదిక అందించాలి

### సూచనలు చేసిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త




నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 41ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక స్పందన కార ్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబందిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాదితులుకు చట్ట పరిధిలో తక్షణ న్యాయ్యం అందించేలా చర్యలు తీసికోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ పి సత్యనారాయణ రావు, ఎస్సైకి సావిత్రి పాల్గొన్నారు.

## సమ్మె ఒప్పందాలు అమలు చేయాలంటూ పారిశుద్ధ్యం కార్మికుల ధర్నా




గాజువాక,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

జోన్-6 గాజువాక జీవీఎంసీ కార్యాలయం వద్ద 16 రోజుల సమ్మె ఒప్పందాలు అమలు చేయాలంటూ సోమవారం క్లీన్ ఎన్విరాన్ మెంట్ వర్కర్స్ (పారిశుద్ధ్యం కార్మికుల) ధర్నా నిర్వహించారు. అనంతరం గాజువాక జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గొలగాని అప్పారావు పాల్గొని మాట్లాడుతూ, 2023సం., డిసెంబర్ 26, నుండి 2024సం., జనవరి 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని, లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అనే డిమాండ్స్ తో 16 రోజులు సమ్మె రాష్ట్రమంతా చేస్తే సమ్మె ఒప్పందం, మంత్రులు మినిట్స్, అమలకు సంబంధించి, జీవోలు జారీ విషయములో నేటికి 39 రోజులు ఆలస్యమైనందున మళ్లీ నిరసనలు, ప్రదర్శనలు ర్యాలీలు, ధర్నాలు చెయ్యాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. డెత్, సిక్కు, లాంగ్ అఫ్ సెంట్ కార్మికుల వారసుల బిడ్డలకు భర్తీ చెయ్యాలని,స్వతంత్ర నగర్ డంపింగ్ యార్డ్‌లోకి గొడవలు, కొట్లాటలు తగ్గాలి అంటే జివిఎంసి స్టాప్ మాత్రమే యార్డు లోపలకి ఎంట్రీ ఇతరులకు నో ఎంట్రీ కొసం కఠినమైన చర్య తీసుకోవాలన్నారు ఏ.ఎం.ఓ.హెచ్, సీ.ఎం ఓ.హెచ్, జి.వి.ఎం.సి.కమిషనర్, జిల్లా కలెక్టర్కు తెలియజేయడమయిందని అన్నారు. గాజువాక జోన్ పరిధిలో నేటికీ జీతాలు మిస్ అయిన వార్డులు 64,65, 67,68, 70,75,77, 79,85,86,87,88, డే అండ్ నైట్ ప్యాకేజీ కార్మికుల కు రాలేదని అన్నారు. నేటికీ ఐడి కార్డులు జారీ కాని వార్డులు 67,69,79,87,88, డే అండ్ నైట్ ప్యాకేజీ 24,25 వార్కి రాలేదని అన్నారు. ఆప్కాస్‌లో 2021 విలీనం కాకముందు జూలై నుండి డిసెం బర్ వరకు బకాయి హెల్త్ అలవెన్స్, జీతాలు, చెల్లించాలని, 2023సం,. జూలై నెల నుండి మూడు నెలలు జీతాలు, హెల్త్ అలవెన్స్ బకాయిలు ఉన్నాయని అన్నారు. చెత్త డంపింగ్ యార్డులోకి జివిఎంసి కార్మికుల తప్ప ఇతరులకు లోనికి ప్రవేశించరాదని చర్యలు తీసుకోవాలన్నారు. డిమాండ్లు వెంటనే పరిష్క రించాలని కోరుతున్నామని అన్నారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ కమిటీ ఎం.రాంబాబు, గొల్ల రాము, గణేష్, నక్క నాగరాజు, మీనాక్షీ, సత్యవతీ, పాల్గొన్నారు.

## గంగవరంలో జిల్లా స్థాయి విండ్ బాల్ క్రికెట్ పోటీలు



గాజువాక,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

గంగవరం ఎలెవన్ యూత్ ఆధ్వర్యంలో నాలుగు రోజులు పాటు జరగనున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ రెండు రోజుల పాటు గంగవరం మీసేవ మైదానంలో శ్రీ మాధవ స్వామి పండుగ సందర్భంగా జరగుతున్న పోటీల్లో పన్నెండు టీంలు పాల్గొంటాయని చెప్పారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా ఇరవై వేల రూపాయల నగదు బహుమతి, రెండు మూడు, స్థానాల్లో గెలుపొందిన వారికి పదిహేను వేలు పదివేలు, ఐదు వేలు నగదు బహుమతులు ట్రోఫీలను అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్.రాజు, ధనరాజు, పోలరాజు, మసేను, కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసమే విద్య లక్ష్యం



గాజువాక,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త

విద్య లక్ష్యం వ్యక్తిత్వ వికాసం అనీ, అందుకు ఆటలు, పాటలు, సామాజిక సేవా కార్యక్రమాలు, వివిధ రకాల పోటీలు, పుస్తక పఠనం ఎంతగానో తోడ్పడతాయని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థినుల ప్రత్యేక వీడ్కోలు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని సదుపాయాలు అవకాశాలు ఉన్నాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానిస్, సుపీరియల్ సిస్టర్స్ జయశీల, ఎల్సీ తదితరులు ఇంటర్మీడియట్ తర్వాత అందుబాటులో ఉన్న వివిధ రకాల కోర్సులను గురించి తెలిపారు. అనంతరం ఇంటర్మీడియట్ స్థాయిలో జాతీయ సేవా పథక కార్యక్రమాలలో, క్రీడల్లో, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, అధ్యాపకులు నదియా, సంధ్య, అనసూయ, ప్రేమలత, అబీదా, అదిలక్ష్మి, సుధ, జగన్, పరమేష్, సలోమీ విద్యార్థినులు హాజరయ్యారు.

## నూతన జిల్లా కలెక్టర్ విజయసునీతకు ఘన స్వాగతం పలికిన జెసి, సబ్ కలెక్టర్



పాడేరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి పాడేరు కలెక్టరేట్‌కు తొలిసారిగా వచ్చిన కలెక్టర్ ఎం.విజయ సునీతకు జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్‌ఓ గోవిందరావులు పూల బొకేలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టే ముందు కలెక్టరేట్ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల దండవేసి కలెక్టర్ విజయ సునీత నివాళులు అర్పించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న అన్ని ప్రభుత్వ విభాగాల కార్యాలయాలను స్వయంగా వెళ్లి పరిశీలించారు.

## 21నుండి 29వరకు బిజెపి ప్రజా పోరుయాత్ర

పాడేరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త

ఈ నెల 21నుండి 29వరకు బిజెపి ప్రజా పోరు యాత్ర రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు నిర్వ హించనున్నామని అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాంగి రాజారావు సోమవారం పేర్కొన్నారు. ఈ తొమ్మిది రోజుల యాత్రలో జగన్ ప్రభుత్వం చేసిన ద్రోహం, అలాగే కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి ప్రచారరథంతో పార్టీ కేడర్ అన్ని ప్రధాన కేంద్రంలో ప్రచారం నిర్వహించడం జరు గుతుందన్నారు. అల్లూరి జిల్లాకు ఏడు ప్రచార రథాలు తిరుగుతాయన్నారు. రెండు రథాలు అరకు అసెంబ్లీ,రెండు రథాలు పాడేరు అసెంబ్లీలో రంపచోడవరం అసెంబ్లీలో మూడు రథాలు తిరుగుతాయ న్నారు. బూత్ స్థాయి నుండి అన్ని స్థాయిలో ఉన్నా నాయకులు పాల్గొని విజయవం తం చేయాలనీ పార్టీ శ్రేణులకు పిలుపు ఇవ్వడం జరిగిందనీ ఇప్పటికే జిల్లా, అసెంబ్లీ బాధ్యులు పర్య వేక్షణలో విజయవంతం చేయుటకు అందరు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రాజారావు పిలుపు నిచ్చారు.

## శంఖారావం కార్యక్రమంకు భూమిపూజ



నర్సీపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఈ నెల 20న నర్సీపట్నం మున్సిపాలిటీ బలి ఘట్టంలో జరిగే నారా లోకేష్ శంఖారావం కార్యక్రమంనకు సంబంధించి నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ మాజీ మంత్రి చింత కాయల అయ్యన్న పాత్రుడు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 3గం.కు సభ ప్రారంభమౌతుందన్నారు. ఈ బహిరంగ సభకు నర్సీపట్నం నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

## డిగ్రీ కళాశాలలో కోర్సులు అందుబాటులోకి తీసుకురావాలి

నర్సీపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త




నర్సీపట్నం అల్లూరి సీతారామ రాజు డిగ్రీ కళాశాలలో పీజీ, ఎంబిఎ, ఎంసీఎ, ఎంఎస్సీ ఇతర కోర్సులు అందుబాటులోకి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ కోరారు. ఈ మేరకు సోమవారం కళాశాల ప్రిన్సిపాలు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గీతా కృష్ణ మాట్లాడుతూ నర్సీపట్నం ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులు సుమారు 5వేల మంది వరకు ఉన్నారన్నారు. వీరు డిగ్రీ పూర్తయ్యాక పీజీ చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దూర ప్రాంతాల వల్ల పీజీ చదువులకు వెళ్లలేని పరిస్థితులలో విద్యార్థులు చదువు ఆపివేయడం జరుగుతుందన్నారు. కావున ఎంఎస్సీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇతర కోర్సులను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ రాజుబాబు, డివిజన్ సభ్యులు ఉపేంద్ర, జనార్ధన్, విజయ్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి -అధికారులకు వినతి పత్రాలు



నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు, డిఎల్ పురం రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం వారు ఏపీఐఐసీ ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కొరకు 5,500 ఎకరాలు భూములు సేకరించారు. ఈ సందర్భంగా జిరాయితీ భూములకు 18 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించారు. ఈ భూసేకరణ సందర్భంగా జరిగిన గ్రామ సభలలో ఆనాటి జిల్లా కలెక్టర్, ఏపీఐఐసీ అధికారులు, రెవెన్యూ అధికారులు 2013 భూ సేకరణ చట్టం అమలు చేస్తామని రైతాంగానికి, నిర్వాసితులకి పేదలకు, దళితులకు, ఆదుకుంటామని ప్యాకేజీ చెల్లిస్తామని, సాగు భూములకు పరిహారం చెల్లిస్తామని, చెట్లకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లిస్తామని అనేక హామీలు ఇచ్చారు హామీలు నెరవేర్చాలని కోరుతూ గ్రామ సభలకు వచ్చిన ఏపీఐఐసీ అధికారులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం అప్పలరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ భూములకు 2016 సంవత్సరంలో ప్రభుత్వం అవార్డు ప్రకటించారు. అవార్డు ప్రకటించి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న నేటికీ కూడా భూములు కోల్పోయిన రైతులను, నిర్వాసితులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోలేదని తమరు వెంటనే జోక్యం చేసుకొని క్రింది కోరికలు నెరవేర్చాలని ఆ వినతి పత్రంలో కోరారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మా దోనివానిలక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని మా దోనివానిలక్ష్మీపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ఇల్లులు కోల్పోతున్న కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రూ.25 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం జిరాయితీ భూములతో సమానంగా డిఫారం, సాగు భూములకు రూ.18 లక్షలు నష్టపరహారం చెల్లించాలని 2-4-2016 ఆనాటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఇచ్చిన మినిట్స్ ప్రకారం డి ఫారం, సాగు భూములకు జిరాయితీతో సమానంగా నష్ట పరిహారం ఇవ్వాలని.. మా భూములలో చెట్లకు చాలా తక్కువ నష్టపరహారం చెల్లించారు. ప్రస్తుతం నష్ట పరిహారం చెల్లించిన జీవో ఎంఎస్ నెంబర్ 357 ప్రకారం కాకుండా జీవో ఎంఎస్ నెంబర్ 268 ప్రకారం నష్ట పరిహారం పెంచి చెల్లించాలని డిఫారం, సాగు భూములలో ఉన్న చెట్లు కూడా నష్టపరిహారం చెల్లించాలని... మా దోనివానిలక్ష్మీపురం గ్రామంలో తొలగిస్తున్న ఇళ్లకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని ప్రస్తుతం చెల్లించిన నష్టపరిహారం వాస్తవంగా మేము కట్టుకున్న ఇళ్లకు అయినా ఖర్చు కన్నా తక్కువ చెల్లించడం జరిగింది. దీని కారణంగా మేము తీవ్రంగా నష్టపోతున్నాము వెంటనే నష్టపరహారం పెంచి చెల్లించి మాకు ఇవ్వాలని.. మా దోనివానిలక్ష్మీపురం గ్రామంలో ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి 10 సెంట్లు ఇంటి స్థలం మెరుగైన పునరావాసం మేం కోరిన చోట ఇవ్వాలని డిమాండ్ చేశారు. మా దోనివానిలక్ష్మీపురం గ్రామపంచాయతీలో ఉన్న నిర్వాసితులందరకు ప్రభుత్వం వారు ఆర్ కార్డులు ఇవ్వాలని పర్యావరణానికి ప్రజలకు ఆరోగ్యాలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్, ఫార్మా, రసాయన కంపెనీలు ఇక్కడ నెలకొల్ప వద్దు. మా దోనివానిలక్ష్మీపురం గ్రామపంచాయితీలో రైతులకు గల బోరుబావులకు, నేలబావులకు రైతుల పశువుల పాకులకు పూర్తిస్థాయిలో నష్టపరహారం చెల్లించాలని మా నిర్వాశితులందరకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ పునరరావాసం కల్పించే వరకు మా భూములలో ఎటువంటి పనులు చేపట్టవద్దని మా భూములు స్వాధీనిపర్చుకోవద్దని కోరుతున్నాము. అందజేసిన వారిలో గ్రామ సర్పంచ్ కిల్లాడ కృష్ణ, ఎంపీటీసీ కొండ్ర కాసు, మండల కో-ఆప్షన్ మెంబర్ లోడగల చంద్రరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, గింజాల లక్ష్మణ రావు, గింజాల వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## స్పందన అర్జీల సమాధానం సంతృప్త స్థాయిలో వుండాలి

### జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో సమర్పించే దరఖాస్తులు, ఫిర్యాదులకు తెలిపే సమాధానాలు సంతృప్త స్థాయిలో ఉండాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అర్జీలను వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. త్రిప్పి పంపే దరఖాస్తు లేదా ఫిర్యాదుపై ముక్తసరిగా కాకుండా తిరస్కరణ గూర్చి వివరంగా తెలియజేయాలన్నారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెట్టరు ఎమ్.జాహ్నవి, అసిస్టెంట్ కాకుండా కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, భూసర్వే సహాయ సంచాలకులు ఎస్.గోపాలరాజ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సి.ఈ.ఓ.పోలినాయుడు, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఏ.హేమంత్, జిల్లా పంచాయితీ అధికారి ఆర్.శిరీషారాణి, జిల్లా ట్రజరీ అధికారి వి.లక్ష్మీ సభాషిణి, బి.జె.ఆర్. సుజల స్రవంతి ఎస్.డి.సి. కె.రమామణి, సి.పి.వో. జి.రామారావు, విద్యుత్ శాఖ ఈ.ఈ. రాజశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డుమా పి.డి. ఈ.సందీప్, పి.ఆర్.ఈఈ వీరునాయుడు, డి.ఎస్.ఓ. కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి మహాలక్ష్యమ్మ, స్త్రీ శిశు సంక్షేమశాఖ పి.డి. అనంతలక్ష్మి, సంక్షేమ శాఖ డిడిలు కె.రాజేశ్వరి, అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎండి చేపల ఉత్పత్తులపై మహిళలకు శిక్షణ తరగతులు



నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మండలంలోని డిఎల్ పురంలో సోమవారం ఎండి చేపల ఉత్పత్తులు చేపల ద్వారా ఎటువంటి రకాలు తయారు చేయవచ్చు అనేదిపై మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిఐఎఫ్‌టి విశాఖపట్నం రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీఎస్‌పి సబ్ ప్లాన్ నిధులలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధిక కాలం నిలువ ఉండే సౌకర్యవంతమైన మత్స ఉత్పత్తులపై ఈ శిక్షణలో పలు మెళకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 20 మంది వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు మదర్ థెరిసా, ఎస్‌హెచ్‌జి మహిళలకు మూడు రోజులు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నాణ్యమైన ఎండు చేపల తయారీ చేప పచ్చళ్ళు, రొయ్య పౌడర్, చట్నీలు రకాలపై ఈ శిక్షణలో వివరించారు. వీటి నిర్వహణ పట్ల డా.శ్రీధర్ కొన్ని విషయాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. నేర్పించిన నైపుణ్యాలను నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. శాస్త్రవేత్తలు మధుసూదన రావు, విజి, ఎఫ్‌టి ఓ.శృతి, నక్కపల్లి అగ్రికల్చరల్ ఎఫ్‌పిసిఎల్ సీఈఓ గింజాల అప్పారావు, గింజాల వెంకట రమణ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ట్రైనింగ్ మెటీరియల్‌ను ఆవిష్కరించి వస్తు సామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పిఓ



పాడేరు, ఫిబ్రవరి19,ప్రభాతవార్త

అల్లూరి సీతా రామరాజు రెండవ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతులు స్వీకరించిన ఎం.విజయ సునీత ను ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ సోమవారం కలెక్టర్ చాంబరులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో చేపట్టిన గిరిజనాభివృద్ధి పథకాల గురించి పిఓ వివరించారు. జాతీయ రహదారి 516ఇ నిర్మాణపు పనులు, గిరిజన సంక్షేమ విద్య, వసతి గృహాల నిర్వహణపై పిఓ వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అరుకు అసెంబ్లీ నియోజక వర్గంలో చేపట్టిన ముందస్తు చర్యలు, ఎన్నికల అధికారుల శిక్షణా తరగతులు గురించి చర్చించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా గిరిజనాభివృద్ధికి చేపట్టిన పనుల గురించి తెలిపారు. అటవీ హక్కు పత్రాల పంపిణీ, జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, రైతులకు చెల్లించిన నష్ట పరిహారాలను తెలిపారు.

## అంబేద్కర్‌ను అవమానించిన జూపూడి తక్షణమే క్షమాపణ చెప్పాలి



నర్సీపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

అంబేద్కర్‌ను అవమానించిన జూపూడి ప్రభాకర రావు తక్షణమే క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమ వారం జరిగిన సమావేశంలో మాలమహా నాడు జిల్లా అధ్యక్షులు గాతాడ సహదేవుడు మాట్లాడుతూ అంబేద్కర్ పేరు తీసేసి ఎవరి పేరు పెట్టినా పరవాలేదనడం సరైంది కాదన్నారు. తక్షణమే మాట్లాడిన మాటను వెనక్కి తీసుకోవాలని, లేదంటే దళితులందరూ జూపూడిని బహిష్కరిస్తామన్నారు. సీనియర్ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు మాట్లాడుతూ పదవుల కోసం జాతినే తాకట్టు పెట్టే విధంగా మాట్లాడటం అత్యంత నీచమైన చర్య అన్నారు. చేతవైతే 27 దళిత సంక్షేమ పథకాలు పునరుద్దరించాలని సీఎం కాళ్లు పట్టుకుంటే బాగుండేదన్నారు. తక్షణమే జూపూడి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు కోడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నాగులపల్లిలో జరుగుతున్న రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను తిలకిస్తున్న జనసేన కొణిదల నాగబాబు, ఎమ్మెల్యే గణబాబు, టిడిపి యలమంచిలి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, జనసేన యలమంచిలి ఇన్‌చార్జ్ సుందరపు విజయకుమార్ తదితరులు.
-మునగపాక, ప్రభాతవార్త

## ఒపిఎస్ కొరకై యుటిఎఫ్ పోస్ట్ కార్డు ఉద్యమం




ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరిస్తామని రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చేలా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపడుతున్నట్లు అల్లూరి సీతారామరాజు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మొశ్యా ధర్మారావు ముంచంగిపుట్టు మండల యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు ఎం.అప్పలనాయుడు, అధ్యక్షులు సమరెడ్డి రాజు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధ్యాయులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పాదయాత్రలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక సిపిఎస్ రద్దు చేయకుండా కొత్తగా జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగ ఉపాధ్యాయులను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు. సిపిఎస్ ఉద్యోగుల నెలవారి జీతంలో మినహాయింపు చేసుకున్న 10శాతం సొమ్మును సిపిఎస్ ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయకుండా ప్రభుత్వం దారి మళ్ళించడం దారుణమని అన్నారు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులకు పాతపెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని ప్రతి మండలం నుండి 30కి తగ్గకుండా పోస్ట్ కార్డులను పంపేలా యుటిఎఫ్ నాయకులు కృషి చేయాలని కోరారు. రానున్నది ఎన్నికల కాలమని, ఏ రాజకీయ పార్టీ అయితే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకుని అధికారంలోకి వచ్చాక తొలి సంతకం ఒపిఎస్ ఫైల్‌పై పెడతామని హామీ ఇస్తారో వారికి ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ మద్దతు ప్రకటిస్తారని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రశ్నించే ఉపాధ్యాయ సంఘాలను బెదిరిస్తే భయపడే వారు ఎవరూ లేరని అన్నారు. తమ హక్కుల సాధన కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించిన ఉద్యమాలు ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ ఉద్యోగులను ఒక భాగంగా చూడాలని కోరారు. యూటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సీసాగోపి, కోశాధికారి కూడా శ్రీనివాసమూర్తి, కార్యవర్గ సభ్యులు అంబీరు, వీరన్న, ఎం.గణేష్, సెట్టిఅనంతరావు, పాల్గొన్నారు.

## కెకె రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన వై.వరలక్ష్మి



మాధవధార, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

నా మీద నమ్మకంతో నేను పార్టీకి చేస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని విశాఖపట్నం జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు విశాఖ ఉత్తర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త, ఎన్.ఆర్.ఈడిసీఏపి చైర్మన్ కే.కే.రాజుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్టు వై.వరలక్ష్మి తెలిపారు. రాజు సిఫార్సు వల్లే తనను ఈ పదవిలో నియమించినట్టు ఆమె చెప్పేరు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాజు ఎమ్.ఎల్.ఏ గెలుపుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు.

## అద్దరవీధిలో తీరనున్న నీటి కష్టాలు

### తొమ్మిది లక్షల అంచనా వ్యాయంతో నీళ్ల ట్యాంకు నిర్మాణానికి శ్రీకారం -కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ సుభద్ర



గూడెంకొత్తవీధి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలంలో అద్దరవీధి గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తీరనున్నాయి. తొమ్మిది లక్షల అంచనా వ్యాయంతో జల జీవన్ మిషన్ నిధులతో గ్రామంలో నీళ్ల ట్యాంకు మంజూరు కావడంతో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. వేగంగా నిర్మాణం చేపట్టాలని గుత్తేదారులకు సూచించారు. గ్రామంలో నీటి సమస్యను పరిగణంలోకి తీసుకొని జలజీవన్ మిషన్ నిధులతో నీళ్ల ట్యాంకు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం ఇంటింటికి కొలాయి అందించాలని లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రభుత్వ అందిస్తున్న అన్ని అవకాశాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మాజీ సర్పంచ్ ధర్మన్న పడాల్, వైకాపా యువ నాయకులు కృపా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీలను నిర్లక్ష్యం చేస్తున్న రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలి..



హుకుంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న ఆదివాసీలను నిర్లక్ష్యం చేస్తున్న రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పి దండకారణ్య జనతా పార్టీని ఆదరించాలని అరకు నియోజక వర్గం అసెంబ్లీ అభ్యర్థి చెండాఏలియా కోరారు. తన సొంత మండల మైన హుకుంపేటలో దండకారణ్యం జనతా పార్టీ ప్రజా చైతన్య యాత్రను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎళ్ళ తరబడి వివిధ రాజకీయ పార్టీలు పరిపాలన సాగిస్తూ చట్టసభల్లో ఆదివాసీల అభివృద్ధి గురించి ప్రస్తావించడం లేదని అందువలన ఆదివాసుల హక్కుల కోసం చట్టసభల్లో గొంతు వినిపించే దండకారణ్యం జనతా పార్టీని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో గల అన్ని ఆదివాసి నియోజకవర్గలలో దండకారణ్య జనతా పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు.ప్రతి ఆదివాసి బిడ్డ విజయం దిశగా ఆదరించాలని ఆయన కోరారు. గిరిజన ప్రాంతంలో అన్ని రంగాలలో విద్యా, వైద్యం, వ్యవసాయ, రంగాలలో సామాజిక రంగాలలో నాణ్యమైన మౌళిక వసతులు కొరకు కృషి చేస్తుందని, ఆదివాసి ప్రాంతాల్లో హక్కులు, చట్టాలు, జీవోలు, పరిపూర్ణంగా అమలు కావడానికి ప్రజల పక్షాన పోరాటానికి దండకారణ్య జనతా పార్టీ ఎల్లవేళలా ఆదివాసీలకు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులు కాపాడడంలో విఫలమైన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని రానున్న ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటు వేసి డిజెపికి గెలిపించాలని కోరారు.

## పీవీటీజీలు ప్రధానమంత్రి జన్మాన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### పలు గ్రామాలలో సందర్శించి గృహ నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ ఏఈ సూరిబాబు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన్మాన్ పథకం పేరిట పివిటిజీలకు గృహాల మంజూరు అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జీకేవీధి హౌసింగ్ ఏఈ సూరిబాబు అన్నారు. సోమవారం దేవరపల్లి, మంగళపాలెం గ్రామాలలో ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద నిర్మిస్తున్న గృహ నిర్మాణ పనులను ఆయన సందర్శించారు. దశల వారిగా నేరుగా లబ్ధిదారుల ఖాతలలో నగదు జమ వివరాలను వివరించారు. పివీటీజీల కోసం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పివిటిజీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ పడాల్ పలువురు జన్మన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చిన్నతమ్మెంగుల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



గ్రామాల్లో గిరిజనులు వ్యాధుల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని కిలగాడ వైద్యాధికారిణి శిరీష అన్నారు. మండలంలో గల జర్జుల పంచాయితీ చిన్నతమ్మెంగుల గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న 90 మందికి వైద్య సేవలు అందించారు. బ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శిరీష మాట్లాడుతూ పరిశుభ్రతతోనే రోగాలను నివారించవచ్చని వ్యాధులు వస్తే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధులు అదుపు చేసేందుకు వీలు ఉంటుందని ఆమె అన్నారు. హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, ఎంఎల్‌హెచ్‌పీ దీప్తి, ఏఎన్ఎం గౌరి, 104 డిఈవో కృష్ణవేణి పైలెట్ గణపతిరాజులు పాల్గొన్నారు.

## 25న జరిగే ఎ.పి.ఎస్.సి. పరీక్షలను సజావుగా నిర్వహించాలి : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



జిల్లాలో ఈనెల 25న నిర్వహించే ఎ.పి.పి.ఎస్.సి. పరీక్షలు సజావుగే జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో ఈ విషయమై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముందస్తు ఏర్పాట్లలో చిన్న పొరపాటుకు కుడా ఆస్కారమీయకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జిల్లాలోని అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, మాకవరపాలెంలలో 33 విద్యా సంస్థల్లో ఉ.10.30గం.ల నుండి మధ్యాహ్నం 1గం.వరకు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలో తగిన మౌళిక వసతులు ముందుగా కల్పించాలన్నారు. పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 10,627 మంది అభ్యర్ధులు హాజరవుతారని చెప్పారు. రూట్ ఆఫీసర్స్ అయిన జిల్లా అధికారులు లైసన్ అధికారులైన తహశీల్దార్లు, ఎం.పి.డి.వో.లు వారికి కేటాయించిన పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు, తహశీల్దార్లు, ఎం.పి.డి.వోలు, సెక్షన్ సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి, ఎస్.ఎ.రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కళింగ కార్పోరేషన్ సంక్షేమ, అభివృద్ధి చైర్మన్‌గా రామారావు

పొందూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఏపీ రాష్ట్ర కళింగ కార్పోరేషన్ సంక్షేమ, అభివృద్ధి చైర్మన్‌గా దుంపల రామారావు (లక్ష్మణరావు) ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమవారం విజయవాడలో బీసీ కార్పోరేషన్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ మేరకు అధికారికంగా ప్రభుత్వ రిజిష్టర్‌లో సంతకం చేయించారు. బీసీలకు రామారావు చేసిన సేవలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గుర్తించింది. ఫలితంగా చైర్మన్ పదవి వరించింది. తనను చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, స్పీకర్ తమ్మినేని సీతారాంకు ధన్యవాదాలు తెలిపారు. రామారావు ఎంపికకు బీసీ సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బొడ్డేపల్లి దామోదరరావు, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్మోహనరావు, తొలపి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పేరాడ తిలక్ చైర్మన్‌గా ఉండేవారు.

## నేడు చెట్లతాండ్రలో భీష్మ ఏకాదశి అయ్యవారికి చాలు అరటిగెలలు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామంలో భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. మంగళ, బుధవారాలు రెండు రోజులు యాత్ర జరగనుంది. ప్రతి ఏటా రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా యా త్ర నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. బుధవారం స్వామి వారికి ప్రత్యేకపూజ కార్యక్రమం, కుంకుమ పూజలు అభిషేకములు, హోమం జరుపుతారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో భక్తులు అరటి గెలలు కట్టి తమ మొక్కులు తీర్చుకుంటారు. అరటి గెలలు కడితే తమ కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అరటి గెలలు కట్టడానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడకు వస్తారు. పందిరిలో వేలాడుతున్న అరటి గెలలే ఈ ఉత్సవానికి ఒక ప్రత్యేకతగా కనిపిస్తాయి. ఈ ఉత్సవాలు సందర్భంగా పెద్దఎత్తున అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా గజపతినగరం వారిచే ప్రముఖ జానపద కళాకారుడు జానకిరావు ఆధ్వర్యంలో రెలారే రెలా జానపద కార్యక్రమం అలాగే శేఖర్ డాన్స్ ఈవెంట్ ఆధ్వర్యంలో ఢీ జోడి సెలబ్రెటీలతో సాంస్కృతిక కార్యక్రమాలు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలకి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

## జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా కొత్తూరు శైలజ ప్రమాణ స్వీకారం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఇందిరా విజ్ఞాన్ భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళ అధ్యక్షురాలుగా కొత్తూరు శైలజ సోమవారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రమాణ స్వీకారం చేశారు. నాకు ఈ పదవి రావడం పట్ల అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావుకు, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోదావరి పోలమ్మ తల్లి ఉత్సవాలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో జరుగుతున్న శ్రీగోదావరి పోలమ్మతల్లి గ్రామదేవత వార్షికోత్సవానికి మహా అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడును సంతబొమ్మాళి గ్రామపెద్దలు ఆహ్వానించారు. ఈ మేరకు కోటబొమ్మాళి మండలం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యేని కలిసి వార్షికోత్సవానికి రమ్మని సంతబొమ్మాళి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సంఘ సభ్యులు కూచెట్టికాంతారావు, పప్పు కృష్ణారావు, దాచెట్టి కృష్ణమూర్తి, కానూరు ఆనందరావు, మొండి రాము కోరారు.

## మలగాం ఉపసర్పంచ్‌తో పలువురు తెదేపాలో చేరిక

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మలగాం పంచాయతీ చెరువుగట్టుపేట గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కంది లచ్చయ్యతో పాటు పలువురు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో కంది లచ్చయ్య, జమ్మన మల్లేష్(వార్డు మెంబర్) కంది అప్పారావు, కంది శ్రీను, రట్టి రామ్మూర్తి, రట్టి రమేష్, రట్టి అప్పారావు, కంది అప్పన్న, కంది రాజు, కంది మండలయ్య, కంది సాయి, కంది బాలకృష్ణ, రట్టి సాయి, గన్నవరపు శాంతారావు, రట్టి సోమేష్, రట్టి అప్పన్న, రట్టి పాపారావు, వట్టి సంతోష్‌కుమార్, కంది సురేష్, కంది దుర్గారెడ్డి, పెరుమల్లు కొర్లాన జడ్డయ్య, వడ్డి కృష్ణ, సూరాడ ఆదినారాయణ, నల్ల చిన్నారావు, నుత్తు మహేష్, కంది మండలయ్య, కంది సింహాచలం, రట్టి అప్పన్న, కంది రవితో పాటు సుమారు 50 కుటుంబాలు పార్టీలో చేరారు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అచ్చెన్నాయుడు అని అందుకే తెదేపాలో చేరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'సెయింటెన్స్'పై తల్లిదండ్రులు తిరుగుబాటు

**బయటపడ్డ దురాగతాలు... తల్లిదండ్రుల ఆందోళన-చర్యలకు వెనకకు తగ్గిన మేనేజ్మెంట్... డీఈఓకు ఫిర్యాదు : ఎంఈఓ**


ఆముదాలవలస, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మానవత్వం మనసులారిన వేళ బోధించే వాళ్లే బాధిస్తుంటే, గురువే ఘోరంగా వ్యవహరిస్తే సభ్య సమాజం తలదించుకునేలా ఆ కీచక ఉపాధ్యాయుడు తీరు ఆగ్రహానికి గురి చేసింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని సెయింటెన్స్ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థినిల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినుల పట్ల ఆ ఉపాధ్యాయుడు అసభ్యకరంగా కొన్నాళ్లుగా వ్యవహరిస్తున్న వ్యవహారం తల్లిదండ్రుల దృష్టికి వెళ్లింది. దీనిపై ఆ విద్యార్థినుల తల్లిదండ్రులు సోమవారం పాఠశాల యాజమాన్యాన్ని నిలదీశారు. విద్యార్థినుల పట్ల బాధ్యత గల ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఈ విషయం మండల విద్యాశాఖాధికారి రాజేంద్రప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంఈఓ పాఠశాలకు చేరుకుని తల్లిదండ్రులు యాజమాన్యంతో మాట్లాడారు. ఈ విషయమై సంబంధిత నివేదికను ఉన్నతాధికారి డీఈఓకు అందజేస్తామని తెలిపారు. దీంతో తల్లిదండ్రులు శాంతించారు. అంతకు ముందు పాఠశాలలో యాజమాన్యం నిర్లక్ష్యం ఉపాధ్యాయుల తీరుపై బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని మీ పాఠశాలలో మా పిల్లలను చేర్పిస్తే ఇలాగేనా చూసేది అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై యాజమాన్యం స్పందిస్తూ సంబంధిత ఉపాధ్యాయులను విధుల నుంచి తొలగించినట్లు ఆందోళనకారులకు యాజమాన్యం నచ్చజెప్పింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు చేపడతామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా రెండేళ్ల క్రితం ఇదే పాఠశాలలో ఇటువంటి సంఘటన చోటు చేసుకుంది. కానీ అప్పట్లో బయటకు విషయాన్ని పొక్కనీయకుండా యాజమాన్యం జాగ్రత్త పడింది. ఇప్పుడు అటువంటి సంఘటన పునరావృతం కావడంతో యాజమాన్య నిర్లక్ష్యాన్ని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కొత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో నూతనంగా శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని గ్రామస్తుల సమక్షంలో ఘనంగా చేపట్టినట్లు ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలిపారు. ఆలయ భూమిపూజ కార్యక్రమానికి హిరమండలం ఎంపిపి మాజీ చైర్మన్ గోగుల మాధవి వరప్రసాదరావునాయుడు, సర్పంచ్ పెదకోట సాధుబాబు త్రివేణి దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరై ఆయా కుటుంబాల చేతుల మీదుగా భూమిపూజ జరిగింది. పూజా కార్యక్రమాన్ని పురోహితులు శర్మ ఆలయ పూజారి తవిటినాయుడు గావించారు. ఇదిలా ఉండగా ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ.40లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచ్ సాధుబాబు తెలిపారు. కార్యక్రమంలో శిల్పి గ్రామపెద్దలు, యువత గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## మదనాపురంలో మహాఅన్నదానం

బూర్జ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని మదనాపురం గ్రామంలో ఉన్న కాశీవిశ్వేశ్వర ఆలయం పంచాయతన వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాశీవిశ్వేశ్వర ఆలయం వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు, పురోహితులు, నేతేటి శ్రీనివాసశర్మ మంత్రోశ్చరణలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అత్యంత వైభవంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారు 3 వేలమందికి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, భక్తులు సామూహిక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్ర నిర్మాణానికి విరాళం

కంచిలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో నిర్మితమవుతున్న దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రం నిర్మాణానికి సోంపేట యూనిట్‌కు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ సభ్యులు సోమవారం 15వేల రూపాయల విరాళాన్ని ఫౌండేషన్ నిర్వాహకులకు అందజేశారు. దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రం నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకున స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ సభ్యులకు సీతయ్య ఫౌండేషన్ తరపున వ్యవస్థాపకులు గుల్లరమేష్, మోహన్ సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలు



కొత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు నిర్వహించారు. ఈ మేరకు స్టాల్ వద్దకు మండల తహాశీల్దార్ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్టాల్ వద్ద కొనుగోళ్లకు చూసి ఎపిసిఎన్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. అనంతరం స్టాల్స్‌లో చిరుధాన్యాలు, బొప్పాయి, రాగిపిండి, రాగి బిస్కెట్ కొనుగోలు చేసినట్లు సిబ్బంది తెలిపారు. అనంతరం ఆయన సిబ్బందిని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఏ ఊరు నుంచి వచ్చాయి అనే సమాచారం అడిగి తెలుసుకున్నారు. అలానే ప్రతి సోమవారం రోజున ఇలానే స్టాల్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా స్టాల్‌లో బొప్పాయి 10 కేజీలు, అరటికాయలు 5 డజన్లు, మునగకాయలు 10కట్టలు, రాగి పిండి 10 కేజీలు, జొన్నపిండి 5 కేజీలు, రెడ్‌రైస్ 5 కేజీలు, బెల్లం 5 కేజీలు, రాగి బిస్కెట్ 2 డబ్బాలు, మల్టీగ్రేడ్ బిస్కెట్స్ 2 డబ్బాలు, టమాటా 5 కేజీలు, వంగ 2 కేజీలు, కందులు 5 కేజీలు, పసుపు 2 కేజీలు అమ్మకాలు జరిగాయి. కార్యక్రమంలో మండల తహాశీల్దార్ ప్రసాదరావు, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు ముఖలింగం, రమణమ్మ, కేశవ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీకి చిత్రాంజలి

పాతపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త




పాతపట్నంలోని ఆదర్శపాఠశాలలో పని చేస్తున్న వృక్ష శాస్త్ర ఉపాధ్యాయులు బల్లెడ అప్పలరాజు సోమవారం ఛత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటాన్ని ఆదర్శ పాఠశాల గోడపై రంగులతో చిత్రీకరించి ఘన నివాళి అర్పించారు. మహావీరుడు ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని అందంగా చిత్రీకరించిన ఉపాధ్యాఉడు అప్పలరాజును, ప్రిన్సిపాల్ రత్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## పాతపట్నంలో రూ.265 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన



పాతపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే మహత్తర క్రతువు రూ.265 కోట్ల విలువైన మంచినీటి పథకాన్ని ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లాకలెక్టర్ మనజీర్ జిలానిసామూన్‌తో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి ప్రాజెక్ట్ మ్యాప్‌లను పరిశీలించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ కాగువాడలో రూ.265 కోట్లతో ఈ బృహత్తర తాగునీటి ప్రాజెక్టును శంకుస్థాపన చేయడం తనకు దక్కిన గొప్ప గౌరవం అన్నారు. హిరమండలం రిజర్వాయర్ నుంచి ఉద్దానం ప్రాంతానికి వంశధార జలాలను పంపించి ముఖ్యమంత్రి జగన్ ఈ ప్రాంత ప్రజలకు అపర భగీరథుడు అయ్యారన్నారు. మంచినీటి పథకాన్ని పట్టుబట్టి సాధించిన స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఉద్దానానికి మంచినీరు మా నియోజకవర్గం మీదుగా వెళ్తుంది. మాకు కూడా దాహార్తి తీర్చండన్నా అని సీఎంను అడిగితే మంచి మనసుతో వెంటనే రూ.265 కోట్లు మంజూరు చేశారు. ఈ రోజు శంకుస్థాపన జరిగింది. ఏడాదిలో ప్రాజెక్టు పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ టి.శ్రీనివాస్ ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, ఈఈ జి.జెబెనహర్, డిప్యూటీ జెడ్పీసీఈఓ ఆర్.వెంకటరామన్, పలువురు ప్రజాప్రతినిదులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కత్తుల కవిటిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

వీరఘట్టం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని కత్తులకవిటి గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ అంశాలను ప్రతి ఇంటికి చేరువయ్యేలా బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కాలెండర్‌ను డోర్‌టు డోర్ పంపిణీ చేయాలని గ్రామ నాయకులకు, బిఎల్ఎలకు, కెఎస్ఎస్‌లకు ఆయన ఈ సందర్భంగా కోరారు. రాష్ట్రంలో ఆరాచక పాలన రాజ్యమేలుతుందని దాన్ని గద్దించాలంటే ఓటే ఆయుధమని తెలుగుదేశం పార్టీని గెలిపించి ఈ రాక్షస పాలన నుంచి విముక్తి చెందాలని నిమ్మక జయకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, అరకు పార్లమెంటరీ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్‌భాస్కర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్, రౌతు కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ కొత్తవలస జగదీష్, రౌతు చిన్నంనాయుడు మరియు మండల ముఖ్య నాయకులు, గ్రామ బిఎల్ఎ మరియు కెఎస్ఎస్‌లు, గ్రామ నాయకులు, మహిళలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి కెమెరామెన్ కృష్ణపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



రాజాం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

అనంతపురంలో జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఏబిఎన్ కెమెరామెన్ కృష్ణ అనకృత ఫోటోలు చిత్రీకరిస్తున్నాడనే నెపంతో అతనిపై అధికారపార్టీకి చెందిన కొందరు అతనిపై దాడికి పాల్పడ్డారు. అతనిపై దాడిని ఖండిస్తూ శ్రీకాకుళం జిల్లా రాజాం ప్రెస్‌క్లబ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా వైసీపీ నాయకులు చేసిన దాడి అమానుషమని వారిపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ర్యాలీగా వెళ్తూ పాలకొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తూ జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. సీనియర్ జర్నలిస్ట్ మాట్లాడుతూ జర్నలిస్టులుసమాజంలో ఫోర్త్ పిల్లర్ లాంటివారు. జర్నలిస్టులపై దాడులు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో కృష్ణపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## వైకాపాను అంతం చేసే రోజులు దగ్గరపడ్డాయి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఆరాచక పాలనకు పాల్పడుతున్న వైకాపాకు అంతం చేసే రోజులు దగ్గరపడ్డాయని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం సాయంకాలం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి పరిధిలో బంజీరుపేట గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామం పొలిమేరల్లోనే ప్రజలు స్వాగతం పలుకుతూ పూలదండలు, హారతులతో ముంచెత్తి బ్రహ్మారథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి మాటన్నదే లేదన్నారు. పరిశ్రమలు రాక నిరుద్యోగులు పెరిగిపోయాయన్నారు. 2019లోనే చంద్రబాబునాయుడు 3వేల రూపాయలు అర్హులకు పింఛన్లు ఇచ్చేవారని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి మోసం చేసి చివరి సంవత్సరంలో 3వేలరూపాయలు ఇవ్వడం దగా అన్నారు. దీని వల్ల అర్హులందరూ నష్టపోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అనంతరం మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నేను మంత్రిగా ఉన్న రోజుల్లోన్యాయానికి, ధర్మానికి కట్టుబడి ఉన్నానని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు పెట్టలేదని ఆయన అన్నారు. ఇటీవల ఒక ఆడియో ప్రజల్లోకి వచ్చిందని ఎంత దారుణానికి ఒడిగట్టారో ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. సంబంధిత పోలీస్ అధికారులకు చుక్కలు చూపించడం జరుగుతుందన్నారు. ప్రజలంతా గమనించి ఎంపీగా రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేగా నాకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియుసి జి.నర్సింగరావు, సీనియర్ కార్యకర్త పాగోటి ముత్తురాజు, కోరాడ పెద్దగోవింద, చిన్నగోవింద, తదితరులు ఉన్నారు.

## రాయుడు చెరువులో ఆక్రమణలు జరగలేదు





వండవ గ్రామ రైతులు

వీరఘట్టం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలంలోని వండువ గ్రామంలోని రాయుడు చెరువులో ఆక్రమణలు జరగలేదని, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిపై టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆరోపణలు చేయడం సమంజసం కాదని వండువ గ్రామ రైతులు స్పష్టం చేశారు. సోమవారం వండువ గ్రామంలో వారు నిర్వహించిన ఈ చెరువు రెవెన్యూ రికార్డుల ప్రకారం సబ్ డివిజన్ చేసి రైతుల పేర్లు నమోదు కాబడి రైతుల ఆధీనంలోనే భూమి ఉందని వారు అన్నారు. ప్రస్తుతం ఆ భూమిని తామంతా వ్యవసాయం చేసుకుని వినియోగించుకుంటున్నామని చెబుతూ ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం తగదని వారు హితవు పలికారు. గ్రామంలో దొరల కుటుంబాల వలన తామంతా లబ్ధి పొందుతున్నామని మా గ్రామంలో నిర్మించిన పాఠశాల, హరిజన కాలనీ, బీసీ కాలనీలకు దొర కుటుంబాలే ఉచితంగా స్థలాలు ఇచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారే తప్పా ప్రజలకు ఎటువంటి హానీ చేయలేదని అన్నారు. అలాగే బడుగు, బలహీన వర్గాలకు వ్యవసాయం చేసుకునేందుకు సుమారు 120 ఎకరాలు భూమిని ఉచితంగా ఇవ్వడమే కాకుండా భూమిపై యాజమాన్య హక్కులను కూడా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కల్పించారన్నారు. అంతేకాకుండా శివాలయానికి కూడా ఉచితంగా స్థలాన్ని ఇచ్చి గ్రామంలో ఆధ్యాత్మిక భావాలుపెంపొందించే దిశగా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఇంతటి ఔదార్యం కలిగిన దొర కుటుంబంపై బురద చల్లడం విడ్డూరంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకటనాయుడు, బలరాంనాయుడు, మాజీ సర్పంచ్ విశ్వాసరాయి విజయకుమారి పాల్గొన్నారు.

### ఇంటి పేరుతో కులాన్ని నిర్ధారిస్తారా?

ఇంటిపేరుతో కులాన్ని నిర్ధారించడం జరగని పని అని ఎఎంసి చైర్మన్ హిమరిక మోహనరావు, సీతంపేట ఎంపిపి బిడ్డిక ఆదినారాయణలుఅన్నారు. వండువ గ్రామంలో సోమవారం వాళ్లు విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిపై తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ విమర్శలు చేయడం తగదని దీన్ని తామంతా పూర్తిగా ఖండిస్తున్నామని వారు అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 342 గుర్తించిన తెగలకు ఎస్టీ హోదా వస్తుందని వారన్నారు. ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి గాని తప్పుడు ఆరోపణలుచేయడం తగదని వారు హితవు పలికారు.

## అబాకస్‌లో ప్రతిభ కనబర్చిన గీతాంజలి విద్యార్థులు

జలుమూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని తిమడాం గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు నరసన్నపేటలో నిర్వహించిన అబాకస్ మరియు వేద గణిత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపర్చి ప్రథమ బహుమతి మరియు ఉత్తమ ప్రదర్శన బహుమతిని తీసుకున్నారు. వీరిలో మొదటి బహుమతి విజేతలుగా దుంపల వర్షిణి మరియు పల్లి చరణ్‌లు నిలిచారు. దీనికి సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు, కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ వెలమల రామచంద్రరావు అభినందించారు.

## పారిశుధ్య లోపంతో ప్రముఖ క్షేత్రం శ్రీముఖలింగం




జలుమూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్‌కి గ్రీవెన్స్‌లో సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం గ్రామ పరిసరాలు అంతా తీవ్ర పారిశుధ్య లోపంతో కుప్పలు కుప్పలుగా చెత్తా చెదారంతో, జనం నడిచిన తోవలో దారి పొడవునా డంపింగ్‌యార్డుతో ఊరంతా దుర్గంధంతో ఉండడంతో గ్రామస్తులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఆలయాన్ని సందర్శించే వేలాది భక్తులు డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు బారిన పడుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లుగా ఒక మేజర్ పంచాయతీ, ప్రముఖ పుణ్యక్షేత్రం పారిశుధ్యంపై చర్యలు తీసుకోకపోవడం ఎంత వరకు సమంజసం. మెయిన్‌రోడ్డు డ్రైనేజీల్లో మూత రేకులు లేకపోవడం డ్రైనేజీలు నిండి రోడ్లపై చెత్తా చెదారం రావడం మలినాలతో జనాలు ఆందోళన తెలుపుతున్నారు. తప్పకుండా రెండు రోజుల్లో శ్రీముఖలింగం పారిశుధ్య సమస్య నెరవేర్చకపోతే గ్రామస్తులు, భక్తులు తీవ్ర ఆందోళనలు, ధర్నాలు చేయాల్సిన అవసరం వస్తుందని చెప్పారు. వెంటనే డీపీఓకు పిలిచి జలుమూరు ఎంపీడీఓకి తక్షణమే పారిశుధ్య చర్యలు తీసుకుని ఊరంతా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించడం జరిగింది.

## వైకాపా నుంచి తెదేపాలోకి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మలగాం పంచాయతీ చెరువుగట్టుపేట బోరుభద్ర పంచాయతీ గొదలాం గ్రామాల నుంచి పలువురు వైకాపా కార్యకర్తలు టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో తెదేపాలో చేరారు. ఈ మేరకు చెరువుగట్టుపేట గ్రామం నుంచి లచ్చయ్య ఉపసర్పంచ్, జమ్మన మల్లేస్, వార్డు సభ్యుడు, కంది అప్పారావు, కంది శ్రీను, రట్టి రామ్మూర్తి, రట్టి రమేష్, రట్టి అప్పారావు, కంది అప్పన్న, కంది రాజు, కంది మందలయ్య, కంది సాయి, కంది బాలకృష్ణ, రట్టి సాయి, గన్నవరపు శాంతారావు, రట్టి సోమేష్, రట్టి అప్పన్న, రట్టి పాపారావు, వట్టి సంతోష్‌కుమార్, కంది సురేష్, కంది దుర్గారెడ్డి, పెరుమల్లు కొర్లాన జడ్డయ్య, వడ్డి కృష్ణ, సూరాడ ఆదినారాయణ, నల్ల చిన్నారావు, నుత్తు మహేష్, కంది మందలయ్య, కంది సింహాచలం, రట్టి అప్పన్న, కంది రవితో పాటు సుమారు 50 కుటుంబాలు పార్టీలో చేరాయి. అలాగే గొదలాం గ్రామం నుంచి మామిడి అప్పయ్య, సార కృష్ణ, సార దుర్గారావు, సార తవుడు, పారిన ఆదినారాయణ, కూస అప్పన్న, పాలిన మల్లేసు, సార సవరయ్య వీరందరికీ అచ్చెన్నాయుడు పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా గ్రామాల తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:07 AM Page 1



# 'భ్రమయుగం'ను తెలుగులో విడుదల చేస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్

లెజెండరీ యాక్టర్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో సైకలాజికల్ హారర్-థ్రిల్లర్ చిత్రంగా బ్లాక్‌అండ్ వైట్‌లో రూపొందించిన మలయాళ బ్లాక్‌బస్టర్ చిత్రం 'భ్రమయుగం' తెలుగులో ప్రతిష్టాత్మక సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా ఫిబ్రవరి 23న విడుదల కానుంది.. కొందరు నటులు తమ నటనా నైపుణ్యంతో భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకుంటారు.. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి అటువంటి లెజెండరీ నటుడే. ఆయన నటించిన సినిమా వస్తుందంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు.. మమ్ముట్టి రాజా చిత్రం భ్రమయుగం కూడ అలాగే అందరి దృష్టిని ఆకర్షించింది.. నైట్ షిఫ్ట్



స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ పతాకాలపై చక్రవర్తి రామచంద్ర, ఎస్.శశికాంత్ నిర్మించారు.. ఈచిత్రం ఇటీవల మలయాళంలో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. సినిమా యొక్క వైవిధ్యమైన కథాంశానికి, ఇందులోని మమ్ముట్టి అద్భుతమైన నటనను ప్రేక్షకులు, విమర్శకులు నుంచి ప్రశంసలు కురిశాయి. మమ్ముట్టితో పాటు అర్జున్‌అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లిజ్ వంటి నటీనటులు కూడ అద్భుతంగా నటించి మెప్పించిన చిత్రమిది.. ప్రేక్షకులకు వెండితెరపై ఓ కొత్త అనుభూతిని అందిస్తోంది.. సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలోని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ అద్భుతమైన చిత్రాన్ని తెలుగుప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకుంది.. తెలుగు వెర్షన్‌ను ఫిబ్రవరి 23న విడుదల చేస్తోంది.

# పాన్‌ఇండియా చిత్రంగా వస్తున్న 'రికార్డ్ బ్రేక్'

ప్రతి భారతీయుడు కచ్చితంగా చూడాల్సిన చిత్రంగా చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్‌పై చదలవాడ పద్మావతి నిర్మాతగా వ్యవహరి స్తూ వస్తున్న చిత్రం రికార్డ్‌బ్రేక్... ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్,టీజర్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. ముఖ్యఅతిథులుగా ప్రముఖ దర్శకుడు అజయ్‌కుమార్ గ్లింప్స్‌ను, టీజర్‌ను నిర్మాత రామసత్యనారాయణ, ట్రైలర్‌ను తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్



సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ లాంచ్ చేశారుఏ. తిరుపతి డిస్ట్రిబ్యూటర్ రామకృష్ణ, ఆర్టిస్టు నాగార్జున, నిహార్ కపూర్, రగ్ధఇష్తాకర్, సత్యకృష్ణ, సంజన, సోనియా, కథా రచయిత అంగిరెడ్డి శ్రీనివాస్, మ్యూజిక్‌డైరెక్టర్ సాలు వర్గీస్ పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, దివంగత చలపతిరావుగారు మొదటిరోజు నుంచి సినిమా కోసం నాతోపాటు నిలబడ్డారని అన్నారు. ఆయన డబ్బింగ్ చివరలో చెప్పారన్నారు. సినిమా చూసి బయటకు వస్తూ ఆయన చెప్పిన మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు.. ఈసినిమా ఇంత చక్కగా రావటానికి నాలోసగభాగం అయిన నా దర్శకుడు అజయ్‌కే దక్కుతుందన్నారు. సినిమాలో హీరో అంటూ ఎవరూ ఉండరని, ఈసినిమాకు మెయిన్ హీరోలు ఆర్ట్‌డైరెక్టర్, ఫైట్‌మాస్టర్, సంగీత దర్శకుడు అన్నారు. సాయి వర్గీస్ మంచి సంగీతం ఇంచ్చారన్నారు.. కార్యక్రమంలో సత్యకృష్ణ,సంజన తదితరులు మాట్లాడారు.

# కీరవాణిచే 'షరతులు వర్తిస్తాయి' సాంగ్ రిలీజ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి... కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిస్టార్‌లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. షరతులు వర్తిస్తాయి సినిమా త్వరలో విడుదలకు రెడీ అవుతోంది.. సోమవారం ఈసినిమా నుంచి కాలం సూపుల గాలంలా.. లిరికల్ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు, 'ఆస్కార్' విజేత ఎంఎం కీరవాణి ఆవిష్కరించారు. అనం



తరం ఆయన మాట్లాడుతూ, ఈ పాటకు గోరేటివెంకన్న సాహిత్యం అందించగా, రామ్ మిర్యాల పాడారన్నారు.. స్నేహితుడు అరుణ్ చిలువేరు సంగీతం అందించారని తెలిపారు. ఆల్‌ది బెస్ట్ అరుణ్ అండ్ టీం అని అన్నారు. చైతన్యరావు హీరోగా కుమారస్వామి దర్శకత్వం వహించిన ఈచిత్రానికి షరతులు పెట్టకుండా ప్రేక్షకులు చూసి విజయవంతం చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. చైతన్యరావుమాట్లాడుతూ,అందరూ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, దర్శకుడు కుమారస్వామి తదితరులు మాట్లాడారు.




# ఉచిత నేత్ర వైద్యశిబిరం

మన అమెరికన్ తెలుగు అసోసియేషన్, ఫెస్టివల్స్ ఫర్ జాయ్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహిసనతన్న ఉచిత నేత్ర వైద్యశిబిరంలో తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ యూసఫ్‌గూడ కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఈశిబిరంలో తెలుగు సినీ, టీవి అసోసియేషన్‌సభ్యులు పాల్గొన్నారు. 10 రోజులుపాటు ఇక్కడ వందలాది మందికి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేసి చిక్సితలు నిర్వహించ నున్నారు.. మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, మా



అసోసియేషన్ ద్వారా అమెరికాలో సేవాకార్యకమాలు చేస్తున్నామన్నారు. యుఎస్‌లో ఉన్న తెలుగు అసోసియేషన్స్‌లో అతి తక్కువ టైమ్‌లో ఎక్కువ మందికి చేరువైన సంస్థ అన్నారు. మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ 3వేల మంది సభ్యులతో ప్రారంభిం చామని, అక్కడ అనేక రాష్ట్రాల్లో చారిటీ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎక్కువ ఆర్భాటాలకు పోకుండా వీలైనంత మందికి సేవ చేయలాని అనుకుంటున్నామని తెలిపారు. ఈ నేత్ర వైద్య శిబిరంను పది రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సుమ కనకాల, తెలుగు సినీ, టీవి ఫెడరేషన్ అధ్యక్షుడు రాకేశ్ తదితరులు మాట్లాడారు.

# 'హద్దు లేదురా' అలరిస్తుంది: ఆశిష్ గాంధీ

ఆశిష్‌గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం హద్దు లేదురా.. టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ బ్యానర్లపై వీరేష్ గాజుల బళ్లారి నిర్మిస్తున్నారు. రావి మోహన్‌రావు సహనిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో హీరో ఆశిష్ గాంధీ మాట్లాడారు..నేను నటించిన నాటకం టీజర్ ఇక్కడే లాంచ్ అయ్యిందన్నారు.. అది చాలా మంచి హిట్ అయ్యిందన్నారు. అలాగే హద్దు లేదురా సినిమా కూడ పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. మా సినిమా కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుం



దన్నారు.. నాటకం తర్వాత నేను విన్న కథ హద్దులేదురా అని అన్నారు. అప్పటి నుంచి దర్శకుడు, నేను స్నేహితుల్లా ట్రావెల్ చేస్తున్నామన్నారు.. నిర్మాత వీరేష్ చాలా సపోర్ట్‌చేశారన్నారు. అశోక్ వర్ష, హ్రితిక అందరూ అద్భుతంగా నటించారని అనాననరు. రాంబాబు మంచి సాహిత్యం అందించారని తెలిపారు. దర్శకుడు రాజశేఖర్‌రావి మాట్లాడుతూ, కృష్ణార్జునులు స్నేహంగా ఉంటూ వారి సమస్యలను ఎలా పరిష్కరించారో ఈ జనరేషన్‌లో ఇద్దరు ఫ్రెండ్స్ కృష్ణార్జునులైతే వారికి వచ్చిన సమస్యలను ఎలా పరిష్కరిస్తారో ఇప్పటి యూత్‌కు కనెక్ట్ అయ్యేలా చాలా అద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించామని తెలిపారు. అన్ని ఏజ్ గ్రూప్‌లవారికి ఇది నచ్చుతుందని అన్నారు. కమల్ కుమార్‌గారు అద్భుతమైన అయిదు పాటలు రాశారని, అయన నేడు మన మధ్య లేకపోవటం చాలా బాధాకరం అని అన్నారు. త్వరలోనే పాటలను విడుదల చేస్తామన్నారు. క్లైమాక్స్ చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. ప్రేక్షకులు, కంటెంట్‌ను నమ్ముకుని ఈ సినిమా చేశామన్నారు. హీరో రోహిత్, హీరోయిన్ హ్రితిక తదితరులు మాట్లాడారు.

## అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా విద్యార్థులకు

# 'కాశీనాధుని విశ్వనాధ్ అవార్డు' ప్రకటన

'కళాతపస్వి' కాశీనాధుని విశ్వనాథ్ గౌరవప్రదమైన వారసత్వాన్ని పురస్కరించుకుని, అక్కినేని నాగేశ్వరరావుతో ఆయనకు అనుబంధాన్ని స్మరించుకుంటూ, విశ్వనాథ్ కుమారుడు కె.నాగేంద్ర నాథ్,ఆయన కుటుంబసభ్యులతో కలిసి ప్రతిష్టాత్మక వార్షిక కాశీనాధుని విశ్వనాథ్ అవార్డును ప్రకటించారు.. ప్రభావవంతమైన, అర్థవంతమైన సినిమాను రూపొందించటానికి స్ఫూర్తిని ఇచ్చే లక్ష్యంతో అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఈ అవార్డును అందిస్తున్నారు. పరిశ్రమ ప్రముఖులచే నిర్దేశించబడిన ఉన్న ప్రమాణాలను ప్రతిబింభిస్తూ, సౌండ్ డిజైన్, డైరెక్షన్ రంగాల్లో అసాధారణమైన నైపుణ్యాన్ని ప్రదర్శించే ఇద్దరు విద్యార్థులను సత్కరిస్తున్నారు. ప్రతి ఏటా ఈ అవార్డు ద్వారా ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25వేలు



(మొత్తం యాభైవేలు) అందజేస్తారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లోని అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం వద్ద అక్కినేని నాగార్జున, అమలతో విశ్వనాథ్ కుమారుడు నాగేంద్ర, ఆయన భార్య లక్ష్మీ, కుమారుడు ప్రణవ్ కలిశాను.. విద్యార్థులకు ప్రపంచ స్థాయి సౌక ర్యాలు, అధ్యాపకులు, విద్యను అందించాలనే లక్ష్యంతో అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్, అండ్ మీడియాకు 2011లో అక్కినేని నాగేశ్వరరావు, అక్కినేని కుటుంబం స్థాపించారు.. ఇపుడు ఒక దశాబ్దానికి పైగా కాలేజ్ ఫిల్మ్ ఎడ్యుకేషన్‌లో ముందంజలో ఉంది.. నెక్స్ జనరేషన్ ఫిల్మ్ మేకర్స్‌ను అందిస్తోంది.

# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'కలియుగం పట్టణం' బిజీ

టాలీవుడ్‌న యంగ్ మేకర్స్ వండర్స్‌ను క్రియేట్ చేస్తున్నారు. కొత్త దర్శకులు భిన్న కథలు, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాలను తీస్తూ విజయాలు అందుకుంటున్నారు.. కొత్తతరహా చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఇలాంటి తరుణంలో నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వరనయంలో విశ్వ కార్తీక్, ఆయూషి సటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం కలియుగం పట్టణం. అనే ఓ డిఫ రెంట్ మూవీ రాబోతోంది.. కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఈమూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకుంటున్నారు.. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్ కలిసి సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు ఈ మూవీలో చిత్ర శుక్లా ప్రధాన పాత్రలో నటిస్తు న్నారు. సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా దర్శక,నిర్మాతలు ఈచిత్రాన్ని రూపొందించారు.. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది.. కడప జిల్లాలోనే షూటింగ్



పూర్తచేశారు. 45 రోజులపాటు సినిమా షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా, విజయవంతంగా పూర్తిచేశామని,అందుకు సహకరించిన యూనిట్‌కు థాంక్స్ అని నిర్మాత తెలి పారు. ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్స్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.. మార్చి 22న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక త్వరలోనే ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు ఊపందుకోనున్నాయి. అజయ్ అరపాడ సంగీతం అందిస్తున్నారు.


# నటుడు 'పులికొండ'కు గౌరవ డాక్టరేట్

నటుడిగా, ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్‌గా, నిర్మాతగా గత 20 సంవత్సరాల నుంచి తన సేవలందిస్తూ అనేక ఆటుపోట్లను తట్టుకుని సమాజసేవ చేస్తూ పులి కొండ కోటేశ్వరరావు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూని వర్సిటీ ఈ డాక్ట రేట్‌ను రీసెంట్‌గా ఆయనకు ప్రదానం చేసింది.. పులి కొండ కోటేశ్వరరావు మాజీ సిఎం కొణిజేటి రోశయ్యకు అత్యంత సన్నిహితుడు కావటం విశేషం.. ఈసం దర్భంగా పలువురు సినీప్ర ముఖులు కోటేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.




# 'పారిజాత పర్వం'

చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్‌కామెడీ ఎంటర్‌టైనర్ పారిజాత పర్వం... ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్, కాన్సెప్ట్ పోస్టర్‌కుమంచి స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ నింగి నుంచి జారే.. పాటను విడుదల చేశారు. కంపోజర్ రీ ఈ పాటను క్యాచీ మెలోడీగా అద్భుతంగా స్వరపరిచారు. కిట్టు విస్సాప్రగడ ఆకట్టుకునే సాహిత్యం అందించిన ఈ పాటను హరిచరణ్, లిప్సిక చాలా ప్లజెంట్‌గా ఆలపించారు. ఈపాటలో చైతన్యరావు, మాళవిక సతీశన్ కెమిస్ట్రీ మెస్మరైజింగ్‌గా ఉంది.. ఈచిత్రానికి అసంతసాయి సహనిర్మాత..



# 'ఒక పథకం ప్రకారం' రెడీ

వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహారి సినిమా హౌజ్ బ్యానర్లపై సాయిరామ్ శంకర్, ఆశీమా నర్వాల్, శృతి సోది హీరో,హీరోయిన్లుగా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఒక పథకం ప్రకారం'.. వినోదన విజయన్, గార్లపాటి రమేష్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రాన్ని మార్చిలో థియేటర్ విడులద చేయనున్నట్టు ప్రకటించారు.. ఈసందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడారు.. విభిన్నమైన కథాంశంతో ఈసినిమా ఉంటుందన్నారు. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరమ్ శంకర్ భిన్నమైన , పవర్‌ఫుల్ అడ్వకేట్ పాత్రలో కన్పిస్తారన్నారు.. సముద్రఖని పోలీసు ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్టు తెలిపారు..



# మూర్ఖత్వాన్ని చూడాలంటే...స్వామిని చూడాలి...!... అశోక్ గజపతి రాజు ఆక్షేపణ





విజయనగరం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి

మూర్ఖత్వాన్ని చూడాలంటే విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిని చూడాలని కేంద్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరంలో అమ్మవారి గేటుకి తాళం వేసి ఆ తాళాన్ని జేబులో పెట్టుకుని ఆయన తన మూర్ఖత్వాన్ని ప్రదర్శించారని ఆక్షేపించారు. మళ్ళీ తగుదునమ్మా అంటూ తాను చేసిన సవాల్‌కి సమాధానం చెప్పకుండా పైడితల్లి అమ్మవారి దగ్గరకు వచ్చి ప్రమాణం చెయ్యాలంటూ కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. విజయనగరానికి చెందిన సీనియర్ నాయకులు పిళ్ళా విజయ్‌కుమార్, అవనాపు విజయ్ తమ అనుచరులతో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ వైసీపీ పైనా, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పైనా ఘాటైన విమర్శలు చేశారు. పిళ్ళా, అవనాపు విజయ్‌లకు స్వాగతం చెబుతూ ఈ సందర్భంగా తన బంగ్లా గేటుకి తాళం వేయనందుకు పోలీసులకు ధన్యవాదాలంటూ సెటైర్ వేశారు. వైసీపీ వాళ్ళు దేవాలయాలను సర్వ నాశనం చేసే దిశగా అడుగులు వేశారని, ఈ క్రమంలోనే పైడితల్లి అమ్మవారి ఆలయంతో పాటు రామతీర్థం దేవాలయాల్లో ధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. పైగా ఈ విషయంలో చంద్రబాబుపై కేసు పెట్టడంతో పాటు కళా వెంకట్రావును అరెస్టు కూడా చేశారని అశోక్ గజపతి ఈ సందర్భంగా అప్పటి ఉదంతాన్ని గుర్తు చేశారు. పార్టీని చూసి కాకుండా తనని చూసి ఓటెయ్యాలని స్వామి అంటున్నారని, తాను ఇంత వరకూ ఇలాంటిది చూడలేదని, వినలేదని వ్యాఖ్యానిస్తూ ఇదెక్కడి విడ్డూరమని, ఇదేం తమాషా అని ప్రశ్నించారు. తాగుబోతులు, దొంగ వ్యాపారాలు చేసే వాళ్ళు తప్పించి విజ్ఞత ఉన్నవాళ్ళెవరకూ ఆయనకు ఓటెయ్యరని తాను ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని ఆయనన్నారు. ఒక రోజు టోపీతో ఇంకో రోజు అద్దెకు తెచ్చుకున్న ఏనుగుతో మరో రోజు చెయ్యి చూపించి ఆయన ఓట్లు అడుగుతున్నాడని, రేపు ఇంకేం చూపిస్తాడోనని, ఇదేం ఖర్మ అంటూ అపహాస్యం చేశారు. ముందు మనుషుల్ని గౌరవించడం నేర్చుకోవాలని అశోక్ గజపతి ఈ సందర్భంగా స్వామికి హితవు పలికారు. విజయనగరానికి తాగునీరు తెచ్చింది రాణి అప్పలకొండమాంబతో పాటు తానేనని చెబుతూ ప్రస్తుతం చంపావతి, గోస్తనీ నదుల్లో ఇసుకని వైసీపీ వాళ్ళు తోడేస్తున్నారని విమర్శించారు. అన్నింటా లూటీకి పాల్పడుతూ జనం నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. అందుబాటులో ఉంటానని చెబుతున్న స్వామి కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమానికి వేల సంఖ్యలో సమస్యలతో కూడిన దరఖాస్తులు వస్తుంటే ఏం చేస్తున్నారని, ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుని అధికారంలోకి తీసుకురాకపోతే భవిష్యత్ అంధకారమవుతుందని, తన బంగ్లా గేటుతో పాటు తనకి కూడా తాళం వేస్తారని అశోక్ గజపతి వ్యాఖ్యానించారు. అనాలోచితంగా ఓటు వేస్తే జలాసనాలు తప్పించి ఇంకేమీ ఉండదని ఆక్షేపించారు. పార్టీ నాయకులు కళా వెంకట్రావు, బేబీ నాయన, కేఏ నాయుడు, కర్రోతు బంగార్రాజు, ఐవీపీ రాజు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, గంటా పోలినాయుడు, బొద్దల నరసింగరావు, కనకల మురళీతో పాటు పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సభలో పాల్గొన్నారు.

## త్వరలో ఫ్యాన్ రెక్కలు విరిగిపోతాయి..!

### టీడీపీ ఇన్‌ఛార్జ్ అదితి గజపతి రాజు



విజయనగరం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలోను, విజయనగరంలోను వైసీపీని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని విజయనగరం టీడీపీ ఇన్‌ఛార్జ్ అదితి గజపతి రాజు వ్యాఖ్యానించారు. త్వరలో ఫ్యాన్ రెక్కలు విరిగిపోతాయని ఆమె జోస్యం చెప్పారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందనేది ప్రజలందరికీ తెలిసిపోయిందన్నారు. చంద్రబాబుని చూస్తే అభివృద్ధి, జగన్‌ని చూస్తే అవినీతి గుర్తుకొస్తాయని పేర్కొన్నారు. జరిగేదేమిటో బాగా తెలుసుకున్న వైసీపీ వాళ్ళు ఓటర్ల లిస్టులు తారుమారు చేస్తున్నారని ఆరోపిస్తూ ఏం చెయ్యాలో తెలియక ఎమ్మెల్యేలను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. విజయనగరం నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది టీడీపీనేనని స్పష్టం చేస్తూ వైసీపీదంతా ఒట్టి షో వర్క్ అని అపహాస్యం చేశారు. వైసీపీని వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొంటూ త్వరలో వైసీపీ సముద్రంలో కలిసిపోతుందని జోస్యం చెప్పారు. పార్టీ నాయకులు బొద్దల నరసింగరావు, ప్రసాదుల ప్రసాద్, గంటా పోలినాయుడు, కోంద్రు శ్రీను తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.


## విలేకరిపై దాడిని ఖండిస్తూ వినతి పత్రం

సాలూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఈ మధ్యన అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో ఏబిఎన్ జిల్లా ఫోటోగ్రాపర్‌పై కొంత మంది వైసిపి మూకలు దాడిని ఖండిస్తూ సోమవారం ఉదయం ఆంధ్రజ్యోతి టౌన్ రిపోర్టర్ అనపర్తి రాము ఆధ్వర్యంలో స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పట్టణ డిప్యూటీ తహశీల్దార్ రంగారావుకు వినతి పత్రం అందించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఏబిఎన్ ఫొటోగ్రాపర్ కృష్ణపై అనేక మంది వైసిపి మూకలు దాడి చేయడం అన్యాయమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు తట్టికోట రమేష, లక్కోజి శ్రీను, అశోక్, మధు, సీతారాం, శంకర్, గుప్తా, తరుణ్, వెంకటేష్, కిరణ్ , దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా జి.ఉమా బాధ్యతలు స్వీకరణ



వేపాడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

వేపాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా జి.ఉమా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో గంట్యాడ మండలలో ఈవోపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తూ వేపాడ మండలానికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం వేపాడ మండల పరిషత్ ఈవోపిఆర్‌డిగా, ఇన్‌చార్జి ఎంపిడివోగా నిధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సకాలంలో విధులకు హాజరవుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని కోరారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోక తప్పదని సూచించారు.

## మిమ్స్ ఉద్యోగుల పోరాటం 19 రోజులకు చేరుకుంది

రామభద్రపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త




మిమ్స్ ఉద్యోగుల పోరాటం సోమవారానికి 19 రోజులకు చేరుకుంది. జనవరి నెల జీతం వెంటనే చెల్లించాలి. 2011 నుంచి 2020 ఏప్రిల్ వరకు ప్రభుత్వం ప్రకటించిన డి.ఎను ఉద్యో గులందరికీ చట్టప్రకారం చెల్లించాలని కానీ 2020 అక్టోబర్ నుంచి నేటి వరకు డిఎలను ఏ ఒక్కరికీ చెల్లించలేదు. ఎరియర్స్‌తో పాటు చెల్లించాలి, వేతన ఒపపందం వెంటనే చేయాలి, మిమ్స యాజమాన్యం నుంచి వైఖరి విడనాడాలని రామభద్రపురం మండల కార్యదర్శి బలస శ్రీను మాట్లాడుతూ అన్నారు. పాల్గొననవారు రాంబార్కి రామకృష్ణ, జనర్ధాన రామకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

## నేటి నుంచి జిందాల్ నిర్వాసితుల నిరాహారదీక్షలు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని బొడ్డవర జిందాల్ నిర్వాసిత రైతులు మంగళవారం నుంచి నిరాహారదీక్షలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా నిర్వాసిత రైతులు మాట్లాడుతూ బొడ్డవర ప్రాంతంలో జిందాల్ అల్యూమినియం కర్మాగారం వస్తుందని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, చట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపాధి కలుగుతుందని ఆలోచనతో మా ప్రాంత పెద్దలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జిల్లా అధికారులు జిందాల్ ప్రతినిధులు అందరూ సమాలోచన చేసి మా భూముల్ని జిందాల్‌కు అప్పగించడానికి అంగీకరించామన్నారు. కంపెనీ ప్రకటించిన ప్యాకేజీకి సంబంధించి నగదు, పేర్లు మాకు ఇస్తామని మమ్మలిన నమ్మించి, ఈ రోజు అమాయకులైన గిరిజనులు, హరిజనులు, ప్రజలను మోసం చేసి స్థితికి జిందాల్ యాజమాన్యం వచ్చారని తెలిపారు. మరి ఇదే విషయమై గతంలో ఎమ్మెల్సీ రఘురజాతో సమావేశమైనప్పుడు జిందాల్ కంపెనీ నిర్మాణానికి భూములు ఇచ్చిన నిర్వాసిత రైతులకు నగదుతో పాటు కొంత మొత్తం ఒక్కో ఎకరా జరాయితీ భూమికి రూ.రెండు లోల డి పట్టా భూమికి రూ.రెండు లక్షల ఐదువందల చొప్పు పేర్ల రూపేణా యాజమాన్యం వారు పరిహారం కింద ఇచ్చారని, పేరుల ఇచ్చినపుపడు ఉన్న విలువ ఈ 15 సంవత్సఆలలో వడ్డీతో పాటు మొత్తం విలువ పెరిగిందని, సేకరించిన ప్రతి ఎకరం భూమికి పెరిగిన మొత్తం ప్రకారం కంపెనీ బాగస్వాములుగా గుర్తించి న్యాయం చేయాలని కోరామని తెలిపారు. కానీ నేటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని అందువల్ల మంగళవారం నుంచి నిరాహారదీక్షలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిందాల్ భూ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## చింతలవలసలో 104 వైద్య సేవలు



మెంటాడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలంలోని చింతవలస గ్రామంలో సోమవారం 104 సేవలను అందించారు. చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జిలాని బాష, ఎంఎల్‌హెచ్చ్ఇ వెంకటలక్ష్మి, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ లోకేస్, ఆశా కార్యకర్త వరలక్ష్మి, తదతరులు రోజులకు సేవలు అందించారు. ఆక్టర్ జిలానీ బాషా రోగులను పరీక్షించి మందులను అందజేశారు. చింతలవలస గ్రామ మాజీ సర్పంచ్ పిన్నింటి నారాయణ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు వేలం

కురుపాం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కురుపాం ఎన్ఫోర్సె మ్రెంట్ బ్యూరో స్టేషన్ నందు నాటు సారా తరలిస్తుండగా పట్టుబడిన ఈ నెల 21న ఐదు ద్విచక్ర మోటారు వెహికలను వేలం వేయడం జరుగుతుందని సర్కిల్ ఇన్‌సెక్టర్ డి.సి.హెచ్ జోగమ్మ తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం : కోళ్ళ లలితకుమారి

కొత్తవలస, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి అన్నారు. సోమవారం కొత్తవలస మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిన్నింటి లక్ష్మి కుటుంబ సభ్యులను, అదే రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన బత్తిన శ్రీనుని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, కొత్తవలస మండలం తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి, చెరొకరికి ఐదు వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. రోడ్డు ప్రమాద బాధితుల వారి కుటుంబ సభ్యులకు ఓదారర్చి, భరోసాతో కూడి ధైర్యం ఇవ్వడం జరిగింది. తెలుగుదేశంపార్టీ అధికారం వచ్చాక కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు, రాష్ట్ర టీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేస్, పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



పట్టణంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయ నగరం పట్టణం మున్సిపల్ కార్యాలయం వద్ద శివాజీ మహరాజ్ విగ్రహానికి వాట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పూలమాలలు వేసిన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాట్ సేవా సంస్థ అధ్యక్షుడు నేటి పల్లి పృధ్వీ మాట్లాడుతూ శివాజీ మహ రాజ్ భారతదేశ శానతన సంప్రదాయాలను కాపాడారని కొనియాడారు. ఆయన చరిత్రలో మహిళల పట్ల గౌరవాన్ని, దేశభక్తిని యుద్ధ నైపుణ్యాన్ని ఎన్నో విషయాలను భారతదేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిల సోంబాబు, గ్రంది వినోద్, కుమార్, విజయ్, ప్రశాంత్, రమ్య, సాయి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## రామతీర్థంలో నేడు సీతారాముల కళ్యాణోత్సవం

### ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

నెల్లిమర్ల,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం, రామస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 20వ తేదీ మంగళవారం రాత్రి సీతారాముల తిరుక్కళ్యాణ మహోత్సవం వైభవంగా జరుగనున్నది. ఏటా భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆలయాన్ని దేవస్థానం సిబ్బంది సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. కళ్యాణోత్సవాన్ని కనులారా వీక్షించి ఆనందించేందుకు వచ్చే భక్తుల వసతి కోసం టెంట్‌లను ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవం బుధవారం రాత్రి పది గంటలకు ప్రారంభమై తెల్లవారుజ్జామున మూడు గంటల వరకు కొనసాగుతుంది. విశ్వక్షేణ పూజతో ప్రారంభం కానున్న ఈ కళ్యాణం తలంబ్రాలు తంతుతో పూర్తవుతుంది. కళ్యాణం ఆద్యంతం హిందూ సాంప్రదాయ పద్ధతిలో జరుగుతుంది. ఈ కళ్యాణోత్సవాలకు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన భక్తులతో పాటు పరిసర మండలాల భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారు . కళ్యాణోత్సవానికి ముందు సీతారామలక్ష్మణ విగ్రహాలను వేర్వేరుగా ఊరేగింపు చేసే ఎదురుసన్నాహ కార్యక్రమం ఎంతో ఆనందంగా జరుగుతుంది. కళ్యాణోత్సవంలో శ్రీరాముడి తరపున విజయనగరం మహరాజుల కుటుంబానికి చెందిన ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు కుటుంబీకులు హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అలాగే వదువు సీతమ్మ తల్లి తరపున పూసపాటిరేగ కు చెందిన ఏకుల అప్పలస్వామి కుటుంబీకులు వ్యవహరిస్తారు. సీతమ్మతల్లికి పట్టు వస్త్రాలతో పాటు బంగారు శత మానాల్ని వారు సమకూరుస్తారు. ఈ ఉత్సవాలకు అతిధులుగా జిల్లాకు చెందిన పలువురు ఉన్నత స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది.

### రెండో భద్రాచలం ...

రామతీర్థంలోని 16వ శతాబ్దంలో నిర్మించిన రామస్వామి వారి దేవస్థానం రెండో భద్రాద్రిగా పేరుగాంచింది. ఈ ఆలయంలో శ్రీరామనవమితో పాటు శివరాత్రి నాడు, ఏటా భీష్మ ఏకాదశి నాడు పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు. మిగిలిన రోజుల్లో భక్తుల సంఖ్య ఒక మాదిరిగా ఉంటుంది. ఈ దేవస్థానం క్షేత్ర పాలకుడు, శ్రీ ఉమా సదాశివ స్వామి ఆలయం ఇక్కడే ఉండడం వల్ల కార్తీక మాసంలో భక్తులు ఇక్కడకు తరలి వస్తారు. ఆలయ అర్చకుడు రేజేటి మల్లికార్జున శర్మ పలు రకాల పూజలు నిర్వహించడం తో పాటు భక్తులను ఆకట్టుకుంటారు. సహజంగా దేవుడి పెళ్లి జరిగిన తర్వాతే ఈ ప్రాంతీయులు వివాహాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తున్నదంటే భక్తులకు రామతీర్థం రాముడిపై ఉన్న నమ్మకం ఎంతో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కాగా కళ్యాణోత్సవం నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరుగకుండా భోగాపురం సిఐ కెకెవి విజయానాధ్ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు గట్టిబందోబస్తు ఏర్పాటుచేశారు.

## ఫోటో జర్నలిస్టుపై దాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన సిఎం సభలో ప్రింట్ మీడియాకు చెందిన ఓ ఫోటో జర్నలిస్టు శ్రీకృష్ణపై జరిగిన దాడిని నెల్లిమర్ల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఖండించారు. ఈ మేరకు వారు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విలేకర్లు అందరూ నిరసన తెలిపి అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ డి.శైలజను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విదుల్లో భాగంగా సిఎం సభకు హాజరైన ఫోటో జర్నలిస్టుపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్థంభంగా పేర్కొనబడిన మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం తగని పని అని అన్నారు. ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిపాక రాము మాట్లాడుతూ నిందితులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు జరగకుండా నియంత్రణా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ నెల్లిమర్ల నియోజక వర్గ కమిటి అధ్యక్షుడు పతివాడ రమణ, పలువురు జర్నలిస్టులు కొండల సీతారామ్, కె.సత్యనారాయణ, ఎం.శ్రీను, శనపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలి : కోలగట్ల




విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపును ఏ ఒక్కరూ ఆపలేరని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన సీనియర్ సిటిజన్స్‌తో భారీ స్థాయిలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. బూత్ కమిటీ చురుకైన పాత్రను పోషించాలని చెప్పారు. పారదర్శకంగా పని చేయడం ద్వారా ఎన్నికల్లో గెలవచ్చన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షం విమర్శలకు దిగుతుందన్నారు. దిగజారుడు రాజకీయాలను ఇప్పటికైనా మానుకుని ప్రజలను హుందాగా ఓటు అడిగే పరిస్థితి రావాలన్నారు. నిజాలు చెప్పి ప్రజల సహాయ సహకారాలు అందించి ఓట్లు అడగడం తమ నైజమన్నారు. తమ జీవితం తెరిచిన పుస్తకం వంటిదని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తమ విధి అన్నారు. మరోసారి శాసనసభ్యునిగా ప్రజలు అవకాశం ఇస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానన్నారు. మంగళవారం సోనియానగర్‌లో టిట్కో గృహాలను మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఈ నెల 25వ తేదీన వాటర్‌ట్యాంకును ప్రారంభించనున్నట్లు తెలిపారు. అయ్యన్నపేట, దుప్పాడ రహదారిని, నెహ్రూచిల్డ్రన్ పార్క్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఎస్.వి.వి.రాజేస్, జడ్పీటీసీ కెల్ల శ్రీను, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక టీడీపీ విమర్శలు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త




నగరంలో జరిగిన అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఓర్వలేక అక్కసు వెల్లగక్కుతున్నారని వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి.రాజేష్ అన్నారు. సోమవారం కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. టీడీపీ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ తమ నాయకుడు వీరభద్రస్వామిపై చేసిన ఆరోపణలు ఖండిస్తే, జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. విజయనగరంలో అభివృద్ధి కోలగట్ల వీరభద్రస్వామితోనే సాధ్యమన్నారు. జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలే తీర్పు చెబుతారన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసిపి గెలుపు ఖాయమన్నారు. తప్పనిసరిగా ఈ సారి మళ్ళీ కోల గట్ల వీరభద్ర స్వామి గెలుస్తారని దీమా వ్యక్తం చేశారు. 2019లో శాస నసభ్యునిగా ఎన్నికైన వీర భద్రస్వామి నగ రంలో అభివృద్ధి ఏమిటో చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో బాల బ్రహ్మారెడ్డి, బొద్దాన అప్పా రావు, గదం మురళి, పిలకా శ్రీను పాల్గొన్నారు.





## జాతీయ జట్టులోకి రావాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందే

### క్రీడాకారులకు బిసిసిఐ కార్యదర్శి జై షా లేఖ

**హైదరాబాద్:** క్రికెట్‌లో జాతీయ జట్టులోకి రావాలనుకుంటున్న వారు ఖచ్చితంగా దేశీవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని, నేరుగా ఐపిఎల్ ఆడుతామంటే అంగీకరించే ప్రసక్తేలేదని బిసిసిఐ కార్యదర్శి జై షా తేల్చిచెప్పారు. గడిచిన కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఐపిఎల్ మ్యాచ్‌లు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు అటగాళ్లను ఉద్దేశించి జై షా లేఖ రాసినట్లు ఒక క్రీడా ఛానల్ వెల్లడించింది. ప్రస్తుతం క్రీడాకారుల్లో ట్రెండ్ మారుతోందని, కొంతమంది ఆటగాళ్ల ప్రవర్తిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోందన్నారు.

దేశవాళీ క్రికెట్ ఆడకుండా ఐపిఎల్‌లో మాత్రమే ఆడతామంటే అంగీకరించే ప్రసక్తిలేదన్నారు. దేశవాళీలో ఆడడం అంటే ఆటకు పునాది లాంటిదని అభివర్ణించారు. అందుకే అక్కడ ఆడినవారిని జాతీయ జట్టులోకి తీసుకోవడానికి క్రికెట్ బోర్డు ఎప్పుడూ ముందుంటుందని, వారికే ప్రాధాన్యత ఉంటుందని కూడా జై షా లేఖలో పేర్కొన్నారు. భారత క్రికెట్‌కు వెన్నెముక దేశవాళీ క్రికెట్‌గా ఆయన అభివర్ణించారు. ప్రతి ఒక్క క్రికెటర్ అక్కడ ఆడాల్సిందేనని, అక్కడ ఆడని వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా వెనకాడమని జై షా హెచ్చరించారు.

అయితే, జై షా హెచ్చరికలు ప్రస్తుతం గాయాల బారిన పడిన వారిని ఉద్దేశించినవిగా ఉన్నాయని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యా తదితరులు పలు కారణాలతో దేశవ్యాళీ మ్యాచ్‌లు ఆడడం లేదని గుర్తించారు.

ఇషాన్‌కిషన్ మానసిక కారణాలతో దూరంగా ఉన్నట్లు జాతీయ సెలెక్షన్ కమిటీకి చెప్పారు. దీపక్ చాహర్ తన తండ్రి అనారోగ్యం కారణంగా ఆటలకు దూరంగా ఉంటున్నారు. ఇంకొందరు అటగాళ్లు వ్యక్తిగత కారణాలు చూపించి దేశవాళీ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బిసిసిఐ హెచ్చరికలు సంచలనం సృష్టిస్తున్నాయి.

## భారత్, ఇంగ్లాండ్ నాలుగో టెస్ట్‌కు

# ఇద్దరు ఆటగాళ్లు దూరం!






**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో వరుసగా రెండు విజయాలు నమోదు చేసి జోరు మీదున్న టీమిండియా నాలుగు రోజుల వ్యవధిలోనే మరో పోరుకు సిద్ధం కానుంది. శుక్రవారం నుంచి రాంచీ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. అయితే మ్యాచ్‌కు టీమిండియా స్టార్ ఆటగాళ్ల జస్‌ప్రీత్ బుమ్రా, ద్విశతకాల వీరుడు యశస్వి జైశ్వాల్ దూరమయ్యే అవకాశం ఉంది. వర్క్‌లోడ్, ఇంజూరీ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ ఇద్దరికీ విశ్రాంతి ఇవ్వాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి రాజ్‌కోట్ టెస్ట్‌కే జస్‌ప్రీత్ బుమ్రా దూరమవుతాడని ప్రచారం జరిగింది. కానీ సీనియర్ ఆటగాళ్లందరూ జట్టుకు దూరంగా ఉండటంతో అతను బరిలోకి దిగాడు. ఇక ఈ సిరీస్‌లో భారత్ 2,1తో ఆధిక్యంలో ఉందంటే దానికి ప్రధాన కారణం బుమ్రా. వైజాగ్ టెస్ట్‌లో అతని సంచలన బౌలింగ్‌తోనే టీమిండియా విజయం సాధించింది. మూడో టెస్ట్‌లోనూ ఎక్కువ ఓవర్లు అతనే వేసాడు. ఈ సిరీస్‌లో మూడు టెస్ట్‌ల్లో కలిపి అతనొక్కడే దాదాపు 81 ఓవర్లు వేసాడు. మొత్తం 17 వికెట్లు తీసాడు. ఈ సిరీస్‌లో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. చివరి టెస్ట్ జరిగే ధర్మశాల పిచ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందన్న వార్తల నేపథ్యంలో బుమ్రాకు రాంచీ టెస్ట్ నుంచి విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. బుమ్రాకు విశ్రాంతినిస్తే అతని స్థానంలో ముకేశ్‌కుమార్ లేదా ఆకాశ్‌దీప్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ముకేశ్‌కుమార్ రంజీట్రోఫీ ఆడుతున్నాడు. ఈ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలతో సత్తాచాటిన యశస్వి జైస్వాల్ కూడా రాంచీ టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలున్నాయి. మూడో టెస్ట్‌లో సెంచరీ అనంతరం సంబరాలు చేసుకునే క్రమంలో అతని వెన్నులో పట్టేసింది. దాంతో అతను రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చి బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించినా నొప్పితో కాస్త ఇబ్బంది పడ్డాడు. ఫీల్డింగ్ సమయంలోనూ అసౌకర్యంగా కనిపించాడు. ఈ క్రమంలోనే రాంచీ టెస్ట్ నుంచి అతనికి విశ్రాంతినిచ్చి ధర్మశాల టెస్ట్ ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. యశస్వి దూరమైతే దేవదత్ పడిక్కల్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. పటీదార్‌కు మరో అవకాశం ఇవ్వాలనుకుంటే మాత్రం గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగవచ్చు.

## 'స్టేట్ ఐకాన్'గా శుభ్‌మన్ గిల్



**చండీగఢ్ :** రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం పంజాబ్ స్టేట్ ఐకాన్‌గా క్రికెటర్ శుభ్‌మన్‌గిల్ నియమించబడ్డాడు. గిల్‌ను స్టేట్ ఐకాన్‌గా నియమిస్తున్నట్లు ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సిబిన్ సి ప్రకటించారు. 70 శాతం ఓటింగ్ జరిగేలా ఓటర్లలో అవగాహన కలిగించేందుకు గిల్ పలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారని సిబిన్ తెలిపారు. పంజాబ్ పోల్ ప్యానెల్ ఈసారి 70 శాతానికి మించి ఓటింగ్ అనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇందులో భాగంగానే ఓటర్‌ను చైతన్యపరచడం కోసం గిల్ లాంటి సెలబ్రిటీల సహకారం తీసుకుంటుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లోని 13 స్థానాల్లో 65.96 శాతం ఓటింగ్ నమోదైంది. కాగా, తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన రాజ్‌కోట్ టెస్ట్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్ 91 పరుగుల వద్ద ఔటయ్యాడు. దీనికి ముందు టెస్ట్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ సెంచరీ చేశాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఘనమైన రికార్డు కలిగిన గిల్ టెస్ట్‌ల్లో ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోతున్నాడు. ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్‌లో గిల్ రాణించకపోయుంటే టెస్ట్ జట్టు నుంచి ఉద్వాసనకు గురయ్యేవాడు. గిల్‌తో పాటు రోహిత్, జడేజా, యశస్వి చెలరేగడంతో రాజ్‌కోట్ టెస్ట్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. తద్వారా అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2,1 ఆధిక్యంలోకి వెళ్లింది.



### భారత్ ఎలాంటి పిచ్‌లపైనైనా

## విజయం సాధిస్తుంది

**- కెప్టెన్ రోహిత్ శర్మ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 , ప్రభాతవార్త:** అసమాన ప్రతిభాపాటవాలు ఉన్న భారత క్రికెట్ జట్లు ఎటువంటి పిచ్‌లపైనైనా విజయం సాధిస్తుందని భారత క్రికెట్ కెప్టెన్ రోహిత్ శర్మ ధీమా వ్యక్తం చేశారు. రాజ్‌కోట్‌లో ఇంగ్లాండ్‌ను టీమిండియా 434 పరుగుల తేడాతో ఓడించిన విషయం తెలిసిందే. నాలుగో రోజు భారత స్పిన్నర్లు చెలరేగి వికెట్లు సాధించారు. రవీంద్ర జడేజా 5, కుల్‌దీప్ 2 అశ్విన్ ,బుమ్రా చెరో వికెట్ తీశారు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్టుల్లో భిన్నమైన సవాళ్లను ఎదుర్కొన్నాం.., హైదరాబాద్ పిచ్ మందకొడిగా ఉంది..,వైజాగ్ మ్యాచ్‌లో మ్యాచ్ జరుగుతున్న కొద్దీ పిచ్ మారిపోయింది. రాజ్‌కోట్‌లో బంతి విపరితంగా స్పిన్నయింది. మన దేశంలో ఇలాంటి పరిస్థితులు మామూలే.. ప్రపంచంలో ఎక్కడ ఇలాంటి పిచ్‌లు ఉన్నా అక్కడ కూడా ఉత్తమ మైన ప్రతిభ కనబరుస్తాం..అని రోహిత్ శర్మ అన్నారు. మూడో టెస్టులో మా బ్యాటర్లు అదరగొట్టారు. రవీంద్ర జడేజా సొంత మైదానంలో అదిరిపోయే ఆటను ప్రదర్శించారు. పరుగుల ఆకలి ఉన్నట్లుగా సర్ఫరాజ్ ఖాన్ ఆడారు. ఆయనతో సహజ సిద్ధమైన ఆటను ప్రదర్శించేలా ప్రోత్సహించామని చెప్పారు. సుడులు తిరిగే పిచ్‌లపై ఆడటం తమ టీం బలం..,ఇలాంటి పిచ్ తయారు చేయాలని ఎవరికీ చెప్పం.., ఎప్పుడైనా మ్యాచ్‌కు రెండు రోజుల ముందే స్టేడియంకు వెళతాం...., పిచ్‌ను ఎలా రూపిందించాలనే విషయాన్ని క్యూరేటర్ చూసుకుంటారు.., ఎలాంటి పిచ్‌లలోనైనా గెలవగల సత్తా టింకు ఉంది. దక్షిణాఫ్రికా లాంటి పిచ్‌లలో సత్తా చాటాం.. కేప్‌టౌన్ పిచ్ గురించి అందరికీ తెలిసిందేనని రోహిత్ శర్మ వివరించారు.

**నాల్గో టెస్ట్ ఆడేందుకు కేఎల్ రాహుల్ సిద్ధం: రోహిత్‌శర్మ**

గాయం కారణంగా వైజాగ్, రాజ్‌కోట్ టెస్ట్‌లకు దూరంగా ఉన్న కేఎల్ రాహుల్ నాలుగో టెస్ట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ ఈ విషయం ప్రకటించారు. బిసిసిఐ మెడికల్ బులెటిన్ ప్రకారం రాహుల్ 90 శాతం ఫిట్‌గా ఉన్నట్లు సమాచారం. ఈ నెల 23 నుంచి 27 వరకు జరిగే నాల్గో టెస్ట్ మ్యాచ్‌లో ఆడేందుకు రాహుల్ సిద్ధంగా ఉన్నట్లు రోహిత్ శర్మ వెల్లడించారు. రాహుల్ గాయం కారణంగా తుది జట్టులో చోటు దక్కించుకున్న రజత్ పటిదార్ వైజాగ్, రాజ్‌కోట్ టెస్టుల్లో రాణించలేకపోయారు. వరుసగా జరిగిన నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 32, 9, 5,0 పరుగులు మాత్రమే చేయడం సెలెక్టర్లను నిరాశపరిచింది. కర్నాటకకు చెందిన రాహుల్ ప్రస్తుతం మంచి ఫాంలో ఉన్నారు. ఆసియా కప్, ప్రపంచ కప్‌లలో అద్భుత ప్రతిభ కనబరచి ఈ బ్యాటర్ మన్ననలు పొందారు. దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో జరిగిన తొలి టెస్టులో సెంచరీ చేశాడు.


## అంతర్జాతీయ క్రికెట్‌కు... రిటైర్మెంట్ ప్రకటించిన టెస్ట్ క్రికెటర్ ఫైజ్ ఫజల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** అంతర్జాతీయ క్రికెట్‌కు ప్రముఖ క్రీడాకారుడు మహారాష్ట్రకు చెందిన ఫైజ్ అహ్మద్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అరుదైన ప్రతిభగల అటగాడిగా పేరు తెచ్చుకున్నప్పటికీ కారణాలు తెలియనప్పటికీ కేవలం ఒకే వన్డే ఆటకే పరిమితమయ్యారు. టిమిండియా తరపున ఒక్క వన్డే క్రికెట్ ఆడిన క్రీడాకారుడిగా ఇంకో కోణంలో చరిత్ర సృష్టించారు. 2016 లో ధోనీ కేప్టెన్సీలో జింబాబ్వే పర్యటనలో ఆరంగేట్రం చేశారు. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో అసమాన ప్రతిభ కనబర్చి 61 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 55 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడం విశేషం. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టును 123 పరుగులకే ఆలౌట్ చేసింది. ఒక్క వికెట్ నష్టపోకుండా 22 పరుగులతో విజయ తీరాలకు చేరింది. ఆ తర్వాత ఈ క్రికెటర్‌కు మళ్లీ ఛాన్సులు దక్కలేదు. మరుగున పడ్డ క్రికెటర్‌గా నిలిచిపోయారు. దేశవాళీ క్రికెట్‌లో ఈయనకు మంచి రికార్డు ఉంది. 137 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 9183 పరుగులు చేయడం ఒక రికార్డు. 113 లిస్ట్ ఎ మ్యాచ్‌లలో 3641 పరుగులు చేశారు. టి 20 ఫార్మాట్‌లో 66 మ్యాచ్‌లు ఆడి 1273 పరుగులు చేశారు. అందులో నాలుగు ఆఫ్ సెంచరీలు ఉన్నాయి. రంజీ ట్రోఫీలో భాగంగా హర్యానాతో జరిగిన మ్యాచ్ తర్వాత 38 ఏళ్ల ఫజల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తన 21 ఏళ్ల కెరిర్‌లో దేశానికి, విధర్భ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం తన జీవితంలో అతిపెద్ద గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. క్రికెట్ జెర్సిలను ధరించడం ఎప్పుడూ తనకు ప్రత్యేక అనుభూతిని నింపుతాయని తెలిపారు. తన ఫేవరైట్ జెర్సీ నంబర్ 24 ను మిస్ అవుతున్నానని ఫజల్ వ్యాఖ్యానించారు.

# వాణిజ్యం

## అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఆధిపత్యానికి చెక్..

**ముంబై, ఫిబ్రవరి 19:** దేశంలో ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌గా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు దూసుకుపోతున్నా యి. వీటి గుత్తాధిపత్యానికి చెక్ పెట్టేందుకు మరికొన్ని స్టార్టప్స్ మార్కెట్లోకి వస్తున్నాయి. కాగా ఇందుకోసం జొమాటో బాస్ ఓ కిల్లింగ్ ప్లాన్ వేశారు. తమ బ్లింకిట్ యాప్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లడాన్ని టార్గెట్‌గా పెట్టుకున్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌లకు బ్లింకిట్ గట్టి పోటీ ఇచ్చేందుకు రెడీ అయింది. కొత్త కేటగిరీల్లో మరిన్ని బ్రాండ్స్ జోడిస్తాందని నివేదికలు చెబుతున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న డైరెక్ట్ టు కన్స్యూమర్ సెగ్మెంట్‌లోకి వెళ్లాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇ-కామర్స్ ఎనేబుల్‌మెంట్ సంస్థ షిప్‌రాకెట్‌ను కొనుగోలు, విలీనం చేయడానికి జొమాటో కనీసం రెండు సార్లు ప్రయత్నించిందని ఒక నివేదిక తెలిపింది. నేరుగా బ్రాండెడ్ ఉత్పత్తులను సోర్స్ చేయడానికి, స్టాక్ నిర్వహణకు, సొంత సరఫరా గొలుసును నిర్మించగలదని నివేదిక వెల్లడించింది. ఈ ఉత్పత్తులను బ్లింకిట్ ద్వారా జొమాటో డెలివరీ చేస్తోంది. ఇంటి అవసరాలు, చిన్న తరహా ఎలక్ట్రానిక్స్, అందం, వ్యక్తిగత సంరక్షణ వర్గాలలో కొత్త డి2సి బ్రాండ్‌లు యాడ్ చేయాలని బ్లింకిట్ చూస్తోంది. తద్వారా వాణిజ్య విక్రయాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు జొమాటో బ్యాకెండ్ స్ట్రక్చర్‌ను సెటప్ చేయాలనుకుంటోంది అని నివేదిక పేర్కొంది.




## భారత్‌కు జపాన్ కంపెనీ మిత్సుబిషి..

**ముంబై, ఫిబ్రవరి 19:** ఒకప్పుడు భారతదేశంలో లాన్సర్, పజెరో వంటి మోడల్స్ విక్రయించిన మిత్సుబిషి 2016లో తమ ఉత్పత్తుల అమ్మకాలను పూర్తిగా నిలిపి వేసింది. ఆ తర్వాత ఇప్పుడు మళ్లీ కొత్తగా దేశీయ మార్కెట్లో అడుగుపెట్టడానికి సర్వత్రా సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే కంపెనీ కార్ డీలర్‌షిప్‌లను నిర్వహిస్తున్న టివిఎస్ మొబిలిటీలో 30శాతం కంటే ఎక్కువ వాటాను కొనుగోలు చేసినట్లు తెలిసింది. మిత్సు బిషి కంపెనీ భారతదేశంలో తన వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడానికి 33 మిలియన్ డాలర్ల నుంచి 66 మిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిసింది. టివిఎస్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని 30శాతం వాటాను కొనుగోలు చేయడంతో ప్రస్తుత నెట్‌వర్క్‌లో దాదాపు 150 అవుట్‌లెట్‌లను ఉపయోగించుకుని, ప్రతి కార్ బ్రాండ్‌కు ప్రత్యేక స్టోర్‌లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అనుకున్నవన్నీ పూర్తయిన తర్వాత మిత్సుబిషి భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర కార్ డీలర్‌షిప్‌లలో ఒకటిగా మారే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ముఖ్యంగా కంపెనీ దేశీయ మార్కెట్ కోసం ఎలక్ట్రిక్ కార్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. వాహన విక్రయాలతో పాటు స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా నిర్వహణ అపాయింట్‌మెంట్‌లు, ఇన్సూరెన్స్ వంటివి సులభతరం చేయడం వంటి వినూత్న సేవలను ప్రవేశపెట్టాలని మిత్సుమిషి యోచిస్తోంది. భారత ఆటోమోటివ్ మార్కెట్‌లో పోటీ తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో అమ్మకాలను పెంపొందించుకోవడమే లక్ష్యంగా సంస్థ యోచిస్తోంది.




## ఐపిఒకు 'బ్లూస్టోన్ జ్యుయెలరీ'




**ముంబై, ఫిబ్రవరి 19:** టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా, జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ పెట్టుబడి పెట్టిన బ్లూస్టోర్ జ్యుయెలరీ త్వరలో ఐపిఒకి రానుంది. ఒక నివేదిక ప్రకారం ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా కంపెనీ సుమారు రూ.2వేల కోట్లను సమీకరించాలని యోచిస్తోంది. ప్రమోటర్లు 10-15 శాతంవాటాను తగ్గించే అవకాశం ఉంది. ఇందులో తాజాషేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. కంపెనీ మొదట్లో 2022లో పబ్లిక్‌గా వెళ్లాలని ప్లాన్ చేసింది. కానీ ప్లాన్‌లను వాయిదా వేసింది. దానికి బదులుగా ప్రైవేట్ ఈక్విటీ సంస్థల నుంచి నిధులను సేకరించింది. గత సంవత్సరం నిఖిల్ కామత్, రంజన్ పాయ్, అమిత్ జైన్, దీపిందర్ గోయల్, 360 వన్ వంటి దీర్ఘకాల, కొత్త పెట్టుబడిదారుల మిశ్రమం నుంచి బ్లూస్టోన్ రూ.550 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. దీని ద్వారా దాదాపు 440 మిలియన్ డాలర్ల నికర విలువను సాధించింది. ఇది 2022లో హీరో ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన సునీల్ కాంత్ ముంజాల్ నేతృత్వంలోని 30 మిలియన్ డాలర్ల నిధులకు చేరింది. టైటాన్ తనిష్క్ బ్రాండ్, కళ్యాణ్ జ్యుయెలర్స్, కొత్తగా పబ్లిక్ సెన్‌కో గోల్డ్ వంటి లిస్టెడ్ దిగ్గజాలతో పాటుగా బ్లూస్టోన్ పరిశ్రమలో ప్రముఖ పోటీదారుగా స్థానం పొందుతోంది. సెక్టార్‌లో తాజాగా లిస్టెడ్ ఎంటిటి అయిన సెన్‌కో ప్రస్తుతం రూ.5,908 కోట్ల విలువతో ట్రేడింగ్ చేస్తోంది. ఇది గత యేడాది జులైలో దాని ఐపిఒ ధర కంటే 141 శాతం ప్రీమియంతో ట్రేడవుతోంది. ప్రస్తుతం బ్లూస్టోన్ దేశవ్యాప్తంగా 180 చోట్ల విక్రయాలు జరుపుతోంది. ఈ కంపెనీ 8వేలకుపైగా ప్రత్యేకమైన ఆభరణాల డిజైన్‌ల విస్తృతమైన జాబితాను అందిస్తుంది. కంపెనీకి ముంబై, జైపూర్ తదితర ప్రాంతాల్లో ఆభరణాల తయారీ యూనిట్లు ఉన్నాయి. కంపెనీ 2018లో ఢిల్లీలోని పసిఫిక్ మాల్‌లో తన తొలి స్టోర్‌తో ఆఫ్‌లైన్ రంగంలోకి ప్రవేశించింది.

## పేటీఎం షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 19:** పేటీఎం తన నోడల్ ఖాతాను యాక్సిస్ బ్యాంకుకి మార్చినట్లు శుక్రవారం దాని మాతృ సంస్థ ఒన్97 కమ్యూనికేషన్స్ ప్రకటించింది. దీంతో ఫిబ్రవరి 19న సోమవారం ప్రారంభడీల్స్‌లో పేటీఎం షేర్ ధర 5శాతం పెరిగి రూ.358 అప్పర్ సర్క్యూట్‌కు చేరింది. నోడల్ ఖాతా సెటప్‌లో మార్పు చేయడం వల్ల వ్యాపారులు పేటీఎం క్యూఆర్ కోడ్ లేదా కార్డ్ మెషీన్ ద్వారా డిజిటల్ చెల్లింపులు కొనసాగుతాయి. అంతేకాకుండా శుక్రవారం ఆర్‌బిఐ పేటీఎం పేమెంట్స్ బ్యాంకు గడువును మార్చి 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంకు డిజిటల్ చెల్లింపుల సంస్థ పేటీఎంను నడుపుతున్న వన్97 కమ్యూనికేషన్స్‌లో భాగమైన పేటీఎం పేమెంట్స్ బ్యాంకులో డిపాజిట్ లావాదేవీలను నిలిపివేయడానికి 15రోజుల గడువుపు పొడిగించింది. కస్టమర్‌లు తమ ఖాతాలు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, ప్రీపెయిడ్ కార్డ్‌లలో డబ్బును డిపాజిట్ చేయడానికి ఇప్పుడు మార్చి 15 వరకు సమయం ఉంది. దీని అర్థం కస్టమర్‌లు తమ ఖాతాల నుంచి నిధులను ఉపయోగించడం, ఉపసంహారించుకోవడం, బదిలీ చేయడం కొనసాగించవచ్చు. అయితే మార్చి15, 2024తర్వాత కస్టమర్లు పేటీఎం పేమెంట్స్ బ్యాంకులో వారి ఖాతాల్లో డబ్బు జమ చేయ లేరు. బ్రోకరేజ్ సంస్థ బెర్న్‌స్టెయిన్ పేటీఎంకి 'అవుట్ పెర్ఫార్మ్' రేటింగ్‌నుఇచ్చింది. టార్గెట్ దర రూ.600గా పేర్కొంది.




## వడ్డీరేట్లు సవరించిన ఐసిఐసిఐ బ్యాంకు

**ముంబై, ఫిబ్రవరి 19:** ఐసిఐసిఐబ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. సవరించిన ఎఫ్‌డి రేట్లు రూ.2 కోట్ల వరకు వర్తిస్తాయి. సీనియర్ సిటిజన్లకు అత్యధిక వడ్డీరేటు 7.75 శాతంగా ఉంది. వ్యక్తుల కోసం ఎఫ్‌డిలపై అత్యధిక వడ్డీ రేటు 7.2శాతం వరకు ఉంటుంది. ఐసిఐసిఐ బ్యాంకు 7 రోజుల నుంచి 29 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలకు 3శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 30 రోజుల నుంచి 45 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలు మీకు 3.5 శాతం వడ్డీరేటున పొందవచ్చు. 46 రోజుల నుంచి 60 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిల కోసం బ్యాంకు 4.25శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 61 రోజుల నుంచి 90 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలకు 4.5శాతం వడ్డీరేటు లభిస్తుంది. 91 రోజుల నుంచి 184 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలు మీకు 4.75 శాతం వడ్డీరేటును అందిస్తున్నారు. 185 రోజుల నుంచి 270 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలు 5.75 శాతం వడ్డీరేటును అందిస్తాయి. 271 రోజుల నుంచి ఒక సంవత్సరం కంటే తక్కువ కాల వ్యవధిలో ఉన్న ఎఫ్‌డిలకు 6శాతం వడ్డీరేటు లభిస్తుంది. ఒక సంవత్సరం, పదిహేను నెలలలోపు మెచ్యూరిటీ ఉన్న ఎఫ్‌డిలకు 6.7శాతం వడ్డీ రేటు లభిస్తుంది. 15 నెలల నుంచి రెండు సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలకు 7.2శాతం వడ్డీ రేటు లభిస్తుంది. రెండు సంవత్సరాల ఒక రోజు నుంచి ఐదు సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలు మీకు 7శాతం వడ్డీరేటును పొందనున్నారు. ఐదేళ్ల నుంచి ఒక రోజు నుంచి పదేళ్ల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలకు 6.9 శాతం వడ్డీరేటు అందిస్తున్నారు. 5 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఐసిఐసిఐ బ్యాంకు పన్ను పొదుపు ఎఫ్‌డిపై వడ్డీరేటు 7శాతం ఉంటుంది. సీనియర్ సిటిజన్లు ఐసిఐసిఐ బ్యాంకులోని అన్ని ఎఫ్‌డి కాలవ్యవధులపై అదనంగా 50 బేసిస్ పాయింట్లు వడ్డీరేటును పొందుతారు.




## 7% క్షీణించిన సులా వైన్యార్డ్స్ షేర్లు!

**ముంబై, ఫిబ్రవరి 19:** కౌంటర్‌లో రూ.676.6 కోట్ల విలువైన బ్లాక్ డీల్ జరిగిన తర్వాత ఫిబ్రవరి 19న ప్రారంభ ట్రేడింగ్‌లో సులా వైన్యార్డ్స్ షేర్లు 7శాతం పడిపోయాయి. ఎన్ఎస్ఇలో సులా వైన్యార్డ్స్ షేర్లు రూ.575 వద్ద ట్రేడవుతున్నాయి. వైన్‌మేకర్ సులా వైన్యార్డ్స్‌లో 13.76శాతం వాటా అంటే దాదాపు 1.16 కోట్ల షేర్లు బ్లాక్ డీల్ ద్వారా ఒక్కొక్కటి రూ.579 చొప్పున చేతులు మారాయి. లావాదేవీలో పాల్గొన్న కొనుగోలు దారులు, అమ్మకందారులను ఎవరో తెలియ రాలేదు. మేము ఫిబ్రవరి 16న బెల్జియన్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ సంస్థ వెర్లిన్‌వెస్ట్ ఆసియా పిటిఇ పూర్తిగా నిష్క్రమించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఆ కంపెనీ షేర్లు విక్రయించినట్లుగా తెలుస్తోంది. వెర్లిన్‌వెస్ట్ ఆసియా పిటిఇ తాజా షేర్ హోల్డింగ్ డేటా ప్రకారం వైన్‌మేకర్‌లో 8.34శాతం వాటాను కలిగి ఉంది. ఈ డీల్ ఒక్కో షేరుకు రూ.570 ఫ్లోర్ ప్రైస్‌తో జరిగినట్లు తెలుస్తోంది. దీని ద్వారా వెర్లిన్‌వెస్ట్‌కు దాదాపు 52 మిలియన్ డాలర్లు వచ్చాయి. వైన్‌మేకర్ డిసెంబర్ 2022 లో మార్కెట్లోకి ప్రవేశించింది. దాని ప్రారంభ పబ్లిక్ ఆఫర్ పూర్తిగా ఆఫర్-ఫర్-సేల్ చేశారు. పబ్లిక్ ఆఫర్‌లో వాటాను కైవసం చేసుకుని వైన్ కంపెనీపై ఆసక్తి చూపిన ప్రారంభ పెట్టుబడి దారులలో వెర్లిన్‌వెస్ట్ కూడా ఉంది. పెట్టుబడి సంస్థ 2010లో సులా వైన్యార్డ్స్‌లో మైనారిటీ వాటాను తొలిసారిగా కైవసం చేసుకుంది. 513 కోట్ల రూపాయల విలువైన బ్లాక్ డీల్‌లో 12.56శాతం హోల్డింగ్‌ను ఆఫ్‌లోడ్ చేస్తూ, వెర్లిన్‌వెస్ట్ గతంలో ఆగస్టు 2023లో వైన్‌మేకర్‌లో తన వాటాను కూడా తగ్గించుకుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.